లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
ప్రారంభోత్సవ ఆఫర్
జనవరి 20 - ఫిబ్రవరి 28
అన్ని బంగారు నగలపై
మార్కెట్ కంటే
మా తక్కువ తరుగులో ఇంకా
2% తగ్గింపు
వజ్రాభరణాలు
క్యారెట్‌కు
రూ.6000 తగ్గింపు
1 Carat = 200 Milligrams
బంగారు నాణేలు: 0% తరుగు



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-1-2025 సోమవారం సంపుటి: 30 సంచిక: 352 పేజీలు: 12 వెల: 6.50



లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
ప్రారంభోత్సవ ఆఫర్
జనవరి 20 - ఫిబ్రవరి 28
అన్ని బంగారు నగలపై
మార్కెట్ కంటే
మా తక్కువ తరుగులో ఇంకా
2% తగ్గింపు
వజ్రాభరణాలు
క్యారెట్‌కు
రూ.6000 తగ్గింపు
1 Carat = 200 Milligrams
బంగారు నాణేలు: 0% తరుగు



59th SHOWROOM

Lalithaa® బంగారం • వజ్రం • వెండి

# మీ ఆశీస్సులతో తునిలో !

## బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం

ఇకపై తునిలో అధిక తరుగులో నగలు కొని డబ్బులు వృథా చేయకండి!


లలితాలో తక్కువ తరుగుకే నగలు కొని లబ్ధి పొందండి!

ఈరోజు (20-01-2025) ఉ॥ 10.05 గం.లకు

4-13-26, మార్కెట్ మెయిన్‌రోడ్, వార్డు నెం.9. ఫోన్: 89259 90415 / 16.

స్వాగతం.. సుస్వాగతం!

షోరూంను ప్రారంభించువారు



శ్రీ. యనమల రామకృష్ణుడు గారు,
ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్.



శ్రీమతి. వంగలపూడి అనిత గారు,
హోంశాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్.



శ్రీ. తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గారు,
ఎంపీ, కాకినాడ.



శ్రీమతి. దివ్య యనమల గారు,
ఎమ్మెల్యే, తుని.



శ్రీమతి. ఏలూరి సుధాబాలు గారు,
కౌన్సిలర్ & ఛైర్‌పర్సన్, తుని.



శ్రీ. బుద్ధిగ వెంకట ధారేష్ గారు,
కౌన్సిలర్, తుని.




## కాస్త వినండి.. రెండు ముక్కలు మీతోటి..!

తుని మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు నమస్కారం. ఈ సంతోషకరమైన సమయంలో మీ కుటుంబ సభ్యుడిగా మీతో రెండు ముక్కలు చెప్పాలనుకుంటున్నా. మీకే తెలుసు బంగారం అంటే సాధారణమైన విషయం కాదు. నగలు కొనేటప్పుడు చాలా జాగ్రత్త అవసరం. అచ్చొచ్చిన చోటని, ఎన్నో సంవత్సరాలుగా ఒకే చోట కొంటున్నామనే ఉద్దేశంతో అధిక ధరకు, అధిక తరుగుకు నగలు కొనడం కరెక్టు కాదు. నేను పేదరికంలో పుట్టి పెరిగినందువల్ల డబ్బు విలువ నాకు బాగా తెలుసు. ఎన్నో ఏళ్లపాటు కష్టపడి సంపాదించిన డబ్బుతో మనం నగలు కొంటున్నాం కదండి. మరి అలాంటి డబ్బును వృథా చేయవచ్చా? తెలివైన నిర్ణయంతో నగలు కొనండి.

లలితా జ్యువెల్లరిలోనే నగలు కొనాలని చెప్పడం లేదు. లలితాలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్, ఫొటో తీసుకోండి. నాలుగైదు షోరూంలలో ధరలు పోల్చండి. ఎక్కడ ధర తక్కువో అక్కడే కొనండి. ఇలా పోల్చిచూడమని ఇతర నగల షోరూంలు చెప్పిన దాఖలాలు ఉన్నాయా?.. అదే మా పారదర్శకత ! తుని ప్రజలతో నాకు మరింత అనుబంధం ఉంది. తెలుగుతనం ఉట్టిపడే ఈ ప్రాంతంలో మా కొత్త షోరూంను ప్రారంభించడం ఆనందంగా ఉంది. సుస్వాగతం!

డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్

## ప్రారంభోత్సవ ఆఫర్

జనవరి 20 - ఫిబ్రవరి 28

అన్ని బంగారు నగలపై
మార్కెట్ కంటే
మా తక్కువ తరుగులో ఇంకా
తగ్గింపు 2%

వజ్రాభరణాలు
క్యారెట్‌కు
రూ.6000 తగ్గింపు
1 Carat = 200 Milligrams

బంగారు నాణేలు: 0% తరుగు



## ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

కాకినాడ: బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777.
అమలాపురం: ఏజీ రోడ్, సినిమా రోడ్. ఫోన్: 08856-297304
రాజమహేంద్రవరం: కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300.
లక్షలాది డిజైన్లు! | Customer Care: 90 99 999 916 | BIS 916 హాల్‌మార్క్
www.lalithaajewellery.com


మీ లలితా జ్యువెల్లరిలో.. మార్కెట్ లోనే అధిక ఆదాయం అందించే
2 నగల కొనుగోలు పథకాలు
FREE & FLEXI
11 నెలల
'నగలు కొనుగోలు పథకం'!
బంగారం ధర
పెరిగినా మీకే లాభం,
తగ్గినా మీకే లాభం
100%
తరుగు లేదు
అన్ని బంగారు నగలు, అన్‌కట్ వజ్రాభరణాలు
మరియు వెండి వస్తువులకు వర్తిస్తుంది.
బంగారం ధర పెరిగినా మీకే లాభం,
తగ్గినా మీకే లాభం
వజ్రాభరణాలకు ప్రత్యేక ఆఫర్ కలదు!
చిన్న వాయిదాలు:
రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000
రూ.10000 / రూ.15000 / రూ.20000 / రూ.25000
BOSS
Lalithaa
EXCHANGE
UTSAV
అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్
ఖర్చు లేకుండా,
ముందుగా పాత నగలు ఇచ్చి,
కొత్త నగలు తీసుకోవచ్చు!
100%
తరుగు లేదు
5వ నెల ఆఖరు నుంచి, కొనే నగను బట్టి,
తరుగు (V.A.) లేకుండా నగలు కొనొచ్చు.
11 నెలల తర్వాత నగలు తీసుకొంటే ఏ బంగారు నగ అయినా కానీ,
తరుగు ఛార్జీలు ఇవ్వాల్సిన పనిలేదు.
కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్,
ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.
పాత నగలతో మాత్రమే కాదు,
నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!
అన్ని బంగారు నగలపై
మార్కెట్ కంటే మా తక్కువ తరుగులో ఇంకా
2% తగ్గింపు
వజ్రాభరణాలు
క్యారెట్‌కు రూ.6000 తగ్గింపు
1 Carat = 200 Milligrams
జనవరి 20 - ఫిబ్రవరి 28
ఇతర షోరూం మాదిరిగా తరుగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!
నాణ్యత సర్టిఫికెట్ | కలర్ & క్లారిటి | ఎక్స్ఛేంజ్ పాలసి
99%
వెండి వస్తువులకు తరుగు లేదు!
Lalithaa®
www.lalithaajewellery.com
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
Customer Care
90 99 999 916
BIS 916 హాల్‌మార్క్
లక్షలాది డిజైన్లు!
తుని: మార్కెట్ మెయిన్‌రోడ్, వార్డు నెం.9 ఫోన్: 89259 90415 / 16.
విజయవాడ: పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133. వైజాగ్: ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001. గోపాలపట్నం: బాజి జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550.
విజయనగరం: ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 0892-256123. అనకాపల్లి: ట్రంక్ రోడ్. ఫోన్: 0892-4226678 / 79. గాజువాక: మెయిన్‌రోడ్, విశాఖపట్నం. ఫోన్: 0891-2534789 / 0891-2553456.
శ్రీకాకుళం: గొల్లైవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799. కాకినాడ: బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. భీమవరం: సండే మార్కెట్. ఫోన్: 08816-221799.
అమలాపురం: ఏజీ రోడ్, సినిమా రోడ్. ఫోన్: 08856-297304. రాజమహేంద్రవరం: కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. గుంటూరు: లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123.
ఒంగోలు: కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224404 / 05 /06. నరసారావుపేట: రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123. అనంతపురం: సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47.
కర్నూలు: మేడం కాంపౌండ్, పార్కు రోడ్, జెడ్.పి. మెయిన్ రోడ్. ఫోన్: 08518-224474. కడప: కడప కేఫ్, కోటిరెడ్డి సర్కిల్, రైల్వే స్టేషన్ రోడ్. ఫోన్: 08562-240035 / 25. సూళ్లూరుపేట: జీఎన్‌టీ రోడ్. ఫోన్: 0862-3243244.
గూడూరు: హస్పిటల్ రోడ్. ఫోన్: 0862-4229 599 / 699. నెల్లూరు: మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్. ఫోన్: 0861-2314233. చిత్తూరు: చామంతిపురం, వేలూరు రోడ్. ఫోన్: 08572-227799, 233799.
తిరుపతి: 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి | చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్ • వరంగల్ • మిర్యాలగూడ • ఖమ్మం
తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం f: fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-1-2025 సోమవారం సంపుటి: 30 సంచిక: 352 పేజీలు: 12 వెల: 6.50

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పదవీ స్వీకారం నేడే
కేపిటల్ హిల్స్‌కు చేరిన దేశ, విదేశ ప్రముఖులు
4లో



## 6 నెలల్లో రాష్ట్రానికి రూ. 3 లక్షల కోట్లు



ఆదివారం గన్నవరంలో ఎన్ఐడిఎం భవనం ప్రారంభిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ తదితరులు

ఎపి అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం

ప్రకృతి విపత్తులకు ఎన్‌డిఆర్ఎఫ్, మానవ విపత్తులకు ఎన్‌డిఎం

గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని అనేక రెట్ల అభివృద్ధితో భర్తీ చేస్తాం

2028కి పోలవరం పూర్తి: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

ప్రధాని సూర్యఘర్ ద్వారా మరింత సౌరశక్తి: సిఎం చంద్రబాబు

**గన్నవరం(కృష్ణా), జనవరి 19, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హామీఇచ్చారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరునెలల కాలంలో రూ.3లక్షల కోట్ల కేటాయింపులు చేసినట్లు వివరించారు. విజన్ గల ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలోని అభివృద్ధి, దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి మోడీ పూర్తిస్తాయిలో సహకరిస్తారని భరోసా ఇచ్చారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరు గ్రామంలో ప్రకృతి విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్) 20వ వార్షికోత్స వేడుకల్లో పాల్గొన్న అమిత్‌షా ఇక్కడ నిర్మించిన జాతీయ విపత్తు నిర్వహణ శిక్షణసంస్థ (ఎన్ఐడియం) భవనాన్ని, ఎన్‌డిఆర్ఎఫ్ 10వ
>> 4లో

## సిఎం చంద్రబాబు దావోస్ పయనం

రాష్ట్రానికి పెట్టుబడులపై పారిశ్రామిక ప్రముఖులతో భేటీలు

**విజయవాడ జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబ ఆదివారం దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. సాయంత్రం అమరావతి నుంచి ఢిల్లీ చేరుకుని అర్ధరాత్రి దాటాక 1.30 గంటల సమయంలో బృందంతో కలిసి జ్యూరిచ్ బయల్దేరతారు. అక్కడి భారత రాయబారితో భేటీ అవుతారు. మొదటిరోజు జ్యూరిచ్‌లో 10 మంది పారిశ్రామివేత్తలతో సిఎం సమావేశమవు
>> 4లో

## రూ. 6595 కోట్లతో 3 జోన్ల అభివృద్ధికి టెండర్లు

రెండు రిజర్వాయర్ల నిర్మాణం

మరికొన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటు

ఐఎఎస్, ఐపిఎస్‌లకు నివాసాల నిర్మాణం

**రాజంపేట అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త:** రాజధాని అభివృద్ధి పనులపై కూటమి ప్రభుత్వం దూకుడు పెంచింది. ఆదివారం రోజే 6595.50కోట్ల వ్యయంతో 10,12,12ఏ జోన్‌లలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిఆర్‌డిఎ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. మరో వైపు రాజధానిలో నీటి సమస్య తలెత్తకుండా పరిష్కరించేందుకు కొండవీటి వాగు, పాలవాగు అభివృద్ధికి టెండర్లు పిలిచిన ప్రభుత్వం అదే దూకుడుతో కొత్తగా 0.03 టిఎంసి సామర్థ్యంతో శాఖమూరు రిజర్వాయర్ 0.01 టిఎంసిల సామర్థ్యంతో కృష్ణాయ పాలెం రిజర్వాయర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది.

అదే వేగంతో తాజాగా జోన్ 10లోని అయినవోలు, కృష్ణాయపాలెం, ఓరుగళ్లు, మందడం, నవలూరు పంచాయతీల్లో 1487.50కోట్లతోనూ, జోన్ 12లో కురగల్లు, నవలూరు, నిడమర్రు పంచాయతీల్లో మరో 2949.50కోట్లతోనే ఇదే గ్రామాల్లో జోన్ 12ఏలో 2159కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు టెండర్ ప్రక్రియ చేపట్టింది. దీంతో సిఆర్‌డిఎ నేటి వరకు 15,201.51కోట్ల వ్యయంతో రాజధాని గ్రామాల్లో అభివృద్ధి పనులకు టెండర్లను పిలిచింది. దాదాపు పైన పేర్కొన్న మూడు జోన్‌లతో పాటు అంతకుముందు పిలిచిన టెండర్లలో నేలపాడు, కొండరాజుపాలెం, రాయపాడు, శాఖమూరు, నెక్కల్లు, అనంతవరం గ్రామాలలో టెండర్‌ల ప్రక్రియ పూర్తి కావచ్చినట్లే. నెలాఖరులోగా గుత్తేదారులు ముందుకు వచ్చినట్లు అయితే టెండర్‌ల ప్రక్రియ పూర్తయే అవకాశం కనిపిస్తోంది. దీనికి తోడు ఏఎస్, ఐపీఎస్ అధికారుల నివాస భవణాలతో పాటు గెజిటెడ్ అధికారులు, నాలుగవ తరగతి ఉద్యోగులకు కూడ భవణాలు నిర్మించేందుకు పెండింగ్ పనుల కోసం టెండర్లు పిలచడం పూర్తయింది. ప్రపంచ బ్యాంక్, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులతో చేపట్టిన పనులకు ఇప్పటికే 2800కోట్లతో చేపట్టే పనులకు క్యాబినేట్ ఆమోదం కూడ లభించింది. మొత్తం 15.201కోట్ల విలువైన అభివృద్ధి పనులకు కూడ దావోస్ నుంచి చంద్రబాబు వచ్చిన వెంటనే క్యాబినేట్ ఆమోదం తెలిపి టెండర్ ప్రక్రియకు గడువు ముగిసేలోగా నిర్ణయం తీసుకోవాలని కూటమి ప్రభుత్వం పక్కా కార్యచరణ సిద్ధం చేసింది.

## జగన్ ఆస్తులపై అమిత్‌షా ఆరా!

**విజయవాడ,జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆస్తులు, ప్యాలెస్‌లపై ఏపీ మానవవనరుల శాఖా మంత్రిని అమిత్‌షా అడిగినట్లు టిడిపి వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతుంది. జగన్‌కు ఎక్కడెక్కడ ఎన్నెన్ని ప్యాలెస్‌లు ఉన్నాయి, వాటి విస్తీర్ణం ఎంత అని ఆరా తీసినట్లు తెలిసింది. విశాఖ రుషికొండపై కట్టిన ప్యాలెస్‌కు ఎన్జీటీ నిబంధనల ప్రకారం రూ.200 కోట్ల జరిమానా కట్టేల్సిందేనని అమిత్‌షా అభిప్రాయపడినట్లు తెలిసింది.

సిఎం చంద్రబాబు నివాసంలో జరిగిన గత రాత్రి విందు సందర్భంగా జరిగిన భేటీలో అమిత్‌షా జగన్ ప్యాలెస్‌ల గురించి అడిగి మరీ తెలుసుకున్నట్లు సమాచారం. ఇడుపులపాయ, బెంగళూరు ఎలహంక, హైదరాబాద్ లోటస్‌పాండ్, తాడేపల్లిలో ప్యాలెస్‌లు ఉన్నాయని లోకేశ్ అమిత్‌షాకు వివరించారు. ఒక్కొక్కటి ఎన్ని ఎకరాలు

### విశాఖ ప్యాలెస్‌కు రూ. 200 కోట్ల జరిమానా?

ఉండొచ్చని అడగ్గా హైదరాబాద్, తాడేపల్లి ప్యాలెస్‌లో పది ఎకరాల్లోపు ఉంటాయని లోకేశ్ బదులిచ్చారు. బెంగళూరు ప్యాలెస్ విస్తీర్ణం గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. సుమారు 30 ఎకరాలకు పైనే ఉందని లోకేశ్ అందుకు బదులిచ్చారు. దానికి అన్నిఎకరాల్లోనా? అంటూ అమిత్ షా అశ్చర్యం వ్యక్తం చేసినట్లు సమాచారం.

**ఎన్జీటీ 200 కోట్ల జరిమానా వేసిందన్న లోకేశ్ :**

విశాఖలోనూ రూ.500 కోట్లు వెచ్చించి ప్యాలెస్ కట్టించారని లోకేశ్ చెప్పగా అది ప్రభుత్వ డబ్బుతో కట్టిందే కదా? అని అమిత్ షా అన్నారు. నిక్షేపంగా ఉన్న పాత పర్యాటకశాఖ కాటేజీలను కూల్చేసి, పర్యావరణాన్ని విధ్వంసం చేసి ఆ
>> 4లో



ఆదివారం ప్రయాగరాజ్‌లో స్వామీజీల శిబిరాలవద్ద అగ్నిప్రమాదం సంభవించిన దృశ్యం

## మహాకుంభ్‌లో అగ్నిప్రమాదం

**ప్రయాగరాజ్, జనవరి 19:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లోజరుగుతున్న మహాకుంభమేళాలో భారీ అగ్నిప్రమాదంజరిగింది అక్కడ ఏర్పాటుచేసిన గుడారాల వసతుల్లో రెండు గ్యాస్ సిలిండర్లు పేలడం వల్ల ప్రమాదం జరిగింది. రెండు టెంట్లలో లేచిన మంటలు ఇతర గుడారాలకు వ్యాపించడంతో అక్కడే భద్రతకోసం ఏర్పాటుచేసిన అగ్నిమాపక వాహనాలు వెంటనే రంగంలోకి దిగి మంటలను అదుపుచేసారు. మహాకుంభ్‌స్థలిలోని సెక్టార్19 ప్రాంతంలో నివాసితులకోసం టెంట్లతో వసతులు ఏర్పాటుచేసారు. అక్కడ ఉన్న రెండు టెంట్లలో సిలిండర్లకారణంగా భారీ మంటలు ఎగిసిపడినట్లు అఖారాపోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి భాస్కర్‌మిశ్రా అన్నారు. అయితే ఎవ్వరికీ గాయాలు కావడం కానీ, ప్రాణహాని కాని జరగలేదని అధికారులు వెల్లడించారు. ఈఘటనపై మహాకుంభ్‌మేళా నిర్వాహకులు విచారం వ్యక్తంచేసారు. అగ్నిప్రమాద ఘటన ప్రతి ఒక్కరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎక్స్‌వేదికగా పోస్టుపెట్టారు.

## సభ్యత్వ నమోదులో టిడిపి సరికొత్త రికార్డు

-సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024-26లో సరికొత్త రికార్డు సృష్టించిందని ఆ పార్టీ అగ్రనేత, సిఎం చంద్రబాబు 'ఎక్స్' వేదిక వెల్లడించారు. గత ఏడాది అక్టోబర్ 26న టిడిపి అధినేత చంద్రబాబు గారు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా 1,00,52,598 మంది టిడిపి సభ్యత్వం తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 1 కోటి (1,00,52,598) దాటడం ఎంతో గర్వకారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల సభ్యత్వ నమోదులో ఇదో గొప్ప రికార్డు అని వెల్లడించారు. అసాధారణమైన ఈ లక్ష్యాన్ని చేరుకున్న వేళ, తెలుగుదేశం కుటుంబ సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఘనత తనకు ఎనలేని సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ మహా క్రతువులో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు, నాయకుడికి తన అభినందనలు, ధన్యవాదాలు చెప్పారు.

కార్యకర్తల కష్టమే ఈ ఫలితమని స్పష్టం చేసారు. కోటి మంది పసుపు సైన్యంతో పార్టీని తీర్చిదిద్దిన కార్యకర్తే పార్టీకి అధినేత అని పేర్కొన్నారు. కార్యకర్తల పార్టీగా దినదిన ప్రవర్ధమానమై తెలుగుదేశం వర్ధిల్లుతోందన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న నారా లోకేశ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. తెలుగు దేశాన్ని బలపరచడం అంటే రాష్ట్రాన్ని బలపరచడమేనని తెలిపారు. కార్యకర్తల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో మరింతగా శ్రమించి పార్టీని, రాష్ట్రాన్ని సమున్నత స్థానంలో నిలిపేందుకు అనుక్షణం ప్రయత్నిస్తామని ఈ సంతోష సమయంలో అందరికీ మాట ఇచ్చారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టిడిపికి ఉందని అది మెంబర్ షిప్ ద్వారా మరోసారి నిరూపితమైందని స్పష్టం చేసారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పార్టీ అధ్యక్షులు, గ్రామస్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా 135 కోట్లు మన కార్యకర్తలకు ఖర్చు చేశామని సీఎం గుర్తు చేశారు. 100 సభ్యత్వంతో 5 లక్షల బీమా అందించే ఏకైక పార్టీ టీడీపీ అని తెలిపారు. 685 మంది శాశ్వత సభ్యత్వం తీసుకున్నారని, శాశ్వత సభ్యత్వం ద్వారా వచ్చిన నిధిని కార్యకర్తల కోసం ఖర్చు చేస్తామని అన్నారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న నియోజకవర్గాల్లో మంగళగిరి , జీడీ నెల్లూరు , పెదకూరపాడుతో ముందు వరసలో ఉన్నాయని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి త్వరలోనే కార్డులు అందిస్తామని వెల్లడించారు. సభ్యత్వం తీసుకున్న వారికి వచ్చే జనవరి నుండి బీమా అమలవుతుందని అయినప్పటికీ ఇప్పటికే ప్రమాదంలో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తరపున రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచి నేడు అధికారంలో ఉన్నారంటే దానికి కారణం పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలేనని సీఎం చంద్రబాబు చెప్పారు. కార్యకర్తలకు న్యాయం చేసి ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని నేతలు ఈ విషయంలో చొరవ చూపాలని కోరారు. కార్యకర్తల మనోభావాలు దృష్టిలో పెట్టుకుని నాయకులు పని చేయాలని తెలిపారు. పార్టీ జెండా మోసింది, మోసేది కార్యకర్తలేనని వారిని నిత్యం గౌరవించాలని నేతలకు సీఎం సూచించారు. ఇప్పటికే మెజార్టీ నామినేటెడ్ పదవులు భర్తీ చేశామని మిగతా పదవులు కూడా త్వరలో భర్తీ చేస్తామని సీఎం అన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకోవడంతో పాటు మెరిట్ ప్రకారం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో పదవులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వం శాశ్వతంగా అధికారంలో ఉంటే రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అధికారిక కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీకి ఎవరూ చెడ్డపేరు తీసుకురావొద్దని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 6 నెలల కాలంలో అనేక సవాళ్లు, అవరోధాలు ఉన్నా మంచి ఫలితాలు సాధించామన్నారు. సభ్యత్వ కార్యక్రమంపై సీఎం చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వ కార్యక్రమంతో పార్టీకి బలమైన కార్యకర్తల ఆర్మీని తయారు చేస్తామని సీఎం అన్నారు. ప్రతి నలుగురిలో ఒకరు తెలుగుదేశం సభ్యత్వం పొందే పరిస్థితి రావాలని అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలకు సంక్షేమం అందించడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ఎంపవర్ చేసే కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్, అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యత క్రమంలో అందించడం ద్వారా ఆర్థికంగా వాళ్లు నిలదొక్కుకునే కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని సీఎం అన్నారు. కేవలం వెల్ఫేర్ మాత్రమే కాకుండా కార్యకర్తల తలసరి ఆదాయం పెంపునకు చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. దీనిపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కష్టపడి పని చేసిన వారికి మెరిట్ పద్ధతిలో పదవులు ఇవ్వడంతో పాటు ఆయా కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే కార్యక్రమం పార్టీలో అన్ని స్థాయిలో జరుగుతుందన్నారు.

## ఖోఖో ఛాంపియన్‌షిప్ భారత్ కైవసం

### 18 పాయింట్లతో పురుషులజట్టు, 38 పాయింట్లతో మహిళాజట్టు ఛాంపియన్లు



ఆదివారం ప్రపంచ ఖోఖో ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించిన భారత్ మహిళా జట్టు ఆనందోత్సాహం

**న్యూఢిల్లీ, జనవరి 19:** దేశరాజధానిలో జరిగిన ప్రపంచ ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత్ తరపున ఆడిన పురుషులు, మహిళా జట్లు రెండూ కూడా ఛాంపియన్‌షిప్‌ను కైవసంచేసుకన్నాయి. పురుషుల జట్లలో ఢిల్లీ వేదికగా నేపాల్‌తో జరిగిన ఫైనల్‌పోరులో పురుషుల జట్టు విజయం సాధించింది. 54-36 తేడాతో ఆజట్టుపై గెలిచింది. తొలిరౌండ్‌లో 26-18 ఆధిక్యంలోనిలిచిన భారత్ అదేజోరు చివరివరకూ కొనసాగించింది. మూడో రౌండ్‌ముగిసేనాటికి 56-18 లీడ్‌లోకి వెళ్లింది. నాలుగోరౌండ్‌లో ఎదురుదాడికి దిగిన నేపాల్ 37 పాయింట్లు సాధించాల్సి ఉండగా కేవలం మరో 18 పాయింట్లుమాత్రమే సాధించి 36 పాయింట్లవద్ద చేతులెత్తేసింది. దీనితో భారత పురుషులజట్టుప్రపంచ ఖోఖో ఛాంపియన్‌షిప్ ట్రోఫీని సాధించింది. అయితే ఇపుడు భారత్ విజయం సాధించింది అటు పురుషులతోను ఇటు మహిళా జట్లు రెండూ కూడా నేపాల్ జట్లపైనే సాధించడం గమనార్హం. ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్‌స్టేడియంలోజరిగిన ఫైనల్‌లో భారత్ 78-40తోనేపాల్‌ను చిత్తుచేసింది.

**భారీ స్కోరుతో నేపాల్ జట్టును చిత్తుచేసిన భారత్ మహిళలు.**

ఇందిరాగాంధీ ఇండోర్‌స్టేడియంలోజరిగిన ఫైనల్‌లో భారత్ 78-40 స్కోరుతో నేపాల్‌ను చిత్తుచేసింది. ఖోఖో ప్రపంచకప్‌ను నిర్వహించడం ఇదే తొలి సారి. తుదిపోరు టర్న్‌వన్‌లో భారత్ దూకుడుగా ఆడి 34-0తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. తర్వాతనేపాల్ పుంజుకోవడంతో 35-24తో రెండో టర్న్ ముగించింది. మూడో టర్న్‌లో భారత్ మళ్లీ దూకుడుపెంచి వరుసగా పాయింట్లుసాధించి తన ఆధిక్యతను 49కి పెంచుకోగలిగింది. చివరిటర్న్‌లో నేపాల్ 16 పాయింట్లుసాధించడంతో 38 పాయింట్లతో భారత్ మహిళాజట్టు ఘనవిజయం సాధించింది.

## అడవి బిడ్డలను ఆదుకోవాలి

### గిరిజన ఉత్పత్తులకు ప్రచారం కల్పించాలి: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ఉత్పత్తులకు ప్రచారం కల్పించి అడవి బిడ్డల ఆదాయ వనరులు మెరుగుపరచడం ఎంతో ముఖ్యమని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఆదివాసీగిరిజన ఉత్పత్తులను నేటి అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో "గిరిజనఆదివాసీ సమ్మేళనం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజర య్యారు. సభలో ఆయన మాట్లాడుతూ అడవి బిడ్డల వివిధ రకాలను వస్తువులను తయారు చేస్తారని, వాటన్నింటినీ ప్రకృతిలో దొరికే ముడి సరకుతో అత్యంత అద్భుతంగా రూపొందిస్తాంన్నారు. ఇలాంటి గిరిజన ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని వ్యాపార రంగంలో వారంతా రాణించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. గిరిజన వస్తువులు, హస్త కళలకు ప్రచారం కల్పించడం ద్వారా వారి ఆదాయం పెంచి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చూడాలని కోరారు. ఆదివాసీగిరిజన ఉత్పత్తులను ప్రపంచస్థాయిలో నిలబెట్టేందుకు నేటి అవసరాలకు అనుగుణంగా వాటిని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ఆయా ఉత్పత్తుల స్థాయి, విలువ పెంచడం సాధ్యం అవుతుందని ఆయన చెప్పారు. గిరిజన సోదరులు సైతం వివిధ ఉత్పత్తులు, హస్త కళలకు సంబంధించి తమకు ఉండే సహజ సిద్ధ నైపుణ్యాలకు వ్యాపార విలువలను జోడించుకోవాలని సూచించారు. అలాగే ఈకామర్స్, డిజిటల్ వ్యాపార మార్గాలపై దృష్టి పెట్టాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు విజ్ఞప్తి చేశారు.

20-01pg2exHMNWJQER.qxdO/P:20-01pg2exHMNWJQER.qxd 1/1/02 8:55 AM Page 1





ఆదివారం ఎన్ఐడియం ప్రాంగణం నమూనాను పరిశీలిస్తున్న అమిత్‌షా, సిఎం చంద్రబాబు

# రూ. 3 లక్షల కోట్లు

>> బెటాలియన్ ప్రాంగణంను ఆదివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా హోంమంత్రి ఎన్ఐడియం క్యాంపస్ నమూనాను పరిశీలించి మొక్కలు నాటారు. ఎన్డిఆర్ఎఫ్ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జరిగిన సభలో అమిత్‌షా ప్రసంగిస్తూ ప్రకృతి విపత్తుల పట్ల ఎన్డిఆర్ఎఫ్ స్పందిస్తుందని, మానవులు సృష్టించే విపత్తులను ఎన్డిఏ ప్రభుత్వం స్పందిస్తుందని చమత్కరించారు. మానవ విపత్తు కారణంగా గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం వాటిల్లిందని దానిని సరిచేసేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం అయిన విశాఖ స్టీలు ప్లాంటుకు రూ.11440కోట్లు కేటాయించామని, మోడీ భూమిపూజ చేసిన రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.27వేలకోట్లు ప్రపంచబ్యాంకు, ఏడీబీ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న రైల్వేజోన్ ప్రకటించామని, రాష్ట్రప్రజల జీవనాడి అయిన పోలవరం 2028నాటికి నిర్మాణం పూర్తిచేసి గోదావరి నీటిని రాష్ట్రమంతా అందిస్తామని భరోసా ఇచ్చారు. మంగళగిరిలో రూ.1600కోట్లతో ఎయిమ్స్ నిర్మాణం పూర్తిచేసామని, విశాఖపట్నంలో రూ.2లక్షల కోట్లతో గ్రీన్‌హైడ్రోజన్ ఎనర్జీప్లాంటుకు ప్రధాని భూమిపూజ చేసిన సంగతిని గుర్తు చేసారు. లక్షకోట్ల ఖర్చుతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో నరేంద్రమోడీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల నేతృత్వంలో కూటమికి రాష్ట్రప్రజలు తిరుగులేని మెజార్టీని ఇవ్వటం పట్ల ఈసందర్భంగా అమిత్‌షా రాష్ట్రప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రఅభివృద్ధికి మోడీనేతృత్వంలోని కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసారు. ఎన్డిఆర్ఎఫ్ మన దేశంలోనే కాకుండా టర్కీ, వియాత్నం, నేపాల్, ఇండోనేషియా, మయన్మార్ తదితర దేశాల్లోని ఆపదలోఉన్న ప్రజలకు సేవల అందిస్తూ ఆయా దేశాధినేతల మన్ననలు పొందటం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. డిజాస్టర్ మేనేజ్‌మెంటులో మన దేశం గ్లోబల్ లీడర్‌గా మారనుందని ధీమా వ్యక్తం చేసారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ తమ అత్యుత్తమ సేవలతో ప్రపంచదేశాల్లోని ప్రజల నమ్మకాన్ని పొందటం పట్ల సిబ్బందిని హోంమంత్రి అభినందించారు. గతంలో ఒరిస్సాలో పెను తుఫాను సంభవించినపుడు 10వేల మంది మృత్యువాత పడగా ఈమధ్య వచ్చిన రెండు తుఫానుల్లోనూ ఒక్కరు కూడా మృత్యువాత పడకుండా ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది కాపాడటం అభినందనీయమన్నారు. గతంలో ఎన్‌డిఆర్‌ఎఫ్‌కి రూ.1200కోట్ల నిధులు కేటాయించగా, ఎన్‌డిఆర్‌ఎఫ్ ప్రాధాన్యతను గుర్తించిన కేంద్రం ఈసారి 14వ ఆర్థికసంఘం ద్వారా రూ.61వేలకోట్ల నిధులు కేటాయించినట్లు వివరించారు. గతంలో ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు కేవలం ఉపశమన చర్యలు చేపట్టేవారని, ప్రస్తుతం ముందస్తు రక్షణ చర్యలు చేపట్టడంతోపాటు, ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించటం ద్వారా ప్రాణనష్టాన్ని నివారిస్తున్నామన్నారు. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినపుడు అన్ని ప్రభుత్వశాఖలు సమన వ్యయంతో పనిచేయాల్సి ఉంటుందని హోంమంత్రి అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో ఎన్‌సిసి, స్కౌట్స్, పంచాయతీలు అందరూ సమన్వయంతో పనిచేస్తే ఆస్థి, ప్రాణనష్టాలను నివారించవచ్చన్నారు. ఇక్కడ ఎన్ఐడియం శంకుస్థాపన కార్య క్రమంలో సిఎంగా చంద్రబాబు పాల్గొన్నారని, మళ్లీ ఆయన సిఎంగా ఉండగానే ఈభవనం ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. 2024లో మహారాష్ట్ర, హర్యానాలో ఘనవిజయం సాధించామని, 2025లో ఢిల్లీలో జెండా ఎగురవేయబోతున్నట్లు హోంమంత్రి ధీమా వ్యక్తం చేసారు.

**గ్లోబల్ లీడర్‌గా మన దేశం : చంద్రబాబు**

ప్రధాని మోడీ, అమిత్‌షాల నేతృత్వంలో చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికల వల్ల 2047నాటికి మనదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి గ్లోబల్ లీడర్‌గా ఎదిగి, ప్రపంచంలోనే మొదటిస్థానంలో నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశాభావ ం వ్యక్తం చేసారు. 2014లో రాష్ట్రవిభజన, 2019నుండి 24వరకు ఆర్థిక విధ్వసంతో నష్టపోయిన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఇస్తున్న సహకారం మరువలేదన్నారు. దాదాపు రూ.10లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, వీటిని అధిగమించి అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టేందుకు కేంద్రం మరింత సాయం అందించాలని విజ్ఞప్తి చేసారు. ఎన్నికల సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రఆర్థిక పరిస్థితి కేంద్రం సహకారంతో ప్రస్తుతం వెంటిలేటర్ నుండి బయటకు వచ్చినా ప్రస్తుతం పేషెంట్‌గానే ఉందని తెలిపారు. కేంద్రప్రభుత్వ సహకారంతో 2027 ఏప్రియల్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. గోదావరి -కృష్ణా అనుసందానం పూర్తి అవుతుందని, గోదావరి-పెన్న, గోదావరి-బనకచర్ల అనుసంధానికి కేంద్రం సహకరించాలని అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. ప్రధాని మోడీ చేపట్టిన సూర్యఘర్ పథకం ద్వారా రాష్ట్రంలో కారు షెడలతో సహా చిన్న ఇళ్ళకు సైతం సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏవిపత్తు సంభవించినా ముందుగా గుర్తుకు వచ్చేది ఎన్‌డిఆర్‌ఎఫ్ అలాంటి సంస్థని మన రాష్ట్రంలో ఏర్పాటు చేయటం సంతోషకరమని సియం పేర్కొన్నారు.

**ఎన్‌డిఆర్‌ఎఫ్ సేవలు నిరుపమానం : ఉపముఖ్యమంత్రి పవన్**

ఆపదలో ఉన్న ప్రజల్ని, మూడజీవాలను కాపాడటంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ చేస్తున్న సేవలు నిరుపమానమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎన్‌డిఆర్‌ఎఫ్ సేవల్ని కొనియాడారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు 12,320 రెస్క్యూ ఆపరేషన్స్ నిర్వహించి, 1.58లక్షల మందిని ప్రాణాపాయం నుండి కాపాడారని, 8.92లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారని తెలిపారు. అంతేకాకుండా విపత్తుల్లో ప్రాణాలు కోల్పోయిన 7,465 మంది మృతదేహాలను వెలికితీసి కుటుంబసభ్యులకు అప్పగించి వారి మనో వేదనను తొలగించారని ప్రశంసించారు. అంతేకాకుండా 19,368 మూగజీవాల ప్రాణాలను కాపాడారని వివరించారు. రాష్ట్రంలో ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదంలోనూ, అచ్చుతాపురం సెజ్‌లో జరిగిన ప్రమాదంలోనూ ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ప్రాణాలకు తెగించి సేవలు అందించారని గుర్తుచేసారు. విజయవాడ వరదల్లో వీరి సేవలు ప్రజల అభిమానాన్ని చూరగొన్నాయన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రాష్ట్రానికి ప్రధాని మోడీ, అమిత్‌షాలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్న ఆయన వీరిద్దరికీ ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కేంద్రమంత్రులు బండి సంజయ్, రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ప్రభుత్వవిప్, గన్నవరం ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకట్రావ్, బిజెపి రాష్ట్రఅధ్యక్షులు పురంధేశ్వరి, కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవిందమోహన్, అదనపు కార్యదర్శి సంజీవ్‌కుమార్ జిందాల్, ఎన్‌డిఆర్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ పియూష్ ఆనంద్, ఏలూరు రేంజ్ డిఐజి అశోక్‌కుమార్, జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, జిల్లాఎస్పీ గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో అమిత్‌షాకు వీడ్కోలు పలుకుతున్న సిఎం చంద్రబాబు

# అమిత్‌షాకు ఘనంగా వీడ్కోలు

**గన్నవరం, జనవరి 19, ప్రభాతవార్త :** రెండురోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వచ్చిన కేంద్రహోం మంత్రి అమిత్‌షా తన పర్యటన ముగించుకుని ఆదివారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్రమంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, రాష్ట్రబిజేపి అధ్యక్షులు పురంధేశ్వరి, యంపి లావు కృష్ణదేవరాయలు, కనకమేడల రవీంద్రకుమార్, గన్నవరం ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, ఏలూరురేంజ్ ఐజి హరిష్‌కుమార్, ఎస్పీ గంగాధరరావు తదితరులు విమానాశ్రయంలో పుష్పగుచ్ఛాలు అందించి కేంద్రహోంమ ంత్రికి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ తరలివెళ్లారు. అమిత్‌షా రాక సందర్భంగా ఆయన పర్యటన ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసారు.

# సిఎం చంద్రబాబు దావోస్ పయనం

>> తారు. అనంతరం హోటల్ హయత్‌లో మీట్ అండ్ గ్రీట్ విత్ తెలుగు డయాస్పొరా పేరుతో జరిగే తెలుగు పారిశ్రామికవేత్తల సమావేశంలో పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. అనంతరం దావోస్ పెళ్లి పారిశ్రామివేత్తలతో సమావేశంలో పాల్గొంటారు. ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిత్తల్‌తో ప్రత్యేకంగా భేటీ అవుతారు. రెండోరోజు సీఐఐ సెషన్‌లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చ, సోలార్ ఇంపల్స్, కోకకోలా, వెల్‌స్పన్ ఎల్‌జి, కార్ల్స్‌బర్గ్, సిస్కో వాల్‌మార్ట్ ఇంటర్నేషనల్ , కాగ్నిజెంట్ తదితర సంస్థల ఛైర్మన్లు, సిఇఒలతో జరిగే సమావేశానికి యుఎఇ ఏకానమీ మంత్రి అబ్దుల్లా బిన్‌తో కలిసి చంద్రబాబు హాజరవుతారు. అనంతరం ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ చర్చల్లో పాల్గొంటారు. అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చాగోష్టులు బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చే ఇంటర్వ్యూలో ఆంధ్రప్రదేశ్ విధానాలను వివరిస్తారు. మూడోరోజు అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికి పైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొని, రాష్ట్రంలో మానవనరులు, మౌలిక సౌకర్యాలు ప్రభుత్వ రాయితీలు సమర్థ నాయకత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై వివరిస్తారు. నాలుగోరోజు ఉదయం స్వదేశానికి బయల్దేరతారు.

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పదవీ స్వీకారం నేడే

## 47వ అధ్యక్షుడుగా మళ్లీ అధికారంలోకి

## కేపిటల్ హిల్స్‌కు చేరిన దేశ, విదేశ ప్రముఖులు

## భారత్ తరపున హాజరవుతున్న విదేశాంగ మంత్రి జైశంకర్

**వాషింగ్టన్, జనవరి 19:** అగ్రరాజ్యం అధ్యక్షపదవీస్వీకారంపై ప్రపంచదేశాలు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి. ఆహ్వానాలు అందుకున్న అధినేతలు అందరూ ఇప్పటికే అమెరికాకు చేరుకున్నారు. గడ్డకట్టే చలిలో అమెరికా 47వ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారంచేసేందుకు ఇప్పటికే డొనాల్డ్‌ట్రంప్ వాషింగ్టన్ చేరుకున్నారు. సోమవారం వాషింగ్టన్ డిసిలో మైనస్ 11 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందన్న అంచనాలతో ట్రంప్ పార్లమెంటు భవనంలోనే రోటుండా కాంప్లెక్స్‌లో ప్రమాణ స్వీకారంచేస్తారు. తూర్పు ప్రామాణిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది. అదే భారత కాలమానంప్రకారం రాత్రి 10.30 గంటలకు ప్రమాణస్వీకారం జరుగుతుంది. ముందుగా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ ప్రమాణంచేసి బాధ్యతలు స్వీకరిస్తారు. తర్వాత అధ్యక్షుడి ప్రమాణస్వీకారం ఉంటుంది. తన తల్లి ఇచ్చిన బైబిల్‌తోపాటు మరొక ప్రత్యేక బైబిల్‌ను చేతబూని ట్రంప్‌చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయిస్తారు. క్యాపిటల్ హిల్స్‌లో జరిగే ప్రమాణ స్వీకారానికి శరవేగంగా ఏర్పాట్లుపూర్తిచేసారు. డొనాల్డ్‌ట్రంప్ కుటుంబ సమేతంగా ఇప్పటికే వర్జీనియాలోని తన గోల్ఫ్‌క్లబ్‌కు చేరుకున్నారు. తన కేబినెట్ నామినిలు పీటే హెగ్‌సేత్, లీజెల్డిన్‌లు కూడా ఆయన వెంట ఉన్నారు. పూర్వ అధ్యక్షులతోపాటు పలుదేశాల ప్రతినిధులు, అధినేతలు మాజీలు కూడా ఈ ప్రమాణస్వీకారానికి హాజరవుతున్నారు. ఇప్పటికే టికెట్లు పొందిన అతిథులు అందరూ క్యాపిటల్‌హిల్స్‌వైపు రాసాగారు. టెక్, పారిశ్రామిక దిగ్గజాలతోపాటు మాజీ అధ్యక్షులు వారి కుటుంబాలతో సహా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పూర్వ అధ్యక్షులు బిల్‌క్లింటన్,జార్జి డబ్ల్యు బుష్, బరాక్ ఒబామా, ప్రస్తుతం దిగిపోనున్న అధ్యక్షుడు జోబైడెన్ సతీసమేతంగా హాజరవుతారు. అయితే బరాక్ ఒబామా సతీమణి మిషెల్ ఒబామా తాను రాలేనని ప్రకటించడంతో ఒబామా మాత్రమే హాజరవుతున్నారు. హిల్లరీ క్లింటన్, ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, ఇటాలియన్ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ, అర్జంటీనా అధ్యక్షుడు గ్జేవియర్‌మిలీ, హంగరీ ప్రధాని విక్టర్ ఓర్బన్, భారత్ తరపున విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్, జపాన్ విదేశాంగమంత్రి తకేసి ఇవాయాలు హాజరవుతున్నారు. ఇంగ్లండ్ మాజీ అధ్యక్షుడు నిగెల్‌పాల్ ఫారెజ్, ఎరిక్ జెమ్మూర్, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్‌బోల్సోనారోలు కూడా ఆహ్వానితుల్లో ఉన్నారు. ఎనిమిదేళ్లక్రితం ట్రంప్ తొలిసారి 2017లో అమెరికా అధ్యక్షుడుగా వచ్చారు. 2017నుంచి 2021వరకూ సేవలందించారు. 2020 ఎన్నికల్లో జోబైడెన్ చేతిలో ఓటమి చవిచూసారు. అయితే అనూహ్యంగా గత ఏడాదిజరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ట్రంప్ విజయం సాధించారు. దీనితో సోమవారం 47వ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారంచేస్తారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు ఆహ్వానం వెళ్లలేదు. అయితే తర్వాత పుతిన్‌తో ట్రంప్ ప్రత్యేక భేటీ కానున్నట్లు సమాచారం. ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీలు ఈ కార్యక్రమానికి హాజరుకావడంలేదు. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ వున్‌కు ఆహ్వానం ఉందా లేదా అన్నది స్పష్టత రాలేదు. కాగా 2020లో క్యాపిటల్‌హిల్స్ భవనంపై దాడిలో ఉన్న నిందితులకు కూడా ఆహ్వానం అందింది. వారంతా కోర్టు అనుమతులు తీసుకుని ఈకార్యక్రమంలో పాల్గొంటున్నట్లు సమాచారం.

# టిటిడి ఘటనలపై కేంద్రహోంశాఖ పర్యటనలో ఆసక్తికర పరిణామం

## రాత్రికి రాత్రే రెండు ఉత్తర్వులు, ఆఖరునిమిషంలో హోంశాఖ అదనపు కార్యదర్శి పర్యటన రద్దు

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ముగింపుకు చేరుకునే తరుణంలో టోకెన్లుజారీకి 8వతేదీ మొదటిరోజే తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన,13వతేదీ లడ్డూవితరణశాలలో అగ్నిప్రమాదంపై ఆరా తీయడానికి కేంద్రహోంశాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్‌జిందాల్ పర్యటన ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న జిందాల్ ఆదివారం రాత్రికి తిరుమలకు వస్తున్నట్లు శనివారం రాత్రి కేంద్రహోంశాఖ వర్గాలు ఢిల్లీనుండి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు ఆదేశాలందాయి. రెండురోజులు తిరుమలలో ఉండి టిటిడిలో విషాద ఘటనలపై విచారణ చేస్తారని సమాచారం ఇచ్చారు. దీనిపై టిటిడి అధికారులు కూడా అవసరమైన చర్యలు తీసుకునేలా సిద్ధమయ్యారు. ఈ విషయం విజయవాడ పర్యటనలోనేఉన్న కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షా, సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు చేరింది. అయితే టిటిడిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే చర్యలు తీసుకున్న విషయాన్ని సిఎం టిటిడి అధికారులతో, ఇటు అమిత్‌షాతో కూడా చర్చించారు. ఈ నేపథ్యంలో జిందాల్ పర్యటన ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునేలోపు రాత్రికిరాత్రే శనివారంరోజే జిందాల్ తిరుమలపర్యటన రద్దయినట్లు రాత్రి 11గంటలకు టిటిడికి ఢిల్లీ హోంశాఖ కార్యాలయం నుండి మరోసారి ఉత్తర్వులు అందాయి. దీంతో టిటిడిలో తొలి సారిగా కేంద్రహోంశాఖ విచారణ చేపట్టనుండటం అన్ని వర్గాలను విస్మయం కలిగించి.



ఆదివారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్‌కి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# దుర్గమ్మను దర్శించుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**ఇంద్రకీలాద్రి, జనవరి 19, ప్రభాతవార్త :** దుర్గమ్మవారిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఆలయాధికారులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# జగన్ ఆస్తులపై అమిత్‌షా ఆరా!

>> ప్యాలెస్ కట్టారని లోకేశ్ వివరించారు. దానికి ఎన్జీటీ రాష్ట్రప్రభుత్వానికి 200 కోట్ల జరిమానా వేసిందని లోకేశ్ గుర్తు చేశారు. ఆ భారం ఇప్పుడు తమ ప్రభుత్వంపై పడిందని వివరించారు. ఆ జరిమానా కట్టేశారా? అని షా ప్రశ్నించగా ఇంకా లేదని లోకేశ్ బదులిచ్చారు.

**ఎన్జీటీ జరిమానాను కట్టాల్సిందేనన్న అమిత్ షా :**

ఎన్జీటీ నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయని అమిత్ షా తెలిపారు. ఎన్జీటీకి ఆ డబ్బు ఎప్పటికైనా కట్టాల్సిందేనని అమిత్‌షా అన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ ప్రజల్లో తిరుగుతున్నారా? అని షా ప్రశ్నించారు. అందుకు బదులుగా ఎక్కువగా బెంగళూరులోనే ఉంటూ, అప్పుడప్పుడూ వచ్చి ప్రకటనలు మాత్రం ఇస్తున్నారని లోకేశ్ వివరించారంటున్నారు. ఆదివారం అమిత్‌షా జగన్ ఆస్తులపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను ఆరా తీసారంటున్నారు.

# ట్రంప్ త్వరలోనే భారత్ పర్యటన?

**వాషింగ్టన్, జనవరి 19:** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. బాధ్యతల స్వీకరణ తర్వాత ఆయన భారత్‌లో పర్యటించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు చైనాలోనూ పర్యటించే అవకాశాలున్నాయని సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. తాను అధికారం చేపట్టాక చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీజింగ్‌తో తన సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా బాధ్యతల స్వీకరణ తర్వాత చైనాలో పర్యటించనున్నట్లు సమాచారం.

మరోవైపు.. భారత్‌లో పర్యటించే అంశంపైనా సలహాదారులతో చర్చలు జరిపినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. మరికొద్ది నెలల్లో వైట్‌హౌస్‌లో జరిగే దేశాధినేతల సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోడీని ట్రంప్ ఆహ్వానించే అవకాశముంది.

ఈ సమావేశాల అనంతరం ఆయన భారత్‌లో పర్యటిస్తారనేది మీడియా కథనాల సారాంశం. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# మిమ్స్ మెడికల్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య

## మృతుని స్వస్థలం నిడదవోలు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా),జనవరి 19 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల లోని మిమ్స్ మెడికల్ కళాశాల ఎంబిబిఎస్ చివరి సంవత్సరం విద్యార్థి ఆత్కూరు సాయి మణిదీప్ (24) కళాశాల హాస్టల్‌లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం రాత్రి వరకు స్నేహితులతో మాట్లాడిన మణిదీప్ ఆదివారం ఉదయం పది గంటల వరకు బయటకు రాకపోవడంతో పక్క రూమ్‌లో విద్యార్థులు తలుపులు పగలకొట్టి పరిశీలించారు. తన రూమ్‌లోని బాత్ రూమ్‌లో విగత జీవిగా పడి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే విషయం తెలుసుకున్న కళాశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు హాస్టల్‌కు చేరుకున్నారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాల మేరకు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మృత దేహంవద్ద సూసైడ్ నోట్‌కూడా పోలీసులకు లభించింది. 'అమ్మా, నాన్న, తమ్ముడూ క్షమించండి' అంటూ వేడుకుంటూ సూసైడ్ లేఖ రాశాడని పోలీసులు తెలిపారు. ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో తప్పడంతో ఆ పరీక్షలు రాసేందుకు సంక్రాంతి పండుగకు ఇంటికి వెళ్లకుండా రూమ్‌లోనే ఉండిపోయాడు. తన రూమ్‌లో ఉన్న మిగిలిన స్నేహితులు పండుగకు ఇంటికి వెళ్లిపోవడంతో రూమ్‌లో గత ఐదురోజుల నుంచి ఒంటరిగా ఉన్నాడు. చదువులో వెనుకబడడంతో పాటు మానసికంగా కుంగుబాటుకు గురికావడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. మృతుని స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు. తండ్రి రామారావు నిడదవోలు మండలం అట్లపాడులోని వికాస్ కళాశాల డైరెక్టర్. తల్లిదండ్రులకు ఉన్న ఇద్దరు కుమారుల్లో మృతుడు మణిదీప్ పెద్దకుమారుడు. మిమ్స్ వైద్య కళాశాల విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడంతో కళాశాలలో విషాదం నెలకొంది. విద్యార్థి మృతి పట్ల కళాశాల యాజమాన్యం తీవ్ర విచారం, సంతాపం వ్యక్తంచేసింది. తల్లిదండ్రులు, సహ విద్యార్థులు భోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించారు. నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఎ.సాయి మణిదీప్ (ఫైల్)

## వారం - వర్జ్యం

తేది : 20-01-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి ఉ.9.59
హస్త రా.8.29
వర్జ్యం : తె.5.31-7.20
దు.మ.12.48-1.33, 2) మ.3.03-3.48
శుభసమయం: ఉ.6.00-7.00
సా.3.50-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** తనఖాలను విడిపించ గలుగుతారు. చాలా సందర్భాల్లో మీ అంచనాలు తారుమారు అవుతాయి.

**వృషభం:** కుటుంబ ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**మిథునం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు చేయడం మంచిది. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**కర్కాటకం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఉపకరిస్తాయి. ధనలాభం.

**సింహం:** మానసిక, శారీరక శ్రమ అధికంగా ఉండటం వలన కొన్ని సందర్భాలలో ఏకాగ్రత లోపిస్తుంది.

**కన్య :** ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఒక వర్గానికి కావాలని చెరువ అవుతారు.

**తుల :** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. అయితే ఇది తాత్కాలికంగా అయివుంటాయి.

**వృశ్చికం:** ఊహాజనితమైన మాటలతో మిమ్మల్ని నమ్మించడం కష్టతరమని ఇతరులు తెలుసుకోగలుగుతారు.

**ధనుస్సు:** ఉన్నతాధికారులు మీ శ్రమను గుర్తిస్తారు. తనఖా వస్తువులను విడిపించుకోగలుగుతారు.

**మకరం:** తోటలు కొనాలనుకునే మీ ఆలోచనలకు రూపం కల్పించడంలో కృతకృత్యులవుతారు.

**కుంభం:** కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

**మీనం :** క్రమశిక్షణకు ప్రాధాన్యత నిచ్చి లాభపడుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నదుల అనుసంధానానికి కేంద్రం సానుకూలం

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం మద్దతుతో సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొని రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెడతామన్న నమ్మకం తమలో ఉందని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. రాష్ట్రంలో నదుల అనుసంధానికి కేంద్రప్రభుత్వ పూర్తి సానుకూలరీతిలో ఉందన్నారు. ఎన్ఆర్‌డిఎఫ్ వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గౌరవార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు గత రాత్రి తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనతో సిఎం చంద్రబాబు ఏకాంతంగా మాట్లాడారు.ఈ అంశాలను సిఎం చంద్రబాబు ఎక్స్‌వేదికగా ఆదివారం వెల్లడించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్రం భారీ ప్యాకేజీ ప్రకటించినందుకు అమిత్‌షాకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో మనమంతా చేసిన ప్రచారంతో 93 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రజలు మనకు విజయాన్ని కట్టబెట్టారు. కానీ గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. వాటికి వడ్డీలు కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. రాష్ట్రానికి కేంద్రం ఆక్సీజన్ ఇవ్వడంతో వెంటిలేటర్‌పై నుంచి బయటపడ్డాం. ఇంకా సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15 వేల కోట్లు గ్రాంటు ఇచ్చింది. పోలవరం డయాఫ్రం వాల్ పనులు కూడా శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. మీ నాయకత్వంలో ఏప్రిల్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఏపీ ప్రజలకు చాలా సెంటిమెంట్ అంశం. విశాఖ ఉక్కు ఆంధ్రులు హక్కు నినాదంతో ప్లాంట్ ఏర్పాటైంది. గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే కేంద్రం ప్రాణం పోసింది. రూ.11,400 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఉత్తరాంధ్ర వాసులు కాంక్ష అయిన విశాఖ రైల్వేజోన్, బిపిసిఎల్‌కు ప్రధాని మోడీ ఇటీవల శంకుస్థాపనచేశారు. రాష్ట్రాన్నికరువు రహితంగామార్చేందుకు నదుల అనుసంధాన్ని చేపడుతున్నాం. గోదావరి- బనకచర్ల అనుసంధానాన్ని చేపడుతున్నాం. గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు విధివిధానాలు సిద్ధం చేశాం. ప్రాజెక్టును పిపిపివిధానంలో చేపట్టేందుకు కూడా ఆలోచిస్తున్నాం. ఈ బృహత్తర కార్యక్రమానికి సాయం చేయాలని అమిత్‌షాకు విజ్ఞప్తిచేసినట్లు చంద్రబాబు తెలిపారు, భారతదేశంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించేందుకు అమిత్‌షా పట్టుదలతో పని చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. నేను చాలామంది హోంమంత్రులను చూశాను కానీ... ఇలాంటి సమర్థవంతమైన మంత్రిని మొదటిసారి చూస్తున్నా. అవసరమైన సాంకేతికత వినియోగించుకోవడం, నియామకాలు చేపట్టడమొక్కటే కాకుండా విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో సూచిస్తున్నారు. దేశంలో ఏ మూలాన ఆపదలో ఉన్నా వారి ప్రాణాలు కాపాడాలన్న సంకల్పంతో అమితాషా ఉన్నారు. దేశంలో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలిగినా సమర్థవంతంగా పని చేసి చక్కదిద్దుతున్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. సమర్థతతో పని చేస్తున్న అమిత్ షా పనితీరును చూస్తే కొన్నికొన్ని సార్లు నాకు అసూయ కలుగుతుంది. మనిషిలా కాకుండా మిషన్‌లా పని చేస్తున్నారు. చాలా మంది నేతలు రిబ్బన్‌లు కట్ చేసి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ అమిత్‌షా మాత్రం ఏ అంశాన్ని తీసుకున్నా లోతుగా వివరాలు తెలుసుకుంటారు.

**గోదావరిని బనకచర్లదాకా తీసుకువెళ్తా : సిఎం చంద్రబాబు**

# అమిత్ షాకు ఘన స్వాగతం పలికిన మంత్రి పార్థసారథి.



**ఆగిరపల్లి:జనవరి 19 ప్రభాతవార్త :**
కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ఘన స్వాగతం పలికారు .కేంద్ర మంత్రి అమిత్ షా , జిల్లా పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి ఒక సామాన్య కార్యకర్తలా ఇటు కార్యకర్తలను అటు నాయకులు,మహిళలు,యువతతో కలిసి సుమారు 10 వేల మందితో అమిత్ షాకురాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పూల వర్షంతో అటు ఘన స్వాగతం పలికిన మంత్రి కొలుసు పార్థసారధి స్వాగతం పలకటం జరిగింది. మంత్రివర్యులు ఒక సామాన్య కార్యకర్తలా కేంద్ర మంత్రి పర్యటనకు వచ్చే దారి మార్గంలో నడుచుకుంటూ పోలీసు యంత్రాంగానికి పార్టీ నాయకులు కార్యకర్తలకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఆగిరిపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో కూటమి నాయకులు బయలుదేరి వెళ్లారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# కుంటుపడిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎన్డీఏ ప్రభుత్వంలో వేగవంతం

**- అయిదు చిన్న లంక గ్రామాల్లో రూ 1 కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం.**
**-రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు రామానాయుడు ...**



**యలమంచిలి: నరసాపురం ప్రభాతవార్త :**
గత ప్రభుత్వంలో కుంటుపడిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఎన్డీఏ ప్రభుత్వంలో రైలు పట్టాలెక్కించి వేగవంతం చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఆదివారం యలమంచిలి మండలం చింతదిబ్బ,ఇలపకుర్రు, అబ్బిరాజుపాలెం,లక్ష్మీపాలెం,యలమంచిలి లంక గ్రామాల్లో రూ 1 కోటి 50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శ్రీకారం చుట్టారు.మంత్రి రామానాయుడు స్వయంగా మోటరు సైకిల్ నడుపుతూ ప్రజలకు అభివాదాలు చేసు కుంటూ, యోగ క్షేమాలను అడిగి తెలుసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి,మంత్రి అంజలి ఘటించారు. గ్రామాలలో ప్రజలు అడుగడుగునా మంత్రికి ఘన స్వాగతం పలికారు.మంగళ హారతులను ఇచ్చి నుదుటన కుంకుమ తిలకందిద్ది మంత్రి రామానాయుడుకి మహిళలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు ప్లాంటును గత ప్రభుత్వంలో ప్రైవేటీకరణ పరమైతే, నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రైవేటు పరం కాకుండా కాపాడిన ఘనత చంద్రబాబుది అని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ జరగకుండా ఆనాడు వాజపాయ్ హయాంలో రూ 4500 కోట్లు, నేడు నరేంద్ర మోడీ ద్వారా రూ 13 వేల కోట్లు నిధులు తెచ్చి చంద్రబాబు కాపాడారని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీని దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతోనే స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం ఘనంగా జరుగుతున్నాయన్నారు.ఆరు నెలలు పాలనలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని, ఒకేసారి పింఛన్లను పెంచి మూడు నెలలు బకాయిలతో నగదును ప్రతి ఇంటికి వెళ్ళి పంపిణీ చేశామన్నారు. ల్యాండు టైటిలింగు రద్దు చేసి ప్రజలు ఆస్తికి భద్రత కల్పించామని, 200 అన్నా క్యాంటీన్లు ప్రారంభించి నిరుపేదలకు కేవలం 15 రూపాయలకే మూడు పూటలూ భోజనం పెడుతున్నామన్నారు.మరో వంద అన్నా క్యాంటీన్లు త్వరలో ప్రారంభిస్తామని, నిరుపేదలు ఎవ్వరూ ఆకలితో అలమట్టించకూడదన్నది ప్రభుత్వ ఆలోచన,ఆశయం అని అన్నారు.మా హయాంలో ఒక హెక్టారుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 20 వేల రూపాయలు ఉంటే గత ప్రభుత్వం రూ 16 వేలకు రూపాయలకు తగ్గించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక హెక్టరుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 25 వేల రూపాయలకు పెంచామన్నారు.గత ప్రభుత్వం ఒక్క డిఎస్సీ గాని ఒక ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయలేక పోయిందని, మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం ద్వారా 16,500 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశామని వచ్చే విద్యా సంవత్సరం లోపుగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు గ్రంధి నాగవెంకట పవన్ కుమార్,యంపిడివో కార్యాలయం ఏవో జి.శ్రీనివాస రావు, పంచాయతీ రాజ్ సహాయక ఇంజనీరు వై.వి.ఆర్. నాగేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచులు చిలుకూరి సునావతి,కొండేటి జీవరత్నం, కామిశెట్టి సాయిబాబు, గటిగంటి మహేష్ కుమార్, వల్లభు సాయి వెంకట నరసింహారావు, నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు,బొప్పన హరి కిషోరు,చిట్టూరి సీతారామాంజనేయులు,అరిమిల్లి రామ శ్రీనివాసు,కడలి గోపాలరావు,మాత రత్నరాజు, జిల్లేళ్ళ రత్నం రాజు, తాళ్ళ నాగరాజు,కోడి విజయ భాస్కర్,బోనం చినబాబు, పెనుమత్స రామభద్రిరాజు, పీతల శ్రీనివాసు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్వజన ఆసుపత్రి సమస్యలు పరిష్కరించండి - పనుల్లో వేగం కనబడాలి

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి...



**ఏలూరు ప్రభాతవార్త :**
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేపట్టవలసిన అత్యవసర పనుల అంచనాల ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక సర్వజన ఆసుపత్రి(జిజిహెచ్) ను కలెక్టర్ కె. వెట్రిసెల్వి సందర్శించారు. ఈ సందర్భంగా మాతాశిశు సంరక్షణ భవనం ప్రవేశ మార్గం వద్ద వీల్ చైర్స్ సులువుగా వెళ్లేందుకు ర్యాంపు ఏర్పాటుకు, ఆసుపత్రి చుట్టూ ఉన్న డ్రైయిన్ల ద్వారా మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేందుకు అవసరమైన డ్రైయినేజీ వ్యవస్థ మెరుగుపర్చేందుకు అవసరమైన అంచనాలతో కూడిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలన్నారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, ఆసుపత్రుల ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్లు





సమన్వయంచేసుకొని సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తొలిగా అత్యవసర పనుల ప్రాతిపధికగా విడి విడిగా అంచనాల ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎంఎం రాజు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, నగరపాలక సంస్థ ఇఇ జి. సురేంద్రబాబు, తహశీల్దారు జివి శేషగిరి తదితరులు ఉన్నారు.

# సమాజాన్ని చైతన్య పరిచిన ప్రజాకవి యోగి వేమన

**- జీవిత చరిత్ర అందరికీ స్పూర్తి ధాయకం**
**- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల ...**

**పాలకొల్లు: ప్రభాత వార్త :**
శ్రీ యోగి వేమన రచనలు ద్వారా సమాజాన్ని చైతన్య పరిచిన అభ్యుదయ వాది,ప్రజాకవి, సంఘ సంస్కర్త శ్రీ యోగి వేమన జయంతి స్పూర్తి ధాయకం అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం జలవనరుల శాఖ మంత్రి కార్యాలయంలో కోనసీమ జిల్లా - విశ్వేశ్వరాయపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు చెన్నావరపు శ్రీనివాసరావు రూపొందించిన శ్రీ యోగి వేమన ఇంగ్లీషు టూ తెలుగు బుక్కు లెట్స్ ను మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలను చీల్చి చెండాడిన సంఘసంస్కర్త,కవి మహా యోగి వేమన జీవిత చరిత్రను భావితరాలకు అందించ వలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.వేమన పద్యాలలో సమాజ హితం ఉంటుందని, అలతి పదాల పద్యాలతో అనంత అర్థం ఉంటుందన్నారు. పాతుకు పోయిన దురాచారాలు,మూఢ నమ్మకాలు,మోసాలు, లోపాలు,తప్పులను ఎత్తి చూపారన్నారు. వేమన పద్యాలు తెలియని తెలుగు ప్రజలు లేరని, ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ



కార్యక్రమంలో గండేటి వెంకటేశ్వరరావు, మామిడిశెట్టి పెద్దిరాజు,వట్టం గణేశ్వర రావు,విన్నకోట వెంకట రమణ,అందెకోట వీరభద్రం, ఉపాధ్యాయులు చెన్నావరపు శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయి అరెస్ట్

**కైకలూరు జనవరి 19(ప్రభాతవార్త) :**
కలిదిండి మండలం సంతోషపురం గ్రామ మాజీ ఎంపిటిసి కాల్వ నల్లయ్య ను పక్కా ప్లాన్ ప్రకారం హత్య చేసిన ముద్దాయి బోధనపు శ్రీనుని కలిదిండి పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏలూరు డీఎస్పి డి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆదివారం కైకలూరు రూరల్ సర్కిల్ కార్యాలయం నందు సీఐ వి.రవికుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి హత్యకు గల కారణాలను డి.ఎస్.పి మీడియాకు వివరించారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కలిదిండి మండలం సంతోషపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, మాజీ ఎంపీటీసీ కాల్వ, నల్లయ్య (55) కలిదిండిలో నివాసం ఉంటూ సంతోషపురం గ్రామంలో చెరువు వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నాడు. గురువారం సాయంత్రం మోటార్ సైకిల్పై కలిదిండి వస్తుండగా సంతోషపురం - భోగేశ్వరం రోడ్డులో సంతోషపురం గ్రామానికి చెందిన బోధనపు శ్రీను పాతకక్షల నేపథ్యంలో పక్కా ప్లాన్ ప్రకారం మోటార్ సైకిల్తో నల్లయ్యను ఢీకొట్టి నల్లయ్యను ఐరన్ రాడ్తో తలపై కొట్టి కత్తితో దాడి చేశాడు. దీంతో నల్లయ్యకు రక్త గాయాలై కింద పడిపోయాడు. వెంటనే శ్రీను అక్కడి నుంచి పరారు కాగా దారిన వెళ్లేవారు నల్లయ్య కుమారుడుకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న నల్లయ్య కుమారుడు ఆంజనేయులు కారులో నల్లయ్యను కలిదిండిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం భీమవరంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్కు తీసుకువెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ నల్లయ్య గురువారం సాయంత్రం మృతి చెందినట్టు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేశ్వరావు కేసు నమోదు చేయగా కైకలూర్ రూరల్ సిఐ వి. రవి కుమార్ దర్యాప్తు జరిపి జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారముగా డి.ఎస్.పి ప్రత్యక్ష పర్యవేక్షణలో కేసు పరిశోదన చేసి నేరస్థుడు అయిన భోదనపు శ్రీనివాసరావును 19వ తేదీన మద్యాహ్నాము అతని ఇంటివద్ద అరెస్టు చేసి అతని వద్దనుండి నేరమునకు వుపయోగించిన ఇనుప రాడ్ ను కత్తిని దర్యాప్తు లో



భాగముగా స్వాధీనపర్చుకున్నారు. చురుకుగా దర్యాప్తు చేసి అతి తక్కువ సమయములో కేసు ను ఛేదించి ముద్దాయి ని అరెస్టు చేసిన కైకలూర్ రూరల్ సీఐ వి. రవి కుమార్ మరియు వారి సిబ్బంది ని డిఎస్పి డి. శ్రవణ కుమార్ అభినందించారు. ఈ సమావేశంలో మండవల్ ఎస్సై రామచంద్రరావు, రూరల్ ఎస్సై వి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



డిఎన్ఆర్ కాలేజీ అసోసియేషన్ సెక్రటరీ కరస్పాండెంట్, టిడిపి మాజీ కన్వీనర్ గాదిరాజు సత్యనారాయణ( బాబు) తండ్రి గాదిరాజు సోమరాజు భౌతిక కాయానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి, జగదీశ్ మెరైన్స్ వ్యవస్థాపకులు తోట స త్యనారాయణ,రాష్ట్ర టిడిపి కోశాధికారి మెంటే పార్థసారథి, టిడిపి నాయకులు. ప్రభాతవార్త భీమవరం

# గాదిరాజు బాబుకుపితృ వియోగం

**భీమవరం జనవరి 19 ప్రభాతావార్త :**
డి ఎన్ ఆర్ కళాశాల అసోసియేషన్ సెక్రటరీ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు ) తండ్రి గాదిరాజు సోమరాజు(94) ద 19తేది ఆదివారం తెల్లవారుజామున పరమపదించారు . వీరు రోడ్లు భవనాల శాఖలో 35 సంవత్సరములు ఇంజనీర్ గా పనిచేసి, 1989సంవత్సరము లో సూపరింటెండెంట్ ఇంజనీర్ గా పదవీ విరమణ చేసారు. వీరికి భార్య కాంతమ్మ,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.వీరి కుమారుడు గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు ) గత కొన్ని సంవత్సరములు గా డి ఎన్ ఆర్ కళాశాల అసోసియేషన్ సెక్రటరీ కరస్పాండెంట్ గా, మంచి విద్యావేత్తగా ,ప్రజాసేవకుడుగా, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గా విశిష్టమైన సేవలను అందించారు.గాదిరాజు సోమరాజు పార్థివ దేహాన్ని, రాజ్య సభ మాజీ సభ్యులు తోట సీతామహాలక్ష్మీ ,డి ఎన్ ఆర్ అసోసియేషన్ అధ్యక్షులు గోకరాజు వెంకట నర్సింహారాజు, గోకరాజు రామరాజు, డి ఎన్ ఆర్



అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోకరాజు పాండురంగరాజు ,మెంటే పార్థసారధి , మెంటే గోపి, డిఎన్ఆర్ అసోసియేషన్ విద్యసంస్థల ప్రిన్సిపల్స్ ,అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది సందర్శించి నివాళులు అర్పించారు.

# కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంపు పట్ల రైతు సంఘం ఆందోళన.

**ఏలూరు టౌన్,జనవరి 19, ప్రభాత వార్త :**
కాంప్లెక్స్ ఎరువుల ధరలు దారుణంగా పెంచి వేయడం దారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఏలూరు అన్నే భవనంలో పెంచిన ఎరువుల ధరలపై అయన మాట్లాడారు. 10-26-26 కాంప్లెక్స్ ఎరువుల ధర రూ.1470 కాగా రూ.1720 లకు, 12-32-16 ధర రూ. 1480 కాగా రూ.1720 లకు, 20-20-13 ధర రూ.1200 కాగా రూ.1300 లకు పెంచడం వలన రైతులపై విపరీతం భారం పడుతుందని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్ లో ఎరువుల ముడి సరుకులు ధరలు పెరిగాయని కాంప్లెక్స్ ఎరువుల ధరలు భారీగా పెంచి వేయడం తగదన్నారు. డీఏపీకి ఇచ్చిన విధంగానే కేంద్ర ప్రభుత్వం కాంప్లెక్స్ ఎరువులకు సబ్సిడీ ఇచ్చి ఎరువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వ్యవసాయ నష్టాలతో ఉన్న అన్నదాతలకు పెరిగిన ఎరువుల ధరల వలన మరింత నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ఎరువుల ధరలు వెంటనే తగ్గించాలని కోరారు. ధాన్యం కొనుగోలు నిలిపివేత తగదు. రైతుల పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయకుండా కొనుగోళ్లు నిలిపివేయడం తగదన్నారు. టార్గెట్స్ పేరుతో అన్నదాతలను ఇబ్బందులకు గురి చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.కృష్ణా డెల్టా పరిధిలో రబీ పంటకు సాగునీరు అందించకపోవడంతో రైతులు ఆరుతడి పంటలను సాగు చేస్తున్నారని, ఈ నేపథ్యంలో వరి కుప్పలు వేసుకుని ఫిబ్రవరి, మార్చి మాసాలలో కుప్పల నూర్పిడి చేసి ధాన్యం అమ్ముకుంటారని కాబట్టి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

## ఏకగ్రీవంగా గవర్నమెంట్ కాలేజెస్ గజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఎన్నికలు

**జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త :**
ఏలూరు జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలూరులో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఏలూరు జిల్లాలో గల వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేయుచున్న అధ్యాపకులు హాజరై జిల్లాకు ఎన్నిక కాబడిన వివిధ పదవులకు అధ్యక్ష, కార్యదర్శి మరియు ఇతర సభ్యుల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మద్రి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి, బలోపేతానికి సంఘ సభ్యుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా మద్రి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుట్టాయగూడెం, జిల్లా కార్యదర్శిగా టి.వి. రాంబాబు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంగారెడ్డి గూడెం, జిల్లా కోసాధికారిగా కె. రమేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కైకలూరు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు



డా. ఎమ్. రాంబాబు, జిల్లా ప్రెసిడెంట్, ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికలకు వివిధ కళాశాలల అధ్యాపకులు హాజరయ్యారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలూరు యూనిట్ సభ్యులు మరియు ప్రిన్సిపాల్ డా. జి. గిరి ఎన్నికల నిర్వహణకు సహాయ సహకారాలు అందించారు. ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మరియు సంఘ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# డీలర్ల నియామకానికి రాత పరీక్షలు

**నరసాపురం ప్రభాతవార్త :**
నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 20, చౌక ధరల దుకాణములు శాశ్వత డీలర్లను నియమించుటకు స్థానిక వైన్ కళాశాల ఎం సి బ్లాక్ యందు నిర్వహించిన వ్రాత పరీక్షలకు 63 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 56 మంది అభ్యర్థులు వ్రాత పరీక్షకు హాజరై పరీక్ష రాసినట్లు తెలిపారు. 7 మంది పరీక్షకు హాజరు కాలేదు అని ఆర్డీవో దాసిరాజు తెలిపారు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా నర్సాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి దాసిరాజు పేర్కొన్నారు.



# బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు, మద్యం సీసాల స్వాధీనం

**పాలకొల్లు, జనవరి-18, ప్రభాతవార్త:**
పాలకొల్లు మున్సిపాలిటీలో జె ముసలయ్య నాయుడు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆక్వా వ్యాపారి కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు .. 7గురు అరెస్టు

**భీమవరం జనవరి 19 ప్రభాతవార్త :**
భీమవరంలో ఆక్వా వ్యాపారి సత్యనారాయణ (నాని) కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు. సత్యప్రసాద్, సురేష్ బాబు వద్ద తక్కువ వడ్డీకి డబ్బు తీసుకున్న నాని, డబ్బు ఇవ్వకపోవడంతో అనంతపురంలోని కొందరితో నిందితులు కిడ్నాప్ చేయించారు. కిడ్నాప్ చేసిన 12 మందిలో ఏడుగురు అరెస్ట్, ఐదుగురు పరారీలో ఉన్నారని డిఎస్పీ జయసూర్య తెలిపారు. ఆర్థిక వ్యవహారాలే కిడ్నాప్ కు కారణమని పోలీసులు తెలిపారు. వడ్డీతో రూ 10 కోట్ల 70 లక్షలు ఇవ్వాలని సత్యనారాయణను సత్యప్రసాద్, సురేష్ బాబు ఒత్తిడి చేయడంతో ఆస్తులు అమ్మి డబ్బులు ఇస్తాననడంతో సత్యనారాయణను భీమవరం తీసుకొచ్చారు.



## మూఢాచారాలను వ్యతిరేకించిన వేమన ఆరాద్యుడు .: ఎమ్మెల్యే ఆరిమిల్లి



అత్తిలి – జనవరి 19 ( ప్రభాత వార్త ):కులాలకు అతీతంగా మూఢాచారాలను విడనాడి సోదరభావంతో మెలగాలని వేమన ఉద్బోదించారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. అత్తిలి మండలం ఆరవల్లి లో జరిగిన యోగి వేమన శతజయంతి ఉత్సవాలలొ ఎమ్మెల్యే ఆరిమిల్లి పాల్గొన్నారు .వేమన పద్యాలను ముందుతరాలు వారు చదివేలా ప్రోత్సహించాలన్నారు . ఆరవల్లి గ్రామం వెంబడి రోడ్లు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వంద సంవత్సరాలుగా ఉత్సవాలు నివహిస్తున్న నిర్వాహకులను ఆరిమిల్లి అభినందించారు. సినీ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వేమన గొప్పతనమును గుర్తించటం వల్లే వంద సంవత్సరాలుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. నిర్మాత కొవ్వూరి అచ్చిరెడ్డి , రెడ్డి అండ్ రెడ్డి గ్రూప్ చైర్మన్ గొలుగూరి రామకృష్ణారెడ్డి మాట్లడుతూ పిల్లల్లో కార్యదీక్షను పెంపొందించాలన్నారు.మంచిలి – మోగల్లు రోడ్ , ముప్పర్తిపాడు – మాముదూరు రోడ్డు అభివృద్ధి చేయాలని కోరారు.కబడ్డీ పోటీలలో ప్రధమ బహుమతి నీ ఉండి జట్టు , ద్వితీయ బహుమతి ని జంగారెడ్డి గూడెం , తృతీయ బహుమతి ని అనంత పల్లి , 4 , 5 స్థానాలు పి . ఎమ్ . లంక , తణుకు జట్టు పొందాయి . విజేతలకు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ బహుమతులు అందజేశారు.వాలీ బాల్ కొణితివాద జట్టు ప్రధమ బహుమతిని పొందింది . జల్లికాకినాడ జట్టు ద్వితీయ బహుమతిని , ఆరవల్లి జట్టు తృతీయ బహుమతిని పొందారు. ఉత్తమ క్రీడాకారులుగా కోశోర వర్మ , కమల్ నాధ్ , కొసయ్య ఎంపికయ్యారు. . ఆరవల్లి వేమన జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ వెలగల అమ్మిరెడ్డి , సర్పంచ్ వెలగల సుస్మిత , గొలుగూరి శ్రీరామరెడ్డి ,సుదర్శన రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి , వెలగల ప్రసాద రెడ్డి , ఎస్వీఎస్ రెడ్డి , కొవ్వూరి వెంకటటడ్డి , కర్రి శ్రీధర్ రెడ్డి,మోహన రెడ్డి తదితరులు మాట్లాడారు ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు .

# ఘనంగా వేమన జయంతి



అత్తిలి – జనవరి 19 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో వేమన జయంతి ఘనంగా నిర్వహించారు . ఉదయం వేమన విగ్రహానికి నది స్నానం చేయించిన అనంతరం వేమన చిత్రపటాన్ని పల్లకిలో ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. మేళ తాళాలు , బ్యాండు వాయిద్యాలతో ఘనంగా పల్లకి ఉత్సవం జరిగింది. గ్రామం లో అన్నదానం నిర్వహించారు. గ్రామ సింహాలు ఐన కుక్కలకు కావిళ్ళలో భోజనం తీసుకువెళ్లి గ్రామ కూడలిలో వడ్డించారు . వేమన ఉత్సవాలు సందర్భంగా గ్రామంలో తీర్థం ను నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వెలగల అమ్మిరెడ్డి , కార్యదర్శి కర్రి శ్రీనివాసరెడ్డి సత్తి వెంకట శ్రీనివాసరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి .

## రేలంగి టీడీపీ అధ్యక్షుడు మృతికి ఎమ్మెల్యే సంతాపం



అత్తిలి – జనవరి 19 ( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం రేలంగి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మా నే భాస్కరరావు మృతి పట్ల తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధా కృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి తనకు దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. . రేలంగి గ్రామంలో పార్టీ పటిష్టత కోసం భాస్కరరావు ఎనలేని కృషి చేశార ని అన్నారు. భాస్కరరావు కుటుంబ సభ్యులకు తన సంతా పా న్ని తెలిపారు. ఎమ్మెల్యే రాధా కృష్ణ రేలంగి లో భాస్కరరావు గృహానికి వెళ్లి మృత దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## డా. బి సరస్వతి కు సావిత్రిబాయి పూలే
### జాతీయ ప్రతిభ అవార్డు అవిద్య,



లింగపాలెం జనవరి 19 ప్రభాతవార్త.... మూఢనమ్మకాలు, చేతబడులు, ఆడపిల్లలకు చదివే నేరం అని భావించే లంబాడి సమాజంలో మారుమూల రేపూడి తండాలో భరోత్ .పిక్లా నాయక్, తిరుపతమ్మ దంపతులకు ఐదుగురు సంతానంలో మొదటి సంతానంగా డా.భరోత్ సరస్వతి జన్మించారు. తన మాతృభాష లంబాడీ భాష అవ్వడం, తెలుగు భాష అంటూ రానీ ఆ మారుమూల లంబాడి తండాలలో తన బాల్యంలోనే తెలుగు భాషని ఐదు సంవత్సరాలు నేర్చుకొని ప్రాథమిక విద్య, ప్రాథమికోన్నత విద్య, ఇంటర్ కళాశాల విద్య వరకు చదువు కొనసాగించారు. తరువాత చదివించే స్తోమత లేక తల్లిదండ్రులు ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రేచర్ల గ్రామవాసి భూక్యసోములు కు ఇచ్చి వివాహం జరిపించారు. భర్త భూక్యాసోములు ప్రోత్సాహంతో 2000 సంవత్సరంలో %ూ+ు% ఉపాధ్యాయురాలుగా ఎంపికై విధులు నిర్వహించుకుంటూనే ఉన్నత విద్యను కొనసాగించి 2009 వ సంవత్సరంలో స్కూల్ అసిస్టెంట్ తెలుగుగా పదోన్నతి పొందారు. ఆమె బోధించే తెలుగు సబ్జెక్టులో ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు 100% విజయ శాతం రావడం అనేది ఆమె పట్టుదల, విద్యా విధానం మీద నిబద్ధత ప్రతిబింబిస్తుంది. .విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రేరణ కలిగించేటట్టు అడుగడుగునా ప్రోత్సహించేవారు.లంబాడి జాతిలో పుట్టినందుకు ఈ జాతి ఉన్నతిని నిలబెట్టాలని ఆలోచనతో కృష్ణాజిల్లా లంబాడీల సాంస్కృతిక జీవన విధానం అనే అంశంపై పరిశోధన చేసి నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందడం జరిగింది. 2018 లో డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలుగా ఎంపిక అవడం జరిగింది. వారు పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల లో, సమావేశాలలో సుమారు 35 కి పైగా పరిశోధన పత్రాలను సమర్పించి గౌరవం పొందారు. ఎంతోమంది గురువుల స్ఫూర్తితో అంచెలంచెలుగా ఎదగడం వారి కృషి ఫలితం. ఈ విధంగా నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పౌరులు

# భద్రతపై ప్రచారం ముమ్మరం



భీమవరం జనవరి 19 ప్రభాతవార్త :ముప్పైఆరవ వ జాతీయ భద్రత మాసోత్సవం సందర్భంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని పశ్చిమ గోదావరిజిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ రవాణా తనిఖీ అధికారులు అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం లో భాగంగా ఆదివారం భీమవరంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని రవాణా శాఖ అధికారులు చేపట్టారు . ఈ కార్యక్రమంలో భీమవరం రవాణా కార్యాలయానికి చెందిన పలువురు రవాణా తనిఖీ అధికారులు పాల్గొని వాహనదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. నాలుగు చక్రాల వాహన డ్రైవరు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని వాహనాలకు ఇన్సూరెన్స్ పొల్యూషన్ రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని కూడా వారు సూచించారు. వాహనాలు నడిపే సమయాలలో సెల్ఫోన్ మాట్లాడి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండా లని వారు సూచించారు. మరియు హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారితో వారి అనుభవాన్ని కూడా అందరికీ తెలియజేశారు. రవాణా తనిఖీ అధికారులు కే. ప్రసాద్, ఎం రవికుమార్, ఎన్ ఎల్ ఎస్ లక్ష్మి, ఏ ఎస్ పి తేజ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అత్తిలి లయన్స్ క్లబ్ కు అవార్డులు



అత్తిలి – జనవరి 19 ( ప్రభాత వార్త ): నరసాపురం లో జరిగిన లయన్స్ రీజనల్ మీట్ లో అత్తిలి లయన్స్ క్లబ్ కు పలు అవార్డులు వచ్చినట్లు క్యాలెండరు అఫ్ ఈవెంట్స్ జిల్లా చైర్మన్ యాతం రాంబాబు తెలిపారు. సభ్యత్వం , కాంట్రిబ్యూషన్ , గ్లోబల్ కాజ్ హంగర్ అవార్డు లు పొందినట్లు తెలిపారు. 3 వ ఉత్తమ కార్యదర్శి గా సీతాల వెంకట నారాయణ , మొదటి ఉత్తమ కోశాధికారిగా బండి గంగాధర్ , ఉత్తమ ప్రశంసా అవార్డు అధ్యక్షుడు సింగులూరి చంద్రశేఖర్ ఎంపికైనట్లు తెలిపారు. ప్రాంతీయ అవుట్ స్టాండర్డ్ లయన్స్ సభ్యునిగా యాతం రాంబాబు ఎంపికయ్యారు. .

# జిల్లా కోర్టులకు మీడియేషన్ సెంటర్స్



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి న్యాయస్థానతో మీడియేషన్ సెంటర్స్ (మధ్యవర్తిత్వ కేంద్రాలు) నెలకొల్పాలన్న సూచనల మేరకు ప్రతిన్యాయస్థానంలో ఒక జడ్జి, ఒక న్యాయవాదితో మీడియేషన్ సెంటర్స్ మార్చి నెల నుండి ప్రారంభిస్తూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 13 న్యాయస్థానాలకు కోర్టుకు ఒక న్యాయవాదిని జిల్లా జడ్జి నియామకం చేయడం జరిగింది. దానిలో భాగంగా జంగారెడ్డిగూడెం న్యాయస్థానం నుండి జిల్లా జడ్జి సీనియర్ న్యాయవాది అచ్యుత శ్రీనివాసరావును నియమించడం జరిగింది. ఈ నెల 27వ తారీఖు నుండి 31వ తేదీ వరకు ఏలూరు జిల్లా కోర్టులో జరిగే ట్రైనింగ్‌కు అచ్యుత శ్రీనివాసరావు హాజరుకానున్నారు. సీనియర్ న్యాయవాది అచ్యుత శ్రీనివాసరావు గతంలో జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. పలువురు న్యాయవాదులు, అభిమానులు శ్రీనివాసరావును అభినందించారు.

# కబాడీ గ్రామీణ క్రీడ అందరి హృదయానికి దగ్గరైన ఆట

## - క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వానికి దోహదపడతాయి
## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



బహుమతి ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్ నాగరాణి. జిల్లా ఎస్పీ అస్మి.. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు.. ఆర్డీవో దాసిరాజు



నరసాపురం ప్రభాత వార్త : ఆదివారం నరసాపురం రుస్తుంబాదలో శ్రీ గోగులమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్తపల్లి సోదరుల సారధ్యంలో ఐదు రోజులు పాటు జరిగిన జాతీయ స్థాయి స్త్రీ, పురుషుల కబాడీ పోటీలు శనివారం అర్ధరాత్రి ముగిశాయి. ఈ కబాడీ పోటీల ముగింపు కార్యక్రమమునకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్ పి అద్నాన్ నయీం అస్మి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఆహ్లాదముగా క్రీడలను తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయంలో యువత చెడు అలవాట్లకు మరలకుండా గత 35 సంవత్సరములగా శ్రీ గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ, కొత్తపల్లి సోదరులు సారధ్యంలో దేశంలో పలు రాష్ట్రల నుండి క్రీడాకారులను తీసుకువచ్చి సాంప్రదాయ గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ జాతీయస్థాయి స్త్రీ, పురుషుల కబాడీ పోటీలు నిర్వహించడం గర్వకారణం అన్నారు. కబాడీ గ్రామీణ క్రీడ గా అందరికీ హృదయానికి దగ్గరైన ఆట అన్నారు. చిన్నతనంలో ఎంతో ఇష్టముగా ఆడేవారుమని చెప్పారు. క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక ధృఢత్వం పెరుగుతుందని అన్నారు. నరసాపురంలో కబాడీ కొరకు ఇంత గొప్ప స్టేడియం ఉండడం గొప్ప విషయమని అన్నారు. అమ్మాయిలు, అబ్బాయిలు కూర్చుని చక్కగా క్రీడలను వీక్షించడం చాలా సంతోషం అనిపించిందన్నారు. నేనైతే చాలా బాగా ఎంజాయ్ చేశాను అన్నారు. క్రీడలను ఆడటం చాలా ముఖ్యం గెలుపొందామ, ఓడామా అనేది పక్కన పెడితే ధైర్యముగా క్రీడకు సన్నిద్ధమై ముందుకు వచ్చి వేలమంది ముందు ఆడటం గొప్ప విషయమని అన్నారు. జీవితంలో గెలుపుకు క్రీడలు దోహదపడతాయన్నారు. పిల్లలను చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం ద్వారా యువత మెరుగైన అవకాశాలని అందిపుచ్చుకోవచ్చు అన్నారు. గ్రామీణ క్రీడలు అంతరించిపోకుండా ఇటువంటి కమిటీలు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. యువతకు క్రీడలపై మక్కువ పెంచడం ద్వారా చెడు వ్యసనాలకు దూరం చేయవచ్చు అన్నారు. తద్వారా మానసిక ఉల్లాసం పెంపొందించడంతోపాటు, హింసా ప్రవృత్తికి అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. మాజీ మంత్రి మరియు రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాల నుండి అనేకమంది ఇక్కడకు వస్తూ ఉంటారు వారందరికీ ఆహ్లాదకరంగా ఉండేందుకు శ్రీ గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న కబాడీ పోటీలు ఆనందాన్ని కలిగిస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు అని అన్నారు. అనంతరం స్త్రీ, పురుషుల జాతీయస్థాయి కబాడీ పోటీల్లో గెలుపొందిన పురుషుల విభాగంలో మహారాష్ట్ర ప్రధమ స్థానం, కొలకత్తా ద్వితీయ స్థానం, సి ఆర్ పి ఎఫ్ ఢిల్లీ తృతీయ స్థానం, కోలకత్తా పోలీస్ నాలుగో స్థానం గెలిచాయి, మహిళా విభాగంలో సి ఆర్ పి ఎఫ్ ఢిల్లీ మొదటి స్థానం, రాజస్థాన్ రెండో స్థానం, కోలకత్తా కేరళ జట్లు మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. విజేతలుగా నిలిచిన ఆయా జట్లకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్ పి అద్నాన్ నయీం అస్మి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర మాజీ మంత్రి మరియు రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ దా .డి శ్రీ వేద, తాహసిల్దార్ టి.రాజరాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగ రాయుడు, శ్రీ గోగులమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## రేవ్ పార్టీ కాదు లిక్కర్ పార్టీయే

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక తోటలో శనివారం అర్ధరాత్రి పోలీసులకు రేవ్ పార్టీ జరుగుతుందన్న సమాచారంపై పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లక్కవరం ఎస్ఐ శశాంక్ పోలీసు సిబ్బందితో వెళ్లి ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో పోలీసులు అక్కడ డాన్స్ పార్టీ, లిక్కర పార్టీ జరుగుతున్నట్లుగా గమనించారు. ఈ దాడిలో ఐదు కార్లును, మూడు మోటారు సైకిళ్లను 23 బీరుసీసాలు, ఆరుగురు వ్యక్తులను పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఇదే విషయాన్ని జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్రను ప్రభాతవార్త ప్రతినిధి సమాచారం కోరగా ఆయన మాట్లాడుతూ రేవ్ పార్టీ జరగలేదని స్పష్టం చేశారు. లక్కవరం పోలీసులకు అందిన ముందస్తు సమాచారం మేరకు దాడులు నిర్వర్తించారని తెలిపారు. ఇదిలా ఉండగా లక్కవరం స్థానికులు కొందరు తోటలో రేవ్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారని , కొందలు పెద్దలతో కేసును చిన్న కేసుగా చూపించారని ఆరోపిస్తున్నారు. పోలీసులు దాడిలో మహిళలు దొరకకపోవడం విశేషం. ఇదే విషయాన్ని ఈ ప్రాంత నాయకులు కొందరు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్ళినట్లు సమాచారం.

## 400 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు ,ఏలూరు జిల్లా వారి సంయుక్త ఆదేశాల మేరకు రైడ్‌లో భాగంగా జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల దేవులపల్లి గ్రామ శివార్లో సారాయి తయారీకి సిద్ధంగా వున్న 400 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు సర్కిల్ ఎస్ఐ కె శ్రీనుబాబు తెలియజేశారు.

## మంత్రి నిమ్మల చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పోడూరు(పాలకొల్లు ), జనవరి-18, ప్రభాతవార్త: ఆలిండియా వీవర్స్ పెడరేషన్ రాష్ట్ర శాఖ నూతన సంవత్సర-2025 క్యాలెండర్ ను ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వట్టం గణేష్, ట్రెజరర్ అల్లాడ కుమారస్వామి, జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ మానెం బసవరాజు, పాలకొల్లు వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ కార్యదర్శి నీలంశెట్టి సత్యప్రసాద్, నరసాపురం సంఘం కార్యదర్శి అల్లంక నాగేశ్వరరావు, యర్రా శివాజీ, బాసిన గుణేశ్వరరావు, శీరం ఆనందకృష్ణ, మానెం ధనంజయ శ్రీనివాసరావు, కామిశెట్టి వెంకట చలపతిరావు, నూలి చిన్ని, వేమవరం నాగరాజు, నీలం శెట్టి శ్రీనివాసరావు, నిల్లా భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభం



పోడూరు(ఆచంట ), జనవరి-19, ప్రభాతవార్త: మండల కేంద్రం ఆచంటలో రేపు నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమలరావు, మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ చేతుల మీదుగా ఈ ప్రారంభోత్సవం జరుగునని ఎమ్మెల్యే పితాని క్యాంపు కార్యాలయం ఆదివారం తెలిపింది.

### అంగన్వాడీ పిల్లలు నమోదుకు మొబైల్ ఆధార్ కేంద్రాలు వినియోగించు కోవాలి :కలెక్టర్



భీమవరం జనవరి 19 ప్రభాతవార్త :జిల్లాలోని అంగన్వాడి పిల్లల నమోదుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రములలో నమోదు కాబడిన 0 – 6 సంవత్సరముల పిల్లలకు కొత్త ఆధార్ కార్డు నమోదు చేయుటకు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనవరి 21 నుండి జనవరి 24 వరకు మరియు జనవరి 27 నుండి జనవరి 30 వరకు అంగన్వాడి కేంద్రములలో 0– 6 సంవత్సరముల పిల్లల కొరకు క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని మొత్తం 90 ఆధార్ కేంద్రాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసి జిల్లాలోని ఆధార్ కార్డు లేని పిల్లలు ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రములలో షెడ్యూల్ ప్రకారం ఆధార్ క్యాంపులు నిర్వహించాలన్నారు. అంగన్వాడి వర్కర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలు అంగన్వాడి కేంద్రములోని పిల్లల తల్లితండ్రులకు తెలియజేసి అవసరమైన ధృవ పత్రాలతో ప్రత్యేక ఆధార్ క్యాంపులో కొత్త ఆధార్ కార్డులకు నమోదు చేసుకోనేలా ప్రోత్సహించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు ఆధార్ కార్డులు లేని పిల్లలందరికీ నూరు శాతం కొత్త ఆధార్ కార్డుల నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## మావుళ్ళమ్మను దర్శించుకున్న ఎం. ఎల్. సి. గోపీమూర్తి



భీమవరం జనవరి 19 ప్రభాతావార్త :శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని తూర్పు, పశ్చిమ జిల్లాల టీచర్స్ ఎం ఎల్ సి బి. గోపి మూర్తి ఆదివారం కుటుంబ సామెతంగా దర్శించుకున్నారు. వీరికి ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదాలు అందచేసారు.

## మార్చి 29,30 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్స్



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల పరిధిలో మార్చి 29, 30 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్‌లను జంగారెడ్డిగూడెం శ్రీ కాసర నరిసిరెడ్డి కల్చరల్ అండ్ ఛారిటబులల ట్రస్ట్ ఆధ్వర్యంలో 17వ వార్షికోత్సవ ఉగాది వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్నట్లు ట్రస్టు కార్యదర్శి తిప్పాభట్ల వేంకట రామకృష్ణ తెలిపారు. ఆదివారం వార్షికోత్సవ ఉగాది వేడుకలు ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ రెండు నియోజకవర్గాల్లో కొన్ని వాలీబాల్ జట్లను ఆహ్వానించి పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. మొదటి బహుమతిగా రూ. 10 వేలు, జ్ఞాపిక, రెండవ బహుమతిగా రూ. 7వేలు, జ్ఞాపిక, మూడవ బహుమతిగా రూ. 2వేలు జ్ఞాపికలను గెలుపొందిన వారికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ రెండు రోజులు సాయంకాలం ఆరు గంటలకు నృత్యములు, నాటికలు, క్విజ్ పోటీలు, పద్య పఠన పోటీలు నిర్వహిస్తున్నామని టి.వి. రామకృష్ణ తెలిపారు. ఈ ఆహ్వాన పత్రికల విడుదల కార్యక్రమంలో దేవళ్ళ పాపారావు, కాసర నరిసిరెడ్డి, మల్లవరపు సత్యనారాయణ, ఎ. రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా గో బ్యాక్ అంటూ ఏలూరులో వామపక్షాల నిరసన





ఏలూరుటౌన్,జనవరి 19, ప్రభాత వార్త :పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా విజయవాడ పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్షాల పార్టీల రాష్ట్ర పిలుపు మేరకు ఆదివారం ఏలూరులోని సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో అమిత్ షా గో బ్యాక్ అంటూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి బద్దా వెంకట్రావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంబూరు శ్రీమన్నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని, లేకుంటే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితంగా, అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. దేశానికి మనువాద, మతోన్మాద భావజాలం ప్రమాదకరంగా మారిందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో దళిత, గిరిజన, మహిళలపైన, మైనార్టీల పైన దుర్మార్గమైన దాడులు, అవమానాలు జరుగుతున్నా ఏమాత్రం మాట్లాడని ప్రధాని మోడీ అంబేద్కర్ ను అవమానపరిచినా అమిత్ షాను వెనుకేసుకురావడం దుర్మార్గమన్నారు. ఈ తరహా ధోరణులు పెత్తందారీ పోకడలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా లభించిన కేంద్ర హోంశాఖ మంత్రి పదవికి అమిత్ షా రాజీనామా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్ర మంత్రి పదవి నుండి అమిత్ షాను తొలగించాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. దేశ లౌకిక తత్వాన్ని, మతసామరస్యాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించుకునేందుకు పోరాటమే మార్గమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టం హామీలు అమలు చేయని కేంద్ర హోం మంత్రి రాష్ట్రంలో పర్యటించే నైతిక అర్హత లేదన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన వారికి రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఎర్ర తివాచీలు పరచడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి. రామకృష్ణ,సీపీఎం నాయకులు పిచ్చుక ఆదిశేషు, ఎ.శ్యామలారాణి,ఎం. రామాంజనేయులు, ఎస్.సత్యనారాయణ, ఏసుబాబు,మీసాల సత్యనారాయణ, సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ నాయకులు ఈమని మల్లిక,కాకి నాని, మహర్షి, జి.రాంబాబు, నాగేశ్వరరావు, అప్పారావు, త్రినాధ్, రవణ, అన్నవరం,విష్ణు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన ప్రతాప్

**ఆగిరిపల్లి జనవరి 19 ప్రభాతవార్త :**

నూజివీడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఆగిరిపల్లి మండలం నూగొండపల్లి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల శ్రీనివాసరావు తల్లి మాణిక్యమ్మ , శోభనాపురం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కన బోయిన సాంబశివరావు తల్లి రావులమ్మ ఇటీవలి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు ను పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ బాధితులకు ఎల్లప్పుడు వైయస్సార్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

సోమవారం 20 - జనవరి - 2025



# ప్రశాంతంగా ముగిసిన రేషన్ డీలర్ల పరీక్ష

**: రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, జెసి రాహుల్ మీనా పరీక్షా కేంద్రాలు తనిఖీ**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 19 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులకు సంబంధించి ఆదివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 21 మండలాల్లో 146 రేషన్ షాపుల ఖాళీలకు గాను 709 మందికి కాకినాడ, పెద్దాపురం డివిజన్లో ఏర్పాటుచేసిన మూడు పరీక్ష కేంద్రాల్లో 654 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. కాకినాడ డివిజన్ కు సంబంధించి10 మండలాల్లో ఉన్న 96 ఖాళీలకు 584 అభ్యర్థులకు కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీఆర్ జూనియర్ కళాశాలలో పరీక్ష నిర్వహించగా 535 మంది పరీక్షకు హాజరైయారు. ఈ రేషన్ డీలర్ల పరీక్షను రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు పరిశీలించారు. అదేవిధంగా పెద్దాపురం డివిజన్ లోని 11 మండలాల్లో 50 రేషన్ డీలర్ల ఖాళీలకు 125 మందికి పెద్దాపురం ఎంఆర్ డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించగా 119 మంది పరీక్షకు హాజరైయారు. ఈ పరీక్షా కేంద్రాన్ని ఆర్డీవో కె.శ్రీరమణి తనిఖీ చేసి అభ్యర్థుల హాజరు వివరాలు పరిశీలించారు.

# ఆర్థిక సహాయం పంపిణీ చేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, జనవరి 19 ( ప్రభాతవార్త )**

మనం సంతోషంలో ఉన్నప్పుడు అందరూ వస్తారు. అదే కష్టంలో ఉంటే ఐనవారురారు. ఇది జగమెరిగిన సత్యం కానీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాత్రం ఎవరికి కష్టమొచ్చినా బాధ వచ్చిన మీకు నేనున్నా అంటూ ఆపన్న హస్తం అందిస్తూ ఆర్థిక సహాయం చేస్తున్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ ఓదార్పు, పరామర్శలు చేస్తూ తన మానవత్వం చాటుకుంటున్నారు.తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన రామచంద్రపురం నియోజవర్గం ప్రజల రుణం తీర్చుకునే దిశగా నిత్యం తపన పడుతున్నారు. మంత్రి సుభాష్ దాతృత్వం ,ఔదార్యం,దయాగుణం కోసం ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గత 20 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనకు తోచిన సహాయం అందిస్తూనే ఉన్నారు.నియోజవర్గం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగితున్నారు.ఈ క్రమంలోనే ఆదివారం వెల్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన యార్లగడ్డ శ్రీను కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించి,ఆ కుటుంబాన్ని ఓదార్చి,ధైర్యం చెప్పారు.అదే గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన కోనపరెడ్డి వరలక్ష్మి,తుమ్మలపల్లి మంగలక్ష్మి కుటుంబాలను మంత్రి సుభాష్,జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్,కూటమి నాయకులతో కలిసి పరామర్శించారు.తన దైనందిన బిజీ కార్యక్రమాలు ఉన్నప్పటికీ తన సేవా కార్యక్రమాలు విస్తృతం చేయడాన్ని పలువురు కొనియాడారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు రూ.378 లక్షలు మంజూరు : జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 19 ( ప్రభాతవార్త ) :**

తూర్పు గోదావరి జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ వసతి గృహాల మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.378.05 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న 24 సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యం, మౌలిక సదుపాయాలు కల్పించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నిధులతో పైకప్పు మరమ్మతులు, ఫ్లోరింగ్ మరమ్మతులు, త్రాగునీరు, మరుగు దొడ్లు, కరెంటు పనులు, తలుపులు, కిటికీలకు దోమలు నివారణకు మెష్ లు, బాలికల వసతి గృహాములకు ప్రహారి గోడ నిర్మణాము పనులు,తక్షణ అవసర మరమ్మతులు చేపట్టనున్నట్లు కలక్టర్ తెలియ చేశారు. గోపాలపురం నియోజక వర్గ పరిధిలోని 10 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాములకు రూ.144.84 లక్షలు , రాజమహేంద్రవరం సిటీ నియోజక వర్గ పరిధిలోని 6 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాములు రూ.70.01 లక్షలు , రాజమహేంద్రవరం రూరల్



నియోజక వర్గ పరిధిలోని 2 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహములు లకు రూ.32.51 లక్షలు , జగ్గంపేట నియోజక వర్గ పరిధిలోని గోకవరం మండలం లోని 1 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహము నకు రూ.17.05 లక్షలు , రాజానగరం నియోజక వర్గ పరిధిలోని 1 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహము రూ.11.05 లు, పెద్దాపురం నియోజక వర్గ పరిధిలోని రంగంపేటలోని 1 సంక్షేమ వసతి గృహము రూ.11.29 లక్షలు, కోవ్వూరు నియోజక వర్గ పరిధిలోని 2 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహములకు రూ.52.53 లక్షలు , నిడదవోలు నియోజక వర్గ పరిధిలోని 3 ప్రభుత్వ వసతి గృహములకు రూ.38.32 లక్షలు. వసతి గృహాము పనులు పర్యవేక్షించుటకు ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ , ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖలకు పై పనులు నిర్వహణ బాధ్యత ను అప్పగించడం జరిగిందన్నారు. పై పనులను 2025 మార్చి మొదటి వారం లోగా పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యం నిర్దేశించినట్లు కలక్టర్ తెలిపారు. రాజనగరం పిజిఆర్ఎస్ కు కలెక్టర్ హాజరు. నేడు రాజానగరం మండలంలో జరిగే పి జి ఆర్ ఎస్ కు జిల్లా కలెక్టర్ ప్రశాంతి హాజరు కానునట్లు ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో భాగంగా రాజానగరం ఎండిఓ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్లో హాజరై అర్జీలు స్వీకరించాలన్నారు. డివిజన్, మండల స్థాయి అధికారులు ఆయా ప్రధాన కేంద్రం నుంచి అర్జీలను స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు.

# రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనేందుకు నాగబాబు బృందానికి మూడోసారి అవకాశం

**అంబాజీపేట , జనవరి 19 ( ప్రభాతవార్త ) :**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న ఢిల్లీలోని కర్తవ్యపద్ లో జరిగే వేడుకలలో ఆంధ్రప్రదేశ్ శకటం వద్ద ప్రదర్శన ఇచ్చేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామలకు చెందిన పసుపులేటి నాగబాబు బృందానికి మూడోసారి అవకాశం లభించింది. నాగబాబు బృందం ఆధ్వర్యంలోని 16 మంది సభ్యులు ఈ నెల 12 న ఢిల్లీ చేరుకొని రిహార్సల్స్ మొదలు పెట్టారు.26న ఆంధ్రప్రదేశ్ తరపున ఏటి కొప్పాక బొమ్మల శకటాన్ని ప్రదర్శించనున్నారు. ఈ శకటం ముందు వివిధ రకాల నృత్యాలు చేసేందుకు 16 మంది కళాకారులను ఎంపిక చేశామని నాగబాబు తెలిపారు.



తమ బృందానికి వరుసగా మూడవసారి ఆంధ్రప్రదేశ్ శకటం వద్ద ప్రదర్శన ఇచ్చే అవకాశం వచ్చినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఐ అండ్ పి ఆర్ జేడీ కిరణ్ కుమార్ కు నాగబాబు బృందం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# విశాఖ ఉక్కు కర్మాగారానికి భారీగా కేంద్ర ప్రభుత్వం నిధులు

**కేంద్రంతో పవన్ చర్చలు సఫలం : ఎమ్మెల్యే నానాజీ**



**కాకినాడ రూరల్ , జనవరి 19 ( ప్రభాతవార్త ) :**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం తో చర్చలు జరిపి పరిశ్రమకు పూర్వం వైభవం తీసుకువచ్చే దిశగా భారీగా నిధులు తీసుకువచ్చారని గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ అన్నారు. ఒక ప్రకటనలో నానాజీ మీడియాతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఎన్నికల ముందు నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన పోరాటం ఫలితంగా కేంద్రం స్పందించడం పట్ల కార్మిక సంఘాలలో హర్షం వ్యక్తమవుతోంది అన్నారు.విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు చేపట్టిన ఉద్యమానికి పవన్ కళ్యాణ్ తదితర కూటమి నాయకులు సంపూర్ణ మద్దతు పలకడం జరిగిం దన్నారు. పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రెండు దపాలుగా రూ. 1650 కోట్లు నిధులు రివైవల్ ప్యాకేజీ కింద రూ. 11440 కోట్లు మంజూరు చేయడంతో పరిశ్రమకు పూర్వవైభవం వస్తుందన్నారు.

# ప్రభుత్వ కట్టడాలను ధ్వంసం చేస్తున్న పనులు అడ్డుకున్న స్థానికులు

**అంబాజీపేట , జనవరి 19 ( ప్రభాతవార్త ) :**

సాగునీరు సక్రమంగా పారేందుకు,సమీప రహదారులు కృంగిపోకుండా ఏర్పాటు చేసిన రిటైనింగ్ వాల్ ను సమీప కొబ్బరి తోట రైతు ధ్వంసం చేస్తుండగా స్థానికులు ఆదివారం అడ్డుకున్నారు. మండలంలోని మొసలపల్లి శివారు జగ్గన్నతోట ప్రభల తీర్థం జరిగే ప్రదేశంలో ఉన్న పంట కాలువ రిటైనింగ్ వాల్ను పక్కనే ఉన్న కొబ్బరి తోట రైతు ధ్వంసం చేస్తుండగా స్థానికులు అడ్డుకుని నిరసన తెలిపారు. పంట కాలువ నుండి కొబ్బరితోటకు నీరు పెట్టుకునేందుకు ప్రభుత్వం కట్టించిన రిటైనింగ్ వాల్ను స్థానిక రైతు ధ్వంసం చేస్తున్నాడని నీటి పారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న లస్కర్లు పనులను నిలుపుదల



చేశారు. పాదచారులకు అనుకూలంగా ఉండే రిటైనింగ్ వాల్ను ధ్వంసం చేయడంతో పాటు రిటైనింగ్ వాల్ కు ఆనుకుని ఇనుప కంచె వేయడంతో అవి తగిలి గాయాలపాలవుతున్నామని, నడిచేందుకు వీలు లేకుండా ఉందని స్థానికులు వాపోయారు .ప్రభుత్వం నిర్మించిన రిటైనింగ్ వాల్ను దౌర్జన్యంగా ధ్వంసం చేసే వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు నూకపెయ్యి సత్యనారాయణ, నూకపెయ్యి బానుప్రకాష్, నూకపెయ్యి లోవరాజు, బూరా రాజ్ కుమార్, నూకపెయ్యి సురేష్ లతో పాటు పలువురు డిమాండ్ చేశారు. రిటైనింగ్ వాల్ కు ఆనుకుని ఉన్న ఇనుప కంచెను తొలగించాలని డిమాండ్ చేశారు. రిటైనింగ్ వాల్ను ధ్వంసంచేసిన ప్రాంతాన్ని మూసివేసేందుకు చర్యలు తీసుకున్నామని ఇరిగేషన్ లస్కర్లు తెలిపారు.

# ప్రపంచానికి నాగరికత నేర్పిన పుణ్యభూమి మన భారతదేశం



**ప్రత్తిపాడు , జనవరి 19 ( ప్రభాతవార్త ) :**

జనవరి 26 తేదీ గణతంత్ర దినోత్సవ వేడుకలును దృష్టిలో ఉంచుకుని జనవరి 12 వ తేదీ స్వామి వివేకానంద జయంతి నుండి జనవరి 26 తేదీ గణతంత్ర దినోత్సవం వరుకు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత మాత పూజలు నిర్వహిస్తున్నామని సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర సహా సంయోజుకులు తులసి సూర్య ప్రకాశ్ పేర్కొన్నారు. ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో జరిగిన భారత మాత పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచానికి నాగరికత నేర్పిన పుణ్య భూమి మన భారత దేశం అని,గొప్ప సంస్కృతి సాంప్రదాయాలు ఉన్న మన దేశాన్ని ధర్మాన్ని అనుసరించడం ప్రతి భారతీయుడ కర్తవ్యం అని తెలిపారు. పూజ అనంతరం జైజై మాత భారత మాత నినాదాలుతో గ్రామంలో శోభా యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో గోదావరి జోన్ ధర్మ ప్రచారక్ తోట జగన్నాథం, జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు, జిల్లా సహా కన్వీనర్ కంబాల నారాయణరావు,పరియోజన ప్రముఖు కొప్పన కోటేశ్వరరావు, ఖండ, మండల కన్వీనర్లు తోలేటి విష్ణువు,తోలేటి రామకృష్ణ, మండల మహిళా కన్వీనర్ మారి శెట్టిమంగాదేవి, గ్రామ కన్వీనర్ గ్రంది వీర బాబు ఖండ ధర్మ ప్రచారక్ బుడంక్కాయల పేరాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రావులపాలెం, జనవరి 19 ( ప్రభాతవార్త) :**

రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2005 - 2008 మధ్య బిఏ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనంలో సుమారు 65 మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ప్రిన్సిపాల్ షేక్ విజయ్ కుమార్, అధ్యాపకులు బి. రేణుక నిర్మల, జి.సుజ్ఞాని, డాక్టర్ ప్రభాకర్, సౌజన్య, బి.పి.ఎన్.రెడ్డి, రమేష్ బాబు, ఎస్.అరుణ్ కుమార్ తదితరులను ఘనంగా సత్కరించారు. అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి స్థాయిలో స్థిరపడాలని, దేశ అభివృద్ధికి కృషి చేస్తూనే



తమ వంతుగా సమాజానికి సేవ చేయాలని ఆదర్శమైన వ్యక్తులుగా నిలవాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, చెప్పారు. పూర్వ విద్యార్థులు చైతన్య, శ్రీనివాస్, వెంకట్రావు, గుప్తా, కుమార్, లోవరాజు, కళ్యాణి, సుధ, నిర్మల తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# గుడ్డులో ఆరోగ్యకరమైన పోషకాలు

**కాకినాడ రూరల్ , జనవరి 19 ( ప్రభాతవార్త ) :**

ప్రతిరోజు మనం తీసుకునే ఆహారం తోపాటు కోడిగుడ్డు తీసుకోవడం వలన శరీరానికి కావలసిన ఆరోగ్య కరమైన పోషకాలు అందుతాయని విశ్రాంతి ఉపాధ్యాయుడు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రోగులకు గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విటమిన్ ఏ, ఫోలేట్, విటమిన్ బి12, భాస్వరం, విటమిన్ డి, కాల్షియం



,జింక్ తదితర పోషకాలు గుడ్డు ద్వారా లభిస్తాయి అని అన్నారు. గుడ్డులో అనేక పోషకాలు నిండి చక్కని ఆహారమని వెంకటేశ్వర రావు తెలిపారు . ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఓం నమశ్శివాయ, ప్రసాద్ నాయుడు, బుద్ధరాజు సత్య నారాయణ రాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పశువైద్య శిబిరాలు

**సీతానగరం , జనవరి 19 ( ప్రభాతవార్త )**

మండలవ్యాప్తంగా నేటి నుంచి పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఎ ఫణీంద్ర తెలిపారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పదకం సౌజన్యంతో ప్రభుత్వం, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ శిబిరాల ద్వారా పశు వైద్య చికిత్సలు,నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరిక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన వంటి సేవలు అందిస్తామన్నారు. పాడి రైతులంతా ఈ ఉచిత పశుఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 20న సీతానగరం చిన్న కొండెపూడి, 21న పురుషోత్తపట్నం వంగలపూడి, 22న బొబ్బిలంక, ములకలంక, 23న సింగవరం, 24న ముగ్గళ్ళ, ఇనుగంటి వారి పేట, 25న కాటవరం, 27న రఘుదేవపురం, 28న ఉండేశ్వరపురం, మిర్తిపాడు, 29న కూనవరం, 30న నాగంపల్లి గ్రామాల్లో నిర్వహించే పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఫణీంద్ర తెలిపారు.

# ప్రమాదవశాత్తూ వ్యక్తి మృతి

**సీతానగరం , జనవరి 19 ( ప్రభాతవార్త ) :**

మండలంలో ఉండేశ్వరపురానికి చెందిన చండిక వెంకటేష్ (35) ప్రమాదవసాత్తూ మృతి చెందాడు. ఉదయం బహిర్భూమికి వెళ్లిన అనంతరం చెరువులో పడి మృతిచెందినట్లు అనుమానిస్తున్నారు. మృతునికి అనారోగ్య లక్షణాలు ఉన్నాయని సమాచారం. చండిక హరికృష్ణ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి



దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# లోవ లో శుద్ధ జలం ప్రారంభం



**తుని ( రౌతులపూడి ) , జనవరి 19 ( ప్రభాతవార్త ) :**

లోవ లో వేంచేసియున్న శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం శుద్ధి చేయబడి డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. దీనిని ఆదివారం ప్రారంభించి తాండవషుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ సుర్ల లోవరాజు కు శుద్ధ జలాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ విశ్వనాథరాజు అందజేశారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న పనులను ఈవో పరిశీలించి అభినందనలు తెలిపారు.

అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆలయానికి వివిధ వనరుల ద్వారా రూ 5,87,015లు ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సహాయ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి : ఈవో సుబ్బారావు



## భీష్మ ఏకాదశి ఏర్పాట్లపై సమీక్ష

**అన్నవరం / శంఖవరం , జనవరి 19 ( ప్రభాతవార్త ) :** పవిత్ర మాఘమాసం భీష్మ ఏకాదశి నీ పురస్కరించుకొని స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు పేర్కొన్నారు. స్వామివారి ఆవరణలో గల ప్రకాష్ సదన్ సమావేశపు హాల్లో వివిధ విభాగాలు సూపర్డెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బేష్మ ఏకాదశి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి రానున్నారని దీని దృష్ట్యా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు వాహనాలు పార్కింగ్ దర్శనానికి వచ్చే చిన్నపిల్లలకు ఏర్పాట్లు తోపాటు పలు అంశాలపై చర్చించారు.

**సత్యదేవుని దర్శించుకున్న హైకోర్టు జడ్జి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు జడ్జి హెచ్ ఎస్ జె వి కామేశ్వరరావు దర్శించుకున్నారు స్వామి వారి దర్శనానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మరియు ఘన స్వాగతం పలికారు స్వామి వారి దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా ఆలయ ఈవో స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో చైర్మన్ రోహిత్ పి ఆర్ ఓ కృష్ణారావు కొండలరావు వివిధ భాగాలు అధిపతులు పాల్గొన్నారు

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్ మహేష్ కుమార్

**కోనసీమ బ్యూరో , జనవరి 19 ( ప్రభాతవార్త ) :** కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20 సోమవారంనుండి నిర్వహించ నున్న పశు వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక కలెక్టరేట్లో పశు వైద్య శిబిరాల గోడ పత్రిక ను ఆయన ఆవిష్కరిం చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా వ్యాప్తంగా ఈనెల 20వ తేదీనుంచి 31వ తేదీ వరకు గ్రామా ల్లో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం - సౌజ న్యంతో రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించే ఉచిత పశు ఆరోగ్య శిభి రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.పశు సంపదను వృద్ధి చేసుకు నేందుకు, పశువుల ఆరోగ్య పరిరక్షణ మరి యు ఆరోగ్యాన్ని కాపాడు కునేందుకు ఉచితంగా గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా నిర్వహించే శిభి రాలను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఈ పశు ఆరోగ్య శిబిరాలు ద్వారా



పశు విద్య చికి త్సలు, నట్టల నివారణా మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీ య యాజమాన్యం పై అవగాహన వంటి సేవలు అందిస్తారన్నారు. పాడి రైతులు అందరూ ఈ ఉ చిత పశు ఆరోగ్య శిబిరాలను సద్విని యోగం చేసుకుని పశు సంపద అభివృద్ధిలో భాగస్వాములు కావా లన్నారు జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ పశు వైద్యులు, పారా పశు వైద్యులు, సిబ్బం దితో కూడిన బృందాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు. పశుపో షకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్య బృందాలు గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తూ గొర్రెలు, మేకలు, లేగ దూడలకు నట్టల నివారణ మందు ఉచితంగా అందిస్తార న్నారు. పశువులకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు, గర్భకోశవ్యాధు లకు సంబంధించి అవసరమైతే శస్త్ర చికిత్సలకు చర్యలు తీసుకుంటారన్నారు. పోషకులు, రైతులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలు, ఆర్థిక సాయం తదితరాలపై వివరిం చారు.ప్రభుత్వం పశు పోషణకు అధిక ప్రా ధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పత్తి పెంచడం, వ్యాధుల నివారణ, పశు పోషణ ఖర్చు తగ్గించ డానికి అనేక చర్యలు తీసుకుంటోందన్నారు.జిల్లాలో పశు ఆసుపత్రులు, డిస్పెన్స రీలు,గ్రామీణ పశు వైద్య కేంద్రాలు, రైతు సేవ కేంద్రాలు ద్వారా పశు వుల ఆరోగ్యాన్ని పరిర క్షిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ సిబ్బంది వినోద్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

# కొత్తపేట కైలాస భూమి పనులు దాదాపు పూర్తి : ఎమ్మెల్యే బండారు

**కోనసీమ బ్యూరో , జనవరి 19 ( ప్రభాతవార్త ) :** కొత్తపేట కైలాస భూమిని అతి త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.కైలాస భూమిలో జరుగుతున్న చివరి దశ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కైలాస భూమి పనులు దాదాపుగా పూర్తయ్యాయని కొద్ది రోజుల వ్యవధిలోనే దీనిని అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందన్నారు.చనిపోయిన వారి అంత్యక్రియలు చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని గ్రహించి నూతన



ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి ఈ కైలాస భూమి పై ప్రత్యేక దృష్టి సారించా మన్నారు.దాతలు, ప్రభుత్వ నిధులతో పూర్తి స్థాయిలో ఈ కైలాస భూమిని అభివృద్ధి చేస్తున్నట్లు సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంబూరి రెడ్డియ్య, కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి జయలక్ష్మి భాస్కరరావు,ముద్రగడ సుబ్బారావు, పాల్గొన్నారు.

# మండపేట లో ఆధార్ ప్రత్యేక క్యాంప్



**మండపేట , జనవరి 19 ( ప్రభాతవార్త ) :** మండపేట లో ఆధార్ ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. మండపేట పురపాలక సంఘ పరిధిలో 21, నుండి 24బీవ తేదీ వరకు , 27 నుండి 30 వ తేదీన వరకు ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రజలందరూ ఈ ఆధార్ క్యాంపు లో "0-6" వయసు వారికి బాల అధార్ "6" సంవత్సరాల వయసు దాటిన వారికి తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ సర్వీసులను సద్వినియోగం చేసుకావాలని కోరారు. 21,22 తేదీలో న్యూ కాలని శ్రీ ప్రకాశం మున్సిపల్ స్కూల్ అంగన్వాడీ సెంటర్ లో ఆధార్ ప్రత్యేక క్యాంప్ నిర్వహిస్తామన్నారు. 23,24 తేదీల్లో రావులపేట జనార్ధన మున్సిపల్ స్కూల్ అంగన్వాడీ సెంటర్ లో క్యాంప్ నిర్వహిస్తామ న్నారు. 27,28 తేదీల్లో సత్యశ్రీ రోడ్ ఎస్ ఎస్ వి వి మున్సిపల్ హైస్కూల్ లో నిర్వహిస్తా మన్నారు. 29,30 తేదీల్లో హరిజన పేట బాపూజీ స్కూల్ లో నిర్వహిస్తామన్నారు.

# సంక్రాంతి వెళ్ళింది.. చామంతి వెళ్లలేదు

## లబోదిబోమంటున్న నర్సరీ రైతులు



**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 19 ( ప్రభాతవార్త ) :** సంవత్సరం పాటు ఎదురుచూసిన సంక్రాంతి పండుగ వెళ్ళిపోయింది. కానీ చామంతి మాత్రం వెళ్ళలేదు. సంక్రాంతికి చామంతులకు సంబంధమేంటనే కదా మీ అనుమానం. అక్కడికే వస్తున్నాం..క్రిస్మస్, నూతన సంవత్సరం,సంక్రాంతి సందర్భంగా ఇళ్లు,కార్యాలయాలు అలంకరణకు చామంతి మొక్కలను విరివేగా కొనుగోలు చేస్తుంటారు. దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీల నుంచి ప్రతి ఏటా లక్షలాది మొక్కలు కొనుగోలు చేసి తీసుకెళ్తారు. అందుకనే ఇక్కడ నర్సరీ రైతులు కూడా ఈ సీజన్లో మొక్కలను విరివిగా ఉత్పత్తి చేస్తారు.ఈ ఏడాది ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా అధిక శాతం మొక్కలు వికసించాయి. అలాగే అమ్మకాలు జరిగి తమకు లాభాలు పంట పండుతుందని రైతులు ఆశించారు. కానీ అలా జరగలేదు. మొక్కల ఉత్పత్తి పెరగడంతో పాటు ప్రజల్లో వీటిని కొనాలనే ఆసక్తి తగ్గింది. అందుకనే ఈ ఏడాది అమ్మకాలు దారుణంగా పడిపోయాయి.ప్రస్తుతం ఏ నర్సరీకి వెళ్లినా కళకళలాడుతూ ఈ రంగురంగుల చామంతులు కనువిందు చేస్తున్నాయి. ఇవి సందర్శకులను విశేషంగా ఆకట్టుకుం టున్నాయి. కాని నర్సరీ రైతులకు తీవ్రమైన నష్టాలు తెచ్చి పెడుతున్నాయి. ఎందుకంటే ఇవన్నీ సీజనల్ చామంతులు. కేవలం అలంకరణకు మాత్రమే ఉపయోగపడతాయి. సంక్రాంతి పండుగ వెళ్లిపోతే ఇంటిని అలంకరించు కోవడానికి ఎవరూ మక్కువ చూపరు. అందుకునే వీటిని కొనేవాళ్లు ఉండరు. అలాగని ఇవి నెలలు తరబడి జీవించే మొక్కలు కావు. శీతాకాలం అలా వెళ్ళగానే ఇవి ఎండిపోతాయి. మంచు బిందువులు పడుతున్నంత కాలంలో మాత్రమే ఈ చామంతులు వికసిస్తాయి. సీజన్ వెళ్ళిపోతున్నా మొక్కలు అమ్మకాల జరగక రైతులు లబోదిబోమంటున్నారు. సాధారణంగా ఈ మొక్కలు సైజుని బట్టి ఒక్కొక్క మొక్క 100 నుంచి 150 రూపాయలకు అమ్మకాలు సాగిస్తారు. కాని ఇప్పుడు కొనేవారు లేకపోవడంతో రూ. 50 నుంచి రూ.100 కు తగ్గించి అమ్ముతున్నా నర్సరీల నుంచి ఈ అందాల చామంతులు కదలడం లేదని రైతులు వాపోతున్నారు. ఇంత తక్కువ ధరలలో ఓ పది మొక్కలు తీసుకెళ్ళి మీ ఇంటి వద్ద ఉంచితే కొద్దరోజుల పాటు సంక్రాంతి సందడి కొనసాగుతుందనడంలో సందేహం లేదు.



# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ట్రస్టు ధ్యేయం




## ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ మురళీ రాజు

**ప్రత్తిపాడు , జనవరి 19 ( ప్రభాతవార్త ) :** నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి ఎంతోకొంత ఆర్థిక సహాయం అందజేస్తున్న నేత ముదునూరి మురళి రాజు.ఆపదలో ఉన్నవారిని ఆదు కోవడమే తమ ట్రస్ట్ ధ్యేయమని ఎం ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ ,వైసిపి నియోజక వర్గ నాయకుడు ముదునూరి మురళీ కృష్ణరాజు అన్నారు..మండలంలోని బౌరువాక గ్రామంలో అనారోగ్యానికి గురైన జలుమూరు గంగరాజును పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో నిస్సహాయ స్థితిలో ఉన్న పేదలను ఆదుకుని సహాయక చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ, అప్పారావు,నంద జగ్గారావు,సతీష్,కించి కన్నారావు,కాకర చంటిబాబు,శేసెట్టి కోదండ,కోలా తతబాబు,పోకనాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పశు ఆరోగ్య శిబిరాలు

**రౌతులపూడి, జనవరి 19 ( ప్రభాతవార్త ) :** గ్రామ సచివాలయ పరిధిలో ఈనెల 20 నుండి28 వరకు పశుఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు రౌతులపూడి పశు వైద్యాధికారి ముద్రగడ వీర రాఘవరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు తెలిపారు. ఈ శిబిరాల్లో ఆవులు, గేదెలకు నట్టల నివారణ, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ చేయబడునన్నారు. అదేవిధంగా టీకాలు వేయబడునన్నారు. జబ్బు పడిన పశువులకు చికిత్స చేయబడునన్నారు. ఈ అవకాశాన్ని రైతులు, పశువులు పెంపకం దారులు, కోళ్ల పెంపకం దారులు సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ నెల 20న నామగిరి నరేంద్ర పట్నం, ములగపూడి, 21న ఎస్ అగ్రహారం, రాజవరం, 22న లచ్చిరెడ్డిపాలెం, గంగవరం, 23న గిడజాం, ఏ మల్లవరం, 24న రౌతులపూడి, బలరామపురం, 25న శృంగవరం, గుమ్మరేగుల, 27న పి. చామవరం, ఎస్ పైడిపాల, 28న రాఘవపట్నం, పారుపాక లో శిబిరాలు జరుగుతాయన్నారు. రౌతులపూడి, ములగపూడి క్లస్టర్ ద్వారా ఈ శిబిరాలు నిర్వహించ బడుతున్నాయన్నారు.

# సామర్లకోట మండలం గొంచాల గ్రామంలో భారీ అన్నదానం



**సామర్లకోట , జనవరి 19 ( ప్రభాతవార్త ) :** సామర్లకోట మండలం గొంచాల గ్రామంలో రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయంలోఆదివారం ఉదయం 11 గంటల నుండి భారీ అన్నదానం జరిగింది సుమారుగా రెండువేల మంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు జనవరి 13, 14, 15, 15 తేదీలలో నాలుగు రోజులు పాటు కంకణాలతో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కారణంగా ఆదివారం గ్రామస్తులు, భక్తులు మరియు రాధాకృష్ణ కమిటీ పెద్దల సహాయ సహకారాలతో అన్నదానం ఏర్పాటు చేసారు.



# కలక్టరేట్‌లో యోగి వేమన జయంతి వేడుకలు : జెసి చిన్న రాముడు

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో , జనవరి 19 ( ప్రభాతవార్త ) :** జీవిత సత్యాలను పద్యాల రూపంలో అందించిన మహోన్నత వ్యక్తి యోగి వేమన అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పేర్కొన్నారు. స్థానిక కలక్టరేట్ లో ఆదివారం ఉదయం యోగి వేమన జయంతి వేడుకలు సందర్భంగా యోగి వేమన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెసి ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ, యోగి వేమన జయంతి శుభాకాంక్షలు తెలియ చేశారు. వేమన ఎన్నో భోగ భాగ్యాలు అనుభవించి, అవి ఏవీ జీవిత సత్యాలు కాదని తన రచనలు ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారన్నారు. తన రచనలు ద్వారా గొప్ప తెలుగు తత్వవేత్త మరియు కవిగాను, ఆయన కవితలు తెలుగులో సరళమైన భాష మరియు స్థానిక యాసలను ఉపయోగించడం ద్వారా ప్రతి ఒక్కరికీ దగ్గర అయ్యాయన్నారు. ఉప్పు కర్పూరం ఒక్కలా ఉన్నా రుచులు వేరని ఉప్పకప్పురంభు పద్యం



ద్వారా, మనుషులందు పుణ్య పురుషులు 6వేరయా అంటూ మానవుల్లో స్వభావరీత్యా కలిగిన వ్యత్యాసాన్ని తన రచనలు ద్వారా చాటి చెప్పడం జరిగిందన్నారు. వేమన పద్యాలు తెలియని తెలుగువారు ఉండరనడంలో ఎటువంటి అతీయాశోక్తి లేదన్నారు. ఆయన రచనలు ద్వారా జీవితా సత్యాలను తెలుసుకుని భావితరాలకు అందించే ప్రయత్నం ప్రతి ఒక్కరు చెయ్యాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక, కలక్టరేట్ ఎవో ఎండీ ఆలీ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేమన పద్యాలు నేటి తరానికి ఎంతో ఉపయోగం

**కోనసీమ బ్యూరో ( ఆలమూరు ) , జనవరి 19 ( ప్రభాతవార్త ) :** సమాజంలోని అన్ని సమస్యలను భిన్న కోణాల నుంచి దర్శించి వాటిని తన పద్యాలలో ప్రదర్శించిన వేమన సాహిత్యం నేటి తరానికి ఎంతో ఉపయోగమని మాజీ సర్పంచ్ ద్వారంపూడి నాగేంద్ర సత్య నారాయణ రెడ్డి (దొరబాబు) పేర్కొ న్నారు. ఆలమూరు మండలం జొన్నాడలో వేమన రెడ్డి సంక్షేమ సంఘం అదవర్యంలో వేమన జయంతిని వేమన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థలోని లోటుపాట్లు, సామాజిక వ్యవస్థ మీద వేమన తన కలం ద్వారా దుయ్యబట్టారని అన్నారు. మతం పేరిట సామాన్యులకు జరిగే మోసాలు నిలదీశారని అన్నారు. ప్రజాకవి, గొప్ప మానవతావాది అయిన



వేమన పద్యాలు సమాజానికి మార్గదర్శకాలు వంటివని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నంద్ర నాగమోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాస రెడ్డి, ఎంపిటిసి మారిశెట్టి శ్రీనివాస రావు, మాజీ ఎంపిటిసి తాడి నాగమోహన రెడ్డి, నల్లమిల్లి రామారెడ్డి, తాడి మెహెర్ ఆదిత్య రెడ్డి, మేడపాటి వెంకట కృష్ణ రెడ్డి, సత్తి వెంకట్ రెడ్డి, తాడి సత్య నారాయణ రెడ్డి, తమలంపూడి కృష్ణ రెడ్డి, కర్రి గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంపోస్ట్ మంటలపై స్పందించిన అధికారులు



**మండపేట , జనవరి 19 ( ప్రభాతవార్త ) :** మండపేట సంఘం పుంత రోడ్ లోని పురపాలక సంఘం కంపోస్ట్ యార్డు లో మంటలు విషయం తెలిసిందే. దీంతో మునిసిపల్ అధికారులు ఆఘమేఘాలపై స్పందించారు. మునిసిపల్ డి ఇ శ్రీనివాస్, సానిటరీ ఇన్ స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు లు ఆద్వర్యంలో ఘటన స్థలానికి చేరుకుని మండపేట అగ్నిమాపకదళ అధికారికి ఫిర్యాదు చేశారు.దీంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. డీ ఇ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. మునిసిపల్ సానిటరీ మేస్త్రి లు, సూపర్ వైజర్ లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. తమ ఇబ్బంది పరిష్కారం కావడం తో అక్కడి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## అధికార నంది కుంభాభిషేకం: విగ్రహ ప్రతిష్ఠలు



అధికార నంది విగ్రహానికి అభిషేకం జరుపుతున్న దృశ్యం,

**శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యంలో కుంబాభిషేకాలు,విగ్రహ ప్రతిష్ఠల కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప వద్ద రెండేళ్ళ క్రితం అధికార నంది విగ్రహం ఒరిగిందన్నారు. అయితే దానిని గతంలో తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టామన్నారు.కానీ శాశ్వత మరమ్మత్తులు చేసి నంది విగ్రహాన్ని ప్రతిష్టించామన్నారు. ఈ విగ్రహానికి ఆదివారం అర్చకుల సూచనలతో కుంబాభిషేకం జరుపుటకు నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా హోమాలు,కలశాలు ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన తరువాత పూర్ణాహుతి జరిపారు. కార్యక్రమాలను 16కాళ్ళ మండపం లో కార్యక్ర మాలను ఏర్పాటు చేసారు. ఆలయ ఇఓ టి. బాపిరెడ్డి సంకల్పంతో అధికార నంది కలశాభిషేక పూజలు జరిపారు. పూజలతో పునీతమైన కలశ జలాలతో కొత్తగా ప్రతిష్టించిన అధికార నంది విగ్రహానికి అభిషేకించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓతో పాటు డెప్యూటీ ఇఓ ఎస్ ఆర్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఆలయ ప్రధానార్చకులు సంబంధంగురుకుల్, కరుణాకర్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి అర్చకులు ఎస్ఎంకె శ్రీనివాస గురుకుల్ ఆలయాధికారులు పాల్గొన్నారు. కాగా రూ.1.25కోట్లతో నిర్మించిన వాహనాల మండపంలో గణపతి, చండీకేశ్వర స్వామి ప్రతిష్ఠల కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం కుంబాభిషేకం జరుపుటకు నిర్ణయించినట్లు సమాచారం.

## ఏనుగుల దాడిలో నారావారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి మృతి

### రాకేష్ కుటుంబానికి అండగా ఉంటా: ఎంఎల్ఏ నాని

**చంద్రగిరి, జనవరి 19 ప్రభాతవార్త:** ఏనుగుల దాడిలో కందులవారిపల్లి (నారావారిపల్లి) ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి (33) శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత పంచాయతీ, కందులవారిపల్లి, వచ్చిన పెద్ద ఏనుగు గ్రామస్థులను తరుముకున్నది. గ్రామస్థుల తలో దిక్కు పరుగులు పెట్టగా, కొంత మంది చెట్లెక్కి ప్రాణాలను రక్షించుకున్నారు. ఏనుగుల గుంపు వెళ్ళిపోయినట్లు భావించి ఏమరుపాటుతో వున్న రాకేష్‌పైకి వచ్చిన ఏనుగు తన తొండంతో కొట్టి, కాలితో



మామిడిమాను గడ్డకు చెందిన ఉప సర్పంచ్, ఐటిడిపి మండల అధ్యక్షుడు మారుపూరి తరేష్ బాబు (రాకేష్ చౌదరి) నారావారి కుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి అత్యంత విధేయుడుగా వున్న రాకేష్ మృతి తెలుగుదేశం పార్టీకి, పంచాయతీ ప్రజలకు తీరనిలోటును మిగిల్చింది. సంక్రాంతి సంబరాలకు సొంతూరు చేరుకున్న నారావారి కుటుంబానికి అవసరమైన మేరకు సేవలందించారు. గత వారం రోజులుగా సుఖ సంతోషాల నడుమ సంక్రాంతి సంబ రాలను జరుపుకుని నారావారిని సాగనంపారు. శనివారం రాత్రి వరకు అందరితో మాట్లాడిన రాకేష్ నిద్రకు ఉపక్రమించారు. అర్ధరాత్రి తమ గ్రామ సమీప పొలల్లోకి ఏనుగుల గుంపు వచ్చినట్లు సమాచారం అందున్నాడు. గ్రామస్థులతో కలసి టార్చిలైట్స్ తీసుకుని ఏనుగుల గుంపును తరిమేందుకు బయలుదేరి వెళ్ళారు. ఏనుగుల గుంపు వేళ్ళిపోతున్న క్రమం లో ఓ గున్న ఏనుగు తన గుంపులో నుండి తప్పిపోయింది. అయితే ఆ గున్న ఏనుగు కోసం తొక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాకేష్ మృరణ వార్త తెలుసుకున్న ఎంఎల్ఏ పులివర్తి నాని దిగ్భ్రాంతికి లోనై అర్ధరాత్రి హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. ఎంఎల్ఏ పులివర్తి నాని కందులవారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి మృతి సమాచారం అర్ధరాత్రి వేళ వేగంగా వ్యాపించడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున గ్రామానికి చేరుకున్నారు. ఘటనా స్థలి నుండి ఎంఎల్ఏ మృతదేహాన్ని గ్రామానికి తీసుకురావడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు బోరున విలపించారు. ఈ క్రమంలో రాకేష్ కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎంఎల్ఏ అండగా వుంటానని ధైర్యం చెప్పారు. అక్కడి నుండి రాకేష్ మృతదేహాన్ని చంద్రగిరి ప్రభుత్వ ఏరియాఆసుపత్రికి తరలించారు. ఎంఎల్ఏ వెంట టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, నాయకులు గౌస్‌భాషా, ఏజి పల్లిబాల, శానంబట్ల తులసిరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రికి చేరుకున్నారు.

## లారీని ఢీకొట్టిన కారు..ఇద్దరు చిన్నారులు మృతి

### మరో నలుగురికి తీవ్రగాయాలు



**చంద్రగిరి, జనవరి 19 ప్రభాతవార్త:** కారు లారీని ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు (ఒక బాబు, పాప) అక్కడికక్కడే మృతి చెందారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ, జక్కలవారిపల్లి వద్ద పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిలో పాతరోడ్డుపై తమిళనాడు, కోయంబత్తూరు నుండి తిరుమలకు వస్తున్న కారు చిత్తూరు వైపు వెళుతున్న లారీని నేరుగా ఢీకొట్టడంతో కారు లారీ క్రిందకు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు జీవన్ (10), విశ్వ (06), తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో కార్తికేయన్ (50), సతీష్ (35), కలైవేణి (45), ఐశ్వర్య (30) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న సిఐ సుబ్బరామిరెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను హైవే అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయాకు తరలించారు. చిన్నారుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

## పెద్దన్న రాజీ పడని పోరాట యోధుడు

### ఎఫ్‌టియు (న్యూ)రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ పండా

**అనంతపురం, జనవరి 19,ప్రభాతవార్త బ్యూరో:** సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు కమిటీ పెద్దన్న హలో పెరుగుని పోరాట యోధుడని (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పండా అన్నారు. రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పెద్దన్న వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ పండా మాట్లాడుతూ కామ్రేడ్ పెద్దన్న చిన్న వయసు నుంచే కమ్యూనిస్టు ఉద్యమాలవైపు ఆకర్షితులో అయ్యారన్నారు. తరిమెల నాగిరెడ్డి తో పాటు విప్లవ ఉద్యమ లో పని చేసారన్నారు. ఎన్జీవో అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఆయన ప్రభుత్వ ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి పీడత వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఏపీ లైటింగ్స్, ఆయిల్ ఫెడ్, పంపు మెకానిక్స్ యూనియన్ తదితర సంఘాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. ఇఫ్టూ (న్యూ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయ పడిన క్షతగాత్రులు సకాలంలో రక్తం అం దక ప్రాణాలను పోగొట్టు కుంటున్నా రన్నారు. రక్తదానంతో వారి ప్రాణా లను కాపాడిన వారవుతార న్నారు. ఈ కార్యక్ర మంలో మానవత రక్తదాతల సంస్థ కన్వీనర్ తరిమెల అమర్నాథ్ రెడ్డి, సభ్యుడు సలీం, సం ఘం నాయకులు రాజా, హాజీ వలి, చక్రపాణి, రమ్య, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఏపి అభివృద్ధికి ప్రత్యేక సాయం

### ప్రభుత్వ అధికారయంత్రాంగంతో సమస్యలుంటే సిఎంకు చెప్పండి

### కేంద్రం చేస్తున్న సాయం గురించి ప్రజలకు వివరించండి

### బిజెపి కార్యకర్తలతో భేటీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని అభివృద్ధి చేయడంలో కేంద్రం కీలక వ్యవహరిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. ఆరునెలల వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు రూ.50వేలకోట్లు దాకా నిధులు ఇచ్చామన్నారు.వీటిలో కీలకంగా అమరావతి నిర్మాణానికి, పోలవరం పనులకు,విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి నిధులు అందిస్తున్నామన్నారు.ప్రతి బిజెపి కార్యకర్త రాష్ట్రంలో ఉన్నది ఎన్డీఏ ప్రభుత్వమని గుర్తించుకోవాలన్నారు. కేంద్రంలోను, రాష్ట్రంలోను జరిగే అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.రాష్ట్రానికి కేంద్రానికి అందించే సాయం గురించి ప్రజలకు బలీయంగా వివరించాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఇబ్బందులు గమనిస్తే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్ళాలన్నారు.ఎటువంటి అంశమైన అంతర్గతంగా పరిష్కారం జరగాలన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేల సమావేశం విజయవాడలోని ఓ హోటల్ లో ఆదివారం జరిగింది. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు , ఎంపీలు 20 మంది నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి అందజేసే సాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపైన చర్చ జరిగింది.ఎమ్మెల్యేలు.ఎంపీలు అభిప్రాయాలను అమిత్‌షా అడిగి తెలుసుకున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వ నిర్ణయాలు.పార్టీ పరిస్థితి పైన ఆయన ఆరా తీసారు. పార్టీ బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకొంటున్నారని ప్రశ్నించారు. పార్టీ సమావేశాల గురించి ఆరా తీసారు. పార్టీ లో సమన్వయం ఉండాలని సున్నితంగా హెచ్చరించారు. ప్రభుత్వంలో కొనసాగుతున్నా.. పార్టీ పరంగా కార్యక్రమాలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రం నుంచి ఏపీకి పెద్ద ఎత్తున సాయం అందుతోందని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టం చేసారు. పార్టీలో బూత్ స్థాయి నుంచి బలోపేతం పైన మార్గనిర్దేశం చేసారు. ఈ సందర్భంగా బీజేపీ కేడర్‌కు కీలక అంశాలపై అమిత్ షా దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వం రాజధాని అమరావతిని పట్టించుకోలేదు, హడ్కో ద్వారా అమరావతికి రూ.27,000ల కోట్ల సాయం అందిస్తున్నాం. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై చంద్రబాబుతో నేను ప్రత్యేకంగా చర్చించాను. 2028 లోపు ఆంధ్రప్రదేశ్ మొత్తం పోలవరం ద్వారా నీళ్ల పారిస్తాం. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబుకు మోడీ అండదండలు ఉన్నాయి. విశాఖలో రూ.2 లక్షల కోట్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు రానున్నాయి. విశాఖ రైల్వేజోన్‌ను కూడా పట్టాలెక్కించాం అని అమిత్ షా వ్యాఖ్యానించారు. విశాఖ ఉక్కు కర్మాగారం తెలుగుజాతి మనోభావాలతో ముడిపడిన అంశం కాబట్టే ప్యాకేజీ ఇచ్చి ఆదుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. విశాఖ ఉక్కుకు మంచి భవిష్యత్ ఉందన్న ఆయన అందరూ సమిష్టిగా కృషి చేసి లాభాల్లోకి తీసుకురావాలని చంద్రబాబుకు సూచించామన్నారు. ఈ విషయంలో ఎన్డీఏలో భాగస్వామ్య పక్షంగా బిజెపికుడా లీడ్ తీసుకోవాలన్నారు. ఈ విషయంలో కేంద్రం అందించిన సహకారాన్ని గురించి విస్తృతంగా ప్రజల్లోకి ప్రచారం చేయాలన్నారు.. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనే అంశం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందంటూ పురందేశ్వరి అమిత్ షా వద్ద ప్రస్తావించారు. భారతరత్నకు ఎన్టీఆర్ అన్ని విధాల అర్హుడని అమిత్‌షా అన్నారు.

**వికసిత్ భారత్ లో విపత్తుల నిర్వహణ కీలకం**

2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు వెళ్తున్న సమయంలో వికసిత్ భారత్ లో విపత్తు నిర్వహణ అనేది చాలా కీలకం. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం, దానికి తగినట్లుగా సన్నద్ధం కావడం అనేది నిరంతర ప్రక్రియ. మారుతున్న ప్రపంచ వాతావరణ పరిస్థితులతోపాటు, స్థానికంగా మారుతున్న వాతావరణ అంశాలను బేరీజు వేసుకొని ముందుకు సాగాలి. రాబోయే విపత్తులను ముందుగానే అంచనావేసుకొని, దాన్ని ఎదుర్కొనేందుకు ప్రాణ, ఆస్తి నష్టాల నివారణకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది. క్లైమెట్ స్మార్ట్ నేషన్ ను సాధించే దిశగా ప్రధాని మోడీ చేస్తున్న సూచనలను అందిపుచ్చుకోవాలి. ఆంధ్రప్రదేశ్ సైతం ప్రగతి దిశగా ముందుకు దూసుకెళ్తోందన్నారు. విజయవాడలో జరిగిన విశ్వహిందూ పరిషత్‌సభ గురించి ఆరా తీసినషా. ఏపీలో తాజాపరిణామాలపైన చర్చించారు. ఏపీలో బీజేపీ ఎదిగేందుకు ఇప్పుడు అనుకూల సమయం ఉందని కేంద్రం అందిస్తున్న మద్దతు పైన ప్రజల్లో సానుకూలత ఉందని అమిత్‌షా అభిప్రాయపడ్డారు. పార్టీలో కమిటీల నియామకం గురించి షా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఆరోగ్యశాఖమంత్రిగా బాధ్యతలను నిర్వహిస్తున్న సత్యకుమార్ యాదవ్‌ను ఆయన అభినందించారు.ప్రతి విషయంలో సమన్వయంతోనే ముందుకు అడుగులు వేయాలన్నారు.

## పారాగ్లైడింగ్‌లో పట్టుతప్పి లోయలోపడి ఇద్దరు మృతి

**పనాజి, జనవరి 19:** పారాగ్లైడింగ్‌చేస్తూప్రమాదవశాత్తూ వంద అడుగుల ఎత్తునుంచి లోయలో పడిపోవడంతో పర్యాటకురాలు ఇన్‌స్ట్రక్టర్ మృతిచెందారు. ఈ ఘటన ఉత్తరగోవాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం మహారాష్ట్రలోని పూణెకు చెందిన 27 ఏళ్ల మహిళా పర్యాటకురాలు శనివారంసాయంత్రం గోవాలోని కేరి గ్రామానికి వచ్చింది. సుమల్ నేపాలి(26) అనే ఇన్‌స్ట్రక్టర్ సాయంతో పారా గ్లైడింగ్‌కు వెళ్లింది. 100 అడుగుల ఎత్తులో వీరు పట్టుతప్పి లోయంలోపడి పోయారు. ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అడ్వెంచర్‌స్పోర్ట్స్‌కంపెనీచట్ట విరుద్ధంగా పారా గ్లైడింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. కంపెనీ యజమాని శేఖర్ రైజాదాపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. అలాగే రెండురోజులక్రితం హిమాచల్‌ప్రదేశ్‌లోనికాంగ్రా, కులు జిల్లాల్లో24 గంటల వ్యవధిలో రెండు వేరువేరు పారా గ్లైడింగ్‌ప్రమాదాల్లో ఇద్దరు పర్యాటకులు మృతిచెందారు. గార్సా ల్యాండింగ్ సైట్ సమీపంలో ఒక పారాగ్లైడర్‌ప్రమాదవశాత్తూ మరో పారాగ్లైడర్‌ను ఢీకొనడంతో తమిళనాడుకు చెందిన వ్యక్తిప్రాణాలు కోల్పోయాడు. ధర్మశాల సమీపంలోని ఇంద్రునాగ్ సైట్‌లో పారాగ్లైడింగ్‌చేసేందుకు టేకాఫ్ అవుతుండగా పట్టుతప్పి పడిపోవడంతో గుజరాత్‌కు చెందిన వ్యక్తి మృతిచెందాడు.



## గంగానదిలో పడవ బోల్తా

## ముగ్గురు మృతి,నలుగురు గల్లంతు



**కతిహార్(బీహార్)జనవరి 19:** రాష్ట్రంలోని కతిహార్ జిల్లాలోని గంగానదిలో ఒక పడవ మునిగిపోవడంతో ముగ్గురుచనిపోగా మరో నలుగురు గల్లంతయ్యారు. మొత్తం 17 మందితో ఈ పడవ గంగనాదిలో వెళుతోంది. ఆందాబాద్‌ప్రాంతంలోని గోలాఘాట్‌వద్ద ఈ పడవ హటాత్తుగా మునిగిపోయింది. ఈప్రమాదంనుంచి పది మందిని ఇప్పటివరకూ రక్షించామని కొందరు ఈతకొట్టుకుంటూ ఒడ్డుకు చేరారన్నారు. ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతునాన్నాయి. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు విచారణకు ఆదేశించినట్లు జిల్లా మేజిస్ట్రేట్ మనేష్‌కుమార్‌మీనా చెప్పారు. మృతుల్లో ఇద్దరు 60 ఏళ్లపవన్‌కుమార్, 70 ఏళ్లసుధీర్ మండల్ అని తేలింది. మిగిలినవారిని కూడా గుర్తించాల్సి ఉందని జిల్లామేజిస్ట్రేట్ చెప్పారు.

## శుభలేఖలు ఇచ్చేందుకువెళ్లి కారులో మంటలకు ఆహుతి!



**న్యూఢిల్లీ, జనవరి 19:** కొద్దిరోజుల్లోనే పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు విద్యుత్ షార్ట్‌సర్క్యూట కారణంగా కారులో లేచిన మంటల్లోనే సజీవదహనం అయిపోయాడు. దేశరాజధాని న్యూఢిల్లీలో జరిగిన ఈఘోరంపై అందరూ కన్నీటిపర్యంతం అయ్యారు. వచ్చేనెల 14వ తేదీ జరిగే అతడి వివాహంకోసం అందరికి శుభలేఖలు ఇచ్చేందుకు తానేస్వయంగా వరుడు బయలుదేరాడు. గ్రేటర్‌నోయిడాలోని నవాడాకు చెందిన అనిల్ తన బంధుమిత్రులందరికీ తానేస్వయంగా ఇవ్వాలన్న లక్ష్యంతో బయలుదేరాడు. ఈక్రమంలో ఘాజీపూర్‌బాబా బోకేహాల్ సమీపంలో ఆతడుప్రయాణిస్తున్న కారు అగ్నికి ఆహుతి అయింది. ఈప్రమాదంలో కారు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఆ క్రమంలో దాదాపుగా అగ్నికి ఆహుతి అయిన అతడిని మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆహ్వానపత్రాలు తీసుకెళ్లిన అనిల్‌కు కుటుంబసభ్యులు ఆతడి సెల్‌కు అనేకసార్లు ఫోన్‌చేసారు కానీ స్పందన లేకపోవడంతో కంగారుపడ్డారు. రాత్రి 11.30 గంటల సమయంలో పోలీసులు అనిల్‌కుటుంబసభ్యులకు ఫోన్‌చేసి జరిగిన సంఘటన వివరించారు. దీనితో వారంతా కన్నీరుమున్నీరవుతూ ఆసుపత్రికి చేరు కున్నారు. అనిల్‌బామరిది యోగేష్ మాట్లాడుతూ తన సోదరితో అనిల్‌కు పెళ్లి నిశ్చయం అయిందని, ఫిబ్రవరి 14న వారి వివాహాన్ని పెద్దలు నిశ్చయించారని తెలిపారు. కారులో అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనేది తను ఇప్పటికీ అంతుబట్టని విషయంగా ఉందన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగిసానతమని, కేసునమోదుచేసి దర్యాప్తును ప్రారంభించినట్లు తెలిపారు.

## తెలంగాణలో ఉచిత గృహ విద్యుత్‌కు రూ.125.84 కోట్లు విడుదల

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణలో గృహజ్యోతి పథకం కింద అమలు చేస్తున్న ఉచిత కరెంట్ నిమిత్తం విద్యుత్ పంపిణీ సంస్థలకు సబ్సిడీ సొమ్మును రాష్ట్ర సర్కార్ విడుదల చేసింది. ఈనెలకు గాను రూ.125.84 కోట్లను విద్యుత్ సంస్థలకు విడుదల చేస్తూ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో 200 యూనిట్ల దాకా వినియోగించే పేద వర్గాలకు ఈ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్ ను అందిస్తున్న విషయం విదితమే. గత మార్చి ఒకటి నుంచి అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 148.5 కోట్ల రూపాయలను చెల్లిస్తోంది. ఈ నేపథ్యంలో గృహ జ్యోతి పథకం అమలు చేస్తున్నప్పటి నుండి ఇప్పటి వరకు విద్యుత్ పంపిణీ సంస్థలకు 1,485 కోట్ల రూపాయలను చెల్లించింది. కాగా నెలకు 200 యూనిట్ల లోపు కరెంటు వినియోగిస్తున్న 50 లక్షల కుటుం బాలకు గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లులను విద్యుత్ పంపిణీ సంస్థలు జారీ చేస్తు న్నాయి. ఒక్క హైదరాబాద్ నగరంలోనే 10.52 లక్షల కుటుంబాలు గృహ జ్యోతి పథకం కింద ప్రయోజనం పొందుతున్నాయి.



ఆదివారం వేమన చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం

## వేమన విజ్ఞానం వెలుగులోకి రావాలి

### వేమన జయంతి సభలో మాజీ వైస్ ఛాన్సలర్ హుసేన్ రెడ్డి వెల్లడి

**అనంతపురం, జనవరి 19, ప్రభాతవార్త బ్యూరో:** వేమన పద్యాలలోని నైతిక మానవతా విలువలతో పాటు ఆనాటి విజ్ఞాన అంశాలు కూడా వెలుగులోకి రావాలని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, రసాయన శాస్త్ర ఆచార్యులు హుసేన్ రెడ్డి పేర్కొన్నారు. వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక యస్.యస్.బి.యన్ కళాశాల ప్రాంగణంలో వేమన జయంతి సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన హుసేన్ రెడ్డి పాల్గొని వేమన మార్గం భావితరాలకు స్ఫూర్తి దాయకమని, సమాజ పురోగతికి శాస్త్రీయ ఆలోచనలకు వేమన తాత్వకత ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేమన చిత్రపటానికి పూలమాల సమర్పించారు. వేమన ఫౌండేషన్ కార్యక్రమాల నివేదికను కార్యదర్శి డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి వివరించారు. వేమన భావజాలం సమాజంలోనికి తీసుకెళ్లడానికి ఈ సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విశ్రాంత ఆచార్యులు బయారెడ్డి, రవీంద్రారెడ్డి, సామాజిక నాయకులు కె.వి రమణ, విశ్రాంత ఉద్యోగులు మనోహర్ రెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, కవి టివి రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు లోకన్న, కృష్ణారెడ్డి, నాగశేషారెడ్డి, వరంధామరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఆప్టా క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీ నియ మించాలని సీఎం చంద్రబాబును ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు గణపతిరావు, ప్రకాశ్‌రావు కోరారు. ఉం డవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆప్టా డైరీ క్యాలెండర్‌ను చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను వారు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో ఆప్టా రాష్ట్ర సహా అధ్యక్షుడుఎంజీ మహది, కర్నూలు జిల్లా నాయ కులు ఆర్ సేవాలాల్‌నాయక్, మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

## దేశంలో 90కోట్లు దాటేసిన ఇంటర్నెట్ వినియోగదారులు



**న్యూఢిల్లీ, జనవరి 19:** దేశంలో ఇంటర్నెట్ వినియోగించే చందాదారుల సంఖ్య 90 కోట్లను దాటేసింది. డిజిటల్ కంటెంట్‌కోసం ప్రాంతీయ భాషల వినియోగంపెరగడమే ఇందుకు కారణమని ఐఎఎంఎఐ కాంటార్‌నివేదిక స్పష్టం చేసింది. ది ఇంటర్నెట్ ఇన్ ఇండియా రిపోర్ట్ 2024 పేరిట ఈ నివేదిక విడుదలచేసింది. 2023తోపోలిస్తే 2024లో ఇంటర్నెట్ చందాదారులసంఖ్య 8శాతంపెరిగి 88.6 కోట్లుగా ఉంది. గ్రామీణభారత్‌లో 48.8 కోట్లమంది ఇంటర్నెట్ వినియోగదారులున్నారు. మొత్తం ఇంటర్నెట్ జనాభాలో గ్రామీణ వాటా 55శాతంగా ఉంది. భారత్‌లో ఇంటర్నెట్ వినియోగధోరణు ల్లో ప్రాంతీయభాషలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. భారత భాషల్లోని కంటెంట్‌ను 98శాతం మంది ఇంటర్నెట్ వినియోగదారులు వాడుతున్నారు. తమిళం, తెలుగు, మలయాళం ఇందులో ముందున్నాయి ఈభాషల్లో కంటెంట్ అధికంగా లభించడమే ఇందుకు కారణమని తేలింది.పట్టణ ఇంటర్నెట్ వినియోగదారుల్లో 57శాతంమంది ప్రాంతీయ భాషల కంటెంట్ వినియోగానికి ఆసక్తిచూపి స్తున్నారు. అన్నిభాషల్లోను స్థానిక కంటెంట్‌కు డిమాండ్ పెరుగుతోంది. భారత్‌లో డిజిటల్ లింగభేదం స్థిరంగా తగ్గుతున్నట్లు సర్వే వెల్లడించింది. ఇంటర్నెట్ కస్టమర్లలో ప్రస్తుతం 47శాతంమంది మహిళలున్నారు. గ్రామీణప్రాంతాల్లో ఇంటర్నెట్‌వాడే మహిళల వాటా 58శాతంగా ఉంది. కొన్నేళ్లలో డిజిటల్ పరంగా పురోగతి సాధించడాన్ని ఇది చూపిస్తోంది. గ్రామీణప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో వృద్ధినెమ్మదించింది.

గ్రామీణప్రాంతాల్లో ఇంటర్నెట్ వినియోగం తక్కువగా ఉండటం కూడా అధిక వృద్ధికి కారణం అవుతోంది. పట్టణప్రాంతాల్లో స్మార్ట్ టివిలు స్మార్ట్ స్పీకర్ల వినియోగం 54శాతంపెరిగింది. పట్టణ గ్రామీణప్రాంతాల్లో ఇంటర్నెట్‌ను మొబైళ్లలో ఎక్కువగా వాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒటిటి విడియో, మ్యూజిక్‌స్ట్రీమింగ్ ఆన్‌లైన్ కమ్యూనికేషన్ సోష ల్‌మీడియా వంటి వాటిని ఎక్కువ వినియోగిస్తుంటే పట్టణప్రాంతాల్లో నెట్‌కామర్స్, డిజిటల్ చెల్లింపులు ఆన్‌లైన్ విద్యకోసం వాడుతున్నారు.

## హైదరాబాద్ సిటీ పోలీసువిభాగంలో శాంతిభద్రతల కోసం 573 ఎఆర్ కానిస్టేబుళ్ల అటాచ్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో శాంతి భద్రతల పరిరక్షణకు సాయుధ బలగంలో వున్న 573 మంది కానిస్టేబుళ్లను శాంతి భద్రతల విభాగానికి అటాచ్ చేశారు. ఇందులో 223 మంది మహిళలు కాగా 350 మంది పురుషులు వున్నారు. వీరిని నగరంలోని 71 శాంతి భద్రతల పోలీసు స్టేషన్లకు 284 మంది, ట్రాఫిక్ విభాగానికి 225 మంది, ఎస్‌బికి 25, టాస్క్‌ఫోర్స్‌కు 25 మంది, నార్కోటిక్ వింగ్‌కు ఎనిమిది మంది, సైబర్ క్రైం విభాగానికి ఆరుగురిని కేటాయించారు. ఈ మేరకు సిటీ కొత్వాల్ ఆనంద్ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతల విభాగానికి అటాచ్ అయిన సాయుధ బలగం కానిస్టేబుళ్లతో కమిషనర్ ఆనంద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కొత్త సిబ్బంది ఎలా విధులు నిర్వహించాలనే దానిపై ఆయన సూచనలు చేశారు.

20-1Pg5.qxd OK:20-1Pg5.qxd 1/1/02 9:08 AM Page 1



# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మహాకుంభమేళా

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ





**న్యూఢిల్లీ, జనవరి 19:** ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల వర్గాలప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ప్రపంచ దేశాలప్రజలు ప్రయాగరాజ్‌కు వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. కుంభమేళాకు పెద్దసంఖ్యలో వస్తున్న యువతను అభినందించారు. దేశంలోని యువత తమ ఆచార సాంప్రదా యాలను తెలుసుకున్నపుడే మన మూలాలు బలపడతాయన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచదేశాలనుంచి వస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమని చెప్పారు. మహాకుంభ్‌మేళా అన్ని ప్రాంతాలు, అన్నివర్గాలప్రజలను ఒకేవేదికపైకి తీసుకువచ్చిందని తెలిపారు. మనసులో మాట పేరుతో ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ మాట్లాడారు. అయితే ఈనెలలో చివరి ఆదివారం అయిన జనవరి 26న గణతంత్రదినోత్సవం కావడంతో మూడో ఆదివారం మన్‌కీబాత్ 118వ ఎపిసోడ్‌ను ప్రసారం చేసారు. ఈ గణతంత్ర దినోత్సవం చాలా ప్రత్యేకమైనదని, ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలుపూర్తవుతుందని మన పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగపరిషత్‌లోని గొప్ప వ్యక్తులందరికీ తలవంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి పటిష్టంచేస్తోందని ప్రధాని కొనియాడారు. ప్రజాశక్తిని బలోపేతంచేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ నిష్పక్షపాతంగా పోలింగ్‌ప్రక్రియ నిర్వహిస్తుందన్నారు. యువత స్టార్టప్ సంస్థల వైపు ఎక్కువ ఆకర్షితులవుతున్నారని ప్రధాని మోడీ అన్నారు. దీనితో స్టార్టప్ ఇండియా రూపు దిద్దుకుంటున్నదని సమాజంలో పరిస్థితులు మారిపోతున్నాయని అన్నారు. దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని దేశాభి వృద్ధిలో మహిళలు కీలకపాత్రపోషిస్తున్నారని వెల్లడించారు. నేటి ఆధునిక భారత్‌యువత తమ అభివృద్ధిగురించి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కృషిచేస్తుందని వెల్లడించారు. దీపక్ నబం అనే వ్యక్తి తాను స్థాపించిన స్టార్టప్ సంస్థ ద్వారా నిరాశ్రయులకు సాయంచేస్తున్నాడని ప్రశంసించారు. ఈనెల 25వ తేదీ జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రస్తావించారు. ఎన్నికల సంఘం ఎన్నికలప్రక్రి యను ఎప్పటికప్పుడు ఆధునీకరించి పటిష్టం చేస్తున్నదన్నారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ నిష్పక్షపాతంగా పోలింగ్‌ప్రక్రియ నిర్వహిస్తుందని కొనియాడారు. అయోధ్య రామ మందిరం వార్షికోత్సవంపై మాట్లాడిన మోడీ ఇది ఎంతో పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు.



# అమలులోకి 'గాజా' శాంతి ఒప్పందం..

## -చివరి వరకు ఇజ్రాయెల్ దాడులు!

**జెరూసలేం, జనవరి 19:** గాజాలో ఎట్టకేలకు కాల్పులు విరమణ ఒప్పందం అమలులోకి వచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం 8.30 గంటలకే ఇది అమలులోకి రావాల్సి ఉండగా దాదాపు మూడు గంటలు ఆలస్యమైంది. హమాస్ నుంచి ఇజ్రాయెలీ బందీల జాబితా విడుదలలో జాప్యం కావడంతో తొలుత శాంతి ఒప్పందం అమలుపై సందిగ్ధత నెలకొంది. చివరకు ముగ్గురు బందీల వివరాలను హమాస్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం అమలుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ ముగ్గురు బందీలు నేడు విడుదల కానున్నట్లు తెలుస్తోంది. 15 నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇజ్రాయెల్-హమాస్‌లు ఇటీవల ఓ అంగీకారానికి వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. హమాస్ చెర నుంచి విడుదల కావాల్సిన బందీల జాబితా అందేవరకు ఒప్పందం అమలుకు ముందుకొచ్చే ప్రసక్తే లేదని నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సేనలు గాజాపై దాడులు చేసినట్లు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ దాడుల్లో ఎనిమిది మంది మృతి చెందగా 25 మంది గాయపడినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో బందీల వివరాలు అందజేయడంలో ఆలస్యమైందని హమాస్ చెప్పింది. ఎట్టకేలకు వివరాలు వెల్లడించడంతో కాల్పుల విరమణ అమలుకు మార్గం సుగమమైంది.



## సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా జ్ఞానేంద్ర ప్రతాప్‌సింగ్

**గువాహతి, జనవరి 19:** అస్సాం పోలీస్ చీఫ్ జ్ఞానేంద్రప్రతాప్‌సింగ్‌ను కేంద్ర రిజర్వుపోలీస్ దళం సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా కేంద్రం నియమించింది. కేంద్ర వ్యక్తిత్వ మానవవనరులశాఖ ఈమేరకు నోటిఫికేషన్ జారీచేసింది. 1991 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన సింగ్ అస్సాం మేఘాలయ కేడర్‌కు చెందినవారు. కేబినెట్ నియామకాల కమిటీ సింగ్ సిఆర్‌పిఎఫ్‌డిజి నియామకాన్ని ఆమోదించింది. ఆయన 2027 నవంబరు 30వరకూ ఈ పోస్టులో కొనసాగుతారు. సీనియర్ ఐపిఎస్ అధికారి విటుల్ కుమార్ ఇప్పటివరకూ ఇన్ ఛార్జిగా కొనసాగుతున్నారు. అప్పటిసిఆర్‌పిఎఫ్ డిజి అనిశ్ దయాల్‌సింగ్ డిసెంబరు 31వ తేదీ పదవీ విరమణ చేయడంతో అప్పటినుంచి వితుల కుమార్ ఇన్‌ఛార్జిగానే కొనసాగుతున్నారు.

# రైతునేతలతో చర్చలకు ప్రభుత్వప్రతినిధుల ఆహ్వానం

### ఫిబ్రవరి 14న చండీఘర్‌లో చర్చలు

### వైద్యచికిత్సలకు అంగీకరించిన రైతునేత దల్లేవాల్

### నిరవధిక దీక్షలు ఉపసంహరించుకున్న 121 మంది రైతులు



**న్యూఢిల్లీ, జనవరి 19:** పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరివద్ద రైతు నాయకుడు జగ్‌జీత్ సింగ్ దల్లేవాల్ వైద్యచికిత్సకు అంగీకరించిన నేపథ్యంలో వైద్యులు ఆయనకు ముందుగా నిస్సత్తువను తొలగించేందుకు సెలైన్ ఎక్కిస్తున్నారు. అయితే దల్లేవాల్‌కు మద్దతుగా ఆదివారంనుంచి 121 మంది రైతులు ఖనౌరి నిరసన కేంద్రం వద్దనే దల్లేవాల్‌కు సంఘీభావంగా ఆమరణదీక్షను చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే దల్లేవాల్ వైద్య చికిత్స తీసుకునేందుకు అంగీకరించడంతో వారు తమ నిరవధిక దీక్షను ఆదివారంనుంచే ఉపసంహరించుకున్నారు. 70 ఏళ్ల దల్లేవాల్ గడచిన రెండు నెలలుగా ఆమరణదీక్షలో ఉన్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి నేటివరకూ ఆయన చికిత్సలకు అంగీకరించలేదు. ముందుగా ప్రభుత్వం ఇచ్చిన డిమాండ్లను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఆతర్వాతనే తాను వైద్యసాయం పొందుతానని తెగేసి చెప్పడంతో అటు కేంద్రం, ఇటు పంజాబ్ రాష్ట్రాలమధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. వచ్చేనెల 14వ తేదీ రైతుల డిమాండ్లపై చర్చించేందుకు కేంద్రం ఆహ్వానించడంతో దల్లేవాల్ తన దీక్షను కొంతమేర సడలించుకున్నారు. రోజురోజుకూ దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తుండటం, ప్రభుత్వం కూడా రైతుల డిమాండ్లను పట్టించుకోకపోవడంతో 121 మంది రైతులు ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఇపుడు దల్లేవాల్ చికిత్సకు అంగీకరించడంతో 121 మంది రైతులు పండ్లరసం సేవించి తమ దీక్షను విరమించారు. డిఐజి మన్‌దీప్‌సింగ్ సిద్ధు, పాటియాలా సీనియర్ సూపరింటెండెంట్ నానక్‌సింగ్‌ల సమక్షంలో వారు దీక్షలు విరమించారు. కేంద్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి ప్రతినిధిబృందం వ్యవసాయ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రియారంజన్ ఆధ్వర్యంలోరైతు నాయకుడు దల్లేవాల్ ఇతర రైతు ప్రతినిదులను కలిసి చర్చలుజరిపారు. సంయుక్త కిసాన్‌మోర్చా కిసాన్‌మజ్దూర్‌మోర్చానేతలతో ముందురోజు వారిని సంప్రదించి ప్రభుత్వంతో చర్చలకు ఆహ్వానించారు. చండీఘర్‌లో వచ్చేనెల 14వ తేదీ చర్చలు పునఃప్రారంభం అవుతాయని రైతునేతలు ఈసందర్భంగా ప్రకటించారు. ప్రభుత్వం నుంచి ఈ ప్రకటన రావడంతో దల్లేవాల్ వైద్య చికిత్సలకు అంగీకరించారు. ఇంట్రావీనస్‌డ్రిప్‌తో ఆయనకు వైద్యులు చికిత్సలు ప్రారంభించారు. అయితే రైతు పంటలకు కనీసమద్దతుధర చట్టబద్ధం చేసేంతవరకూ దల్లేవాల్ తన దీక్షను విరమించరని రైతునేతలు స్పష్టం చేసారు.

# తప్పుచేస్తే కొడుకునైనా శిక్షించాల్సిందే..!

## నా కుమారుడు సంజయ్ శిక్షార్హుడే

### ఆర్జీకర్ ఆసుపత్రి కేసులో నిందితుడి తల్లి మీడియాకు వెల్లడి



**కోల్‌కత్తా, జనవరి 19:** ఆర్జీకర్ ఆసుపత్రి పిజి వైద్యవిద్యార్థినిపై హత్యాచారంకేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌ను కోల్‌కత్తా కోర్టు దోషిగా నిర్ధారించిన క్రమంలో ఆమె తల్లి స్పందించింది. తన కొడుకు తప్పుచేస్తే కచ్చితంగా తగిన శిక్ష విధించాలని పేర్కొన్నారు. తన కుమారుడు చేసిన తప్పును ఓ మహిళగా ఎప్పటికీ క్షమించనని ఆగ్రహం వ్యక్తం చేసారు. తనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని వైద్యురాలు పడిన బాధను నరకాన్ని అర్థం చేసుకోగలనని ఆవేదన వ్యక్తం చేసారు. నాకొడుకు చనిపోతే నేను ఏడుస్తానేమో కానీ ఓ యువతి పట్ల ప్రవర్తించిన తీరుకు సంజయ్‌కు జీవించే హక్కులేదని, ఆతడికి మరణశిక్ష విధించినా మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. వైద్యురాలు నాకు కూతురితో సమానం. కుమార్తెకు ఇటువంటి పరిస్థితి వస్తే ఏతల్లీ ఊరుకోదని ఆమె అన్నారు. ఈకేసుపై సుప్రీంకోర్టుకు వెళతారా అన్న ప్రశ్నపై సంజయ్‌సోదరి మాట్లాడుతూ ఆ ఉద్దేశ్యం తమకు లేదని తెలిపారు. అతడు ఇలాంటి దారుణానికి ఒడిగడతాడని తమెప్పుడూ అనుకోలేదన్నారు. అయితే నేరం జరిగిన ప్రాంతంలో సంజయ్‌తోపాటు మరికొంతమంది ఉన్నట్లు వివరాలు వస్తున్నాయని ఈ విషయమై సిబిఐ పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి తగిన శిక్ష విధించాలని కోరారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈకేసులో ముద్దాయికి ఎంతకాలం శిక్ష విదించబోయేది సోమవారం ప్రకటిస్తామని కోల్‌కత్తాలోని సీల్దా అదనపు జిల్లా సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్ ప్రకటించారు. 31 యేళ్ల వైద్యురాలి మృతదేహాన్ని గత ఏడాది ఆగస్టు 10న ఆసుపత్రి సమావేశ గదిలో గుర్తించిన సంగతి తెలిసిందే. ఘటన జరిగిన 162 రోజుల తర్వాత ఈకేసులో తీర్పువచ్చింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు స్థలాలిస్తే ఇళ్లు కట్టిస్తాం

## ప్రధాని మోడీకి కేజ్రీవాల్ మరోలేఖ



**న్యూఢిల్లీ, జనవరి 19:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు మరింత సమీపిస్తున్న కొద్దీ ఆప్ జాతీయ కన్వీనర్ మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ ప్రధాని మోడీకి లేఖాస్త్రాలను మరిన్ని సంధిస్తున్నారు. ఇప్పటికే రెండుమూడు లేఖలు సంధించిన కేజ్రీవాల్ తాజాగా మరో లేఖను రాసారు. ఢిల్లీలోప్రభుత్వ ఉద్యోగులందరికీ నివాసాలు ఏర్పాటుచేయాలన్న డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. ఇందుకోసం ఒక స్కీమ్ తీసుకొచ్చి ఆ స్కీంద్వారా వారికి ఇఎంఐల రూపంలో నగదు చెల్లించే అవకాశం ఇవ్వాలన్నారు. ఆదివారం ఆయన మీడియాతోమాట్లాడుతూ ఢిల్లీప్రభుత్వానికి భూములు ఇవ్వండి. ప్రభుత్వ ఉద్యోగులు ఇళ్లనిర్మించుకోడానికి ఈభూమిని పంపిణీ చేద్దాం. రాజ్యాంగంప్రకారం దేశ జాతీయ రాజధాని ఢిల్లీలో భూపంపిణీ చేసే అధికారం అక్కడి రాష్ట్రప్రబుత్వానికి లేదు. ఈ అంశం కేంద్రపరిధిలో ఉంది. అందుకే ప్రధానిమోడీకి లేఖ రాసానని అన్నారు. ఢిల్లీలోని పారిశుధ్య కార్మికులు గురించి కూడా లేఖలో మోడీకి వివరించామని కేజ్రీవాల్ తెలిపారు. ఎన్డీఎంసి, ఎంసిడిల్లోపనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నివాసం ఏర్పాటు ఎంతో అవసరమని వారికి రాయితీలు కల్పించి తక్కువ రేట్లకు భూమిని ఇస్తే వారు గృహాలు ఏర్పాటుచేసుకుంటారని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వీరిది కీలకపాత్రఅని వారు నగరానికి బ్యాక్‌బోన్ వంటి వారన్నారు. భూమికోసం వీరుతీసుకున్న రుణాన్ని నెలవారీ పద్ధతుల్లో తిరిగి చెల్లించే విధంగా స్కీం తీసుకురావాలని కేంద్రాన్ని కోరారు. వారు ప్రస్తుతం ప్రభుత్వం మం జూరు చేసిన వాటిల్లో నివసిస్తున్నారని అవి తాత్కాలికమేనని రిటైర్మెంట్ అయిన తర్వాత వారు ఆ గృహాలను వదిలేయాల్సిన పరిస్థితి ఉందని, శానిటేషన్ కార్మికులు వేరే ఇళ్లు కొనుక్కోవాలన్నా ఢిల్లీ వంటి మహానగరంలో అద్దెకు ఉండాలన్నా అదిభరించలేనంతగా ఉంది. అలా కాకుండా వారికి భూమిని ప్రభుత్వమే ఇచ్చి ప్రోత్సాహం ఇస్తే వారికి ఎ ంతోమేలుచేసిన వారిగా మిగిలిపోతామని లేఖలో అన్నారు. ఇటీవలే ఢిల్లీలో నివసిస్తున్న జాట్స్ కులస్తులను ఓబిసిలో చేర్చాలనే డిమాండ్‌తోప్రధానిమోడీకి లేఖరాసారు. ఓబిసిలో చేర్చడంవల్ల రాజస్థాన్ నుంచి వచ్చే జాట్స్ ఢిల్లీయూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందడంతోపాటు ఎయిమ్స్‌లోకూడా ఉద్యోగాలు పొందవచ్చన్నారు. అన్ని కేంద్ర ప్రభుత్వసంస్థల్లో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఢిల్లీలో వచ్చేనెల ఐదో తేదీ జరిగే ఎన్నికలకు సంబంధించి బిజెపి, కాంగ్రెస్, ఆప్ పార్టీలు పోటాపోటీప్రచారాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే ముందురోజు తమ అధినేత కాన్వాయ్‌పై రాళ్లదాడిజరిగిందంటూ ఆప్ కేడర్ పెద్దఎత్తున నిరసనలకు దిగింది. రెండు పర్యాయాలు గెలిచిన ఆప్ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్‌సాధించేదిశగా వెళుతోంది. ఇదిలా ఉంటే బిజెపి, కాంగ్రెస్‌లు ఢిల్లీలో తమ పూర్వ వైభవాన్ని మళ్లీ తిరిగి తీసుకురావాలన్న పట్టుదలతో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నాయి.



## నైజీరియాలో పేలిన పెట్రోల్ ట్యాంకర్

# 77 మంది ప్రాణాలు బుగ్గిపాలు

**అబుజా, జనవరి 19:** పశ్చిమ ఆఫ్రికా దేశం నైజీరియాలో ఓ పెట్రోల్ ట్యాంకర్ పేలడంతో 77 మంది మరణించారు. సెంట్రల్ నైజీరియాలోని నైజర్‌లో ఉన్న సులేజా ప్రాంతంలో కొంతమంది ఓ ట్యాంకర్ నుంచి మరో ట్యాంకర్‌లోకి జనరేటర్ ఉపయోగించి పెట్రోల్ పంపు చేస్తుండగా పేలుడు సంభవించింది. దీంతో పెట్రోల్‌ను పంప్ చేస్తున్న వారితోపాటు చుట్టుపక్కల పదుల మీటర్ల దూరంలో ఉన్న వారు కూడా మరణించినట్లు నైజీరియా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ తెలిపింది. ఈ ప్రమాదంలో మరో 25 మంది గాయపడ్డారని పేర్కొంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. మృతుల్లో చాలామంది గుర్తించలేనంతగా కాలిపోయారని తెలిపింది. సరకు రవాణాకు సరైన రైల్వే వ్యవస్థ లేకపోవడంతో నైజీరియాలో ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. రెండువారాల క్రితం డెల్టా స్టేట్‌లో ఫ్యూయల్ ట్యాంకర్ కోసం జరిగిన అల్లర్లలో ఐదుగురు మరణించారు. అదేవిధంగా గత యేడాది అక్టోబరులో పైప్‌లైన్ల నుంచి లీకవుతున్న పెట్రోల్‌ను పట్టుకోవడానికి జనాలు ఎగబడటంతో జరిగిన పేలుళ్లలో సుమారు 153మంది మృతిచెందారు. నైజీరియాలో ఆర్థిక పరిస్థితులు అంతకంతకూ దిగజారడంతో గత 18 నెలల్లో చమురు ధరలు 400 శాతం పెరిగాయి.



## రాహుల్‌పై గువాహతిలో కేసు నమోదు

**పాట్నా, జనవరి 19:** రాజ్యాంగపరిరక్షణకు కాంగ్రెస్‌పార్టీ దేశంతోనూ పోరాడుతోందని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయనపై అస్సాంలోని గువాహతి పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. మోన్‌జిత్ చాటియా అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేసారు. రాహుల్ వాక్‌స్వాతంత్ర్య పరిమితులను దాటారని అవిజాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పుకలిగిస్తాయని చాటియా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు అశాంతితోపాటు వేర్పాటువాద భావాలుకలిగిన వారిని రెచ్చగొట్టే ప్రమాదం ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత రాహుల్‌కు ఉందని కానీ ఆయన అందుకు బలుదుగా అబద్ధాలు వ్యాప్తిచేసి దేశ ఐక్యతను సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తున్నారని చాటియా ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయాన్ని ఇటీవలేప్రారంభించారు. ఈ కార్యక్రమంలోనే రాహుల్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి భారత్ దేశంపైనా కూడా రాజ్యాంగపరిరక్షణకు పోరాడుతున్నామని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను పలువురు కేంద్ర మంత్రులు తప్పుపట్టారు. కాంగ్రెస్ అసలు రూపం ఈవ్యాఖ్యలతో బయటకు వచ్చిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు మంత్రి జగ్‌ప్రకాష్ నడ్డా అన్నారు.

# జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాలకు అందుబాటులోకి రైలుసేవలు



**రాంచీ, జనవరి 19:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు దాటాక తొలిసారిగా జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. ఖుంటి, సిమ్డేగా, గుమ్లా, చత్రా జిల్లాలను రైలుమార్గంతో అనుసంధానించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రాంచీ డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ రైల్వే ప్రాజెక్టు కోసం ప్రాథమిక సర్వే నివేదికను పూర్తి చేసినట్లు తెలిపింది. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను రైల్వే బోర్డుకు పంపినట్లు పేర్కొంది. కాగా, ప్రస్తుతం ఉన్న రాంచీ-లోహర్దగా రైలు మార్గంతో గుమ్లా, ఖుంటి ,సిమ్డేగా జిల్లాలను అనుసంధానిస్తారు. అలాగే రాంచీ-హజారీబాగ్ రైలు మార్గంలో చత్రా జిల్లాను కలుపుతారు. జార్ఖండ్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టు సర్వేను పూర్తి చేసింది. లోహర్దగా నుంచి గుమ్లా వరకు 55 కి.మీ., గుమ్లా నుంచి సిమ్డేగా వరకు 43 కిలోమీటర్లు, హతియా నుంచి ఖుంటి వరకు 20 కిలోమీటర్లు, హజారీబాగ్ నుంచి చత్రా వరకు 42 కిలోమీటర్ల మేర రైలు మార్గాన్ని నిర్మిస్తారు. మరోవైపు ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్లు, ఇతర ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌ను గత యేడాది ఆగస్టులో కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. రూ. 6,500 కోట్ల వ్యయంతో చేపట్టే మూడు రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

# సైఫ్ ఆలీఖాన్‌పై దాడి నిందితుడు అరెస్టు



### మహ్మద్ షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్‌గా పోలీసులు గుర్తింపు

**ముంబయి,జనవరి 19:** బాలివుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడిని శనివారం అర్థరాత్రి దాటాక పోలీసులు థాణెలో అరెస్టు చేసారు. ఆదివారం ఉదయం డిసిపి దీక్షిత్ మీడియా సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు. ఈనెల 16వ తేదీ తెల్లవారు జామున 2 గంటలకు సైఫ్ ఆలీఖాన్‌పై దాడి జరిగింది. ఎఫ్ఐఆర్ నమోదుచేసాం. 30 ఏళ్ల మహ్మద్ షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్ అనే వ్యక్తిని నిందితుడిగా గుర్తించాం. ఆతడిని అరెస్టుచేసాం. దొంగతనంచేయాలనే ఉద్దేశ్యంతోనే ఆతడు సైఫ్ నివాసంలోకి వెళ్లాడని డిసిపి తెలిపారు. ఆతడిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిస్తే ఐదురోజుల పోలీస్ కస్టడీకి ఇచ్చారు. ఆతడు బంగ్లాదేశీ యుడని గుర్తించినట్లు తెలిపారు. నిందితుడు అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించాడు. భారత్ వచ్చాక విజయ్‌దాస్‌గా పేరు మార్చుకుని ఆరునెలల క్రితం ముంబయి వచ్చాడని, భారతీయుడని చెప్పడానికి ఆతడివద్ద సరైన ఆధారాలు లేవన్నారు. బాంద్రాలోని సైఫ్‌నివాసంలో 16వ తేదీ తెల్లవారుజామున 2.30 గంటలకు ఈ సంఘటన జరిగింది. సైఫ్ ఆతడి కుటుంబసభ్యులు నిద్రలో ఉండగా దుండగుడు సైఫ్ చిన్న కుమారుడు జేహ్ గదిలోకి వెళ్లాడని, దుండగుడినిచూసిన జేహ్ కేర్‌టేకర్ కేకలువేయగా సైఫ్ అక్కడికి చేరుకున్న సమయంలోనే పెనుగులాట జరిగిందని, ఈక్రమంలో సైఫ్ గాయపడ్డాడని పోలీసులు తెలిపారు. ఆరుచోట్ల కత్తిపోట్లుఉన్నాయని, హుటాహుటిన లీలావతి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన క్షేమంగా ఉన్నారని వైద్యులు ప్రకటించారు. ఐసియునుంచి ప్రత్యేక గదికి మార్చారని, ప్రస్తుతం సైఫ్ ఆలీఖాన్ లీలావతి ఆసుపత్రిలోనే ఉన్నట్లు తెలిపారు. దాడిఘటనపై కేసునమోదుచేసుకున్న ముంబయి పోలీసులు సుమారు 30బృందాలుగా ఏర్పడి 70 గంటలపాటు అనేక వ్యయప్రయాసలకోర్చి ఎట్టకేలకు నిందితుడిని థాణెలో అరెస్టు చేసారు. ఈకేసులో పోలీసులు అనేక గంటల సీసీటివిఫుటేజిని కూడా పరిశీలించారు. అంధేరిలోని డిఎన్‌నగర్‌లో నిందితుడు తచ్చాడుతున్నట్లు పోలీసులు సిసిటివిలో గుర్తించారు. నిందితుడు బైక్‌నుంచి దిగుతుండటం కనిపించింది. టూవీలర్‌నెంబరు ఆధారంగా ముందు గాలించారు. స్థానిక ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్స్ ప్రకారం వొర్లిలోని కోలివాడలో ఒక అద్దె ఇంటిని కూడా తనిఖీ చేసారు. నిందితుడు మరో ముగ్గురుతో కలిసి నివసిస్తున్నట్లు తేలింది. పోలీస్ టీమ్ ఆతడు నివసించేగదికి వెళ్లి అకనకడి ప్రజలను ప్రశ్నించారు. దీనితో ఆతడిపేరు, సమాచారం కొంత రాబట్టారు. అలాగే పోలీసులు ఆతడి ఫోన్‌నంబరు కూడా తీసుకుని ఆతని ఫోన్ లొకేషన్‌ను ట్రాక్ చేసారు. ఇదిలా ఉండగా ముంబయి కోర్టు నగర పోలీసులకు నిం దితుడిని ఐదురోజుల పోలీస్ కస్టడీకి అనుమ తించింది. అరెస్టుచేసిన వెంటనే ఆతడిని కోర్టులో హాజరుపరిచారు. 14రోజులు కస్టడీకావాలని కోరిన పోలీసులకు న్యాయమూర్తి ఐదురోజులకు అనుమతించారు. పబ్లిక్‌ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ బాంద్రా ప్రాంతంలో అనేకమంది సెలబ్రిటీలు ఉన్నారని, నిందితుడు సైఫ్ ఇంట్లోకి వచ్చాడని ప్లాన్‌ప్రకారమే కొనసాగినట్లు తెలిపారు. నిందితుడి తరపున దినేష్‌ప్రజాపతి న్యాయవాది వచ్చారు. తమ క్లయింటునుంచి రికవరీ చేసిందేమీలేదని, ఎలాంటి డాక్యుమెంట్లుకూడా నివేదించలేదని, ఆతడు బంగ్లాదేశీ అని చెప్పడానికి సరైనా ఆధారాలు చూపించలేకపోయారని ప్రజాపతి కోర్టుకు తెలిపారు.



## డిఎంకెలో చేరిన నటుడు సత్యరాజ్ కుమార్తె

**చెన్నై, జనవరి 19:** బహుభాషా నటుడు సత్యరాజ్‌కుమారెనత దివ్యసత్యరాజ్ డిఎంకెలో చేరారు. తమిళనాడు ముఖ్యమంత్రి డిఎంకె చీఫ్ ఎంకె స్టాలిన్ సమక్షంలో ఆదివారం ఆమె డిఎంకెపార్టీలోచేరారు. పోషకాహార నిపుణురాలయిన దివ్యసత్యరాజ్ డిఎంకేలో చేరిన అంశాన్ని ఆపార్టీ ఎక్స్‌వేదికగా ప్రకటించింది. డిఎంకె ఎంపి టిఆర్‌బాలు పార్టీ నేతలు కెఎన్‌నెహ్రూ, పికె శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. 2019లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆమె స్టాలిన్‌ను కలిసిన సమయంలో డిఎంకెలో చేరుతున్నట్లు పెద్ద ఎత్తున ఊహాగానాలు వచ్చాయి అయితే కేవలం మర్యాద పూర్వకంగా మాత్రమే కలిసానని ఇరుకుటుంబాల మధ్య సన్నిహిత సంబం ధాలున్నట్లు అప్పట్లో ఆమె వివరణ ఇచ్చారు. తాజాగా డిఎంకెలో చేరిన సందర్భంగా దివ్య మాట్లాడుతూ ప్రజలకు సేవచేయాలనేది తన కల అన్నారు. చిన్ననాటినుంచే డిఎంకె విధానాలను ఇష్టపడినట్లు చెప్పారు. ఆపార్టీలో చేరడానికి అనేక కారణాలున్నాయన్న ఆమె తానొక పోషకాహార నిపుణురాలినని, డిఎంకే ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న పార్టీ అని అన్నారు. అందుకే రాష్ట్రంలో అల్పాహార కార్యక్రమాన్ని సైతం ప్రారంభించిందని తెలిపారు. మహిళలను అన్ని మతాలను గౌరవించే పార్టీ డిఎంకె అని అన్నారు.

20-1-TERA PAGE 8.qxd OK:20-1-TERA PAGE 8.qxd 1/1/02 9:13 AM Page 1



# 'మ్యాడ్ స్క్వేర్' మార్చి 29న విడుదల

**బ్లాక్ బస్టర్** చిత్రం మ్యాడ్ కి సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్' ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా చిత్ర విడుదల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీజర్ విడుదల కాకముందే, ఈ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇప్పటికే విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి పాటలు చార్ట్‌బస్టర్‌లుగా మారడంతో పాటు అన్ని చోట్ల ప్లేలిస్ట్‌లలో అగ్రస్థానంలో నిలిచాయి. 'మ్యాడ్ స్క్వేర్' చిత్రాన్ని 2025 మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నట్లు తాజాగా నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఒక సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.
ఈ పోస్టర్ ఎంతో ఆకర్షణీయంగా ఉంది. అలాగే "మీరు హ్యాండిల్ చేయగలిగిన దానికంటే ఎక్కువ వినోదం, మీరు ఊహించిన దానికంటే ఎక్కువ మ్యాడ్ నెస్. అని నిర్మాతలు పేర్కొన్నారు. మొత్తానికి మ్యాడ్ స్క్వేర్ చిత్రంతో థియేటర్లలో వినోద అనుభవాన్ని మరో స్థాయికి తీసుకువెళ్ళబోతున్నారు నిర్మాతలు.
మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్‌శంకర్, ఈ సీక్వెల్‌తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.
'మ్యాడ్ స్క్వేర్' చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.
2023లో విడుదలైన మ్యాడ్ మొదటి భాగం సంచలన విజయం సాధించడంతో, కేవలం ప్రకటనతోనే మ్యాడ్ స్క్వేర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సరికొత్త హాస్య చిత్రం ముగ్గురు కాలేజీ స్నేహితుల జీవితాలు, వారి పరిస్థితుల చుట్టూ తిరుగుతుంది. ఈ సీక్వెల్ మొదటి భాగాన్ని మించి రెట్టింపు వినోదాన్ని అందించేందుకు సిద్ధం అవుతోంది.
తారాగణం: సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్
దర్శకత్వం: కళ్యాణ్ శంకర్ , సమర్పణ: సూర్యదేవర నాగ వంశీ,
నిర్మాతలు: హారిక సూర్యదేవర, సాయి సౌజన్య,
సంగీతం: భీమ్స్ సిసిరోలియో,
ఛాయాగ్రహణం: శామ్‌దత్ ఐఎస్‌ఇ
కూర్పు: నవీన్ నూలి,
ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల,
అదనపు స్క్రీన్ ప్లే: ప్రణయ్ రావు, తక్కళ్లపల్లి
, కళ: పెనుమర్తి ప్రసాద్, ఎమ్.ఎఫ్.ఎ
ఫైట్ మాస్టర్: కరుణాకర్,
పీఆర్ఓ: లక్ష్మీ వేణుగోపాల్.



# 'దిల్ రూబా'నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్



**యంగ్ టాలెంటెడ్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'దిల్ రూబా చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా సినిమా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు "దిల్ రూబా సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'అగ్గిపుల్లె', రిలీజ్ చేశారు మేకర్స్. 'అగ్గిపుల్లె', లిరికల్ సాంగ్ ఎలా ఉందో చూస్తే ... 'అగ్గిపుల్లె అలా గీసినట్టు, కోపంగా చూడకే కొట్టినట్టు, గాలి దుమారమే రేగినట్టు, ఆవేశమెందుకే నొక్కిపెట్టు...' అంటూ బ్యూటిఫుల్ మెలోడీతో సాగుతుందీ పాట. కిరణ్ అబ్బవరం, సామ్ సీఎస్ కాంబినేషన్‌లో వచ్చిన "క" మూవీ సాంగ్స్ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ఈ నేపథ్యంలో "దిల్ రూబా ఆడియో మీద హై ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి.

# మార్చి 28న 'రాబిన్‌హుడ్' వరల్డ్‌వైడ్ రిలీజ్



**హీరో నితిన్** హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ 'రాబిన్‌హుడ్'తో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు, గతంలో తనతో బ్లాక్‌బస్టర్ భీష్మ చిత్రాన్ని తీసిన వెంకీ కుడుముల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల నితిన్ సరసన నటిస్తోంది. మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. రాబిన్‌హుడ్ మార్చి 28న థియేటర్లలోకి రానుంది, సమ్మర్ రిలీజ్ లో ఇది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో నితిన్ స్లీక్ స్పెషల్ ఏజెంట్ అవతార్‌లో డైన మిక్‌గా కనిపించారు. సినిమా ప్రమో షన్స్ త్వరలో కిక్ స్టార్ట్ కానున్నాయి. కేతికా శర్మ నటించిన సెకండ్ సింగిల్ కొన్ని రోజుల్లో విడుదల కానుంది, ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందించారు. ఫస్ట్ సింగిల్,గ్లింప్స్, మిగతా ప్రమోష నల్ కంటెంట్ కి అద్భు తమైన స్పందన వచ్చింది.




# 'మా కాళి'కి బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డు



**నేషనల్ అవార్డ్ విన్నింగ్** సూపర్‌హిట్ చిత్రం కార్తికేయ 2 నిర్మాత, ప్రఖ్యాత నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ త్రిభాషా చిత్రం 'మా కాళి' ప్రతిష్టాత్మక జైపూర్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డును గెలుచుకుంది. టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రాన్ని విజయ్ యెలకంటి దర్శకత్వం వహిస్తున్నారు. రైమా సేన్, అభిషేక్ సింగ్ ప్రధాన పాత్రలు పోషించారు.
జనవరి 17, మా కాళి దర్శకుడు విజయ్ యెలకంటి నటి రైమా సేన్‌తో కలిసి జైపూర్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరయ్యారు. బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డును అందుకున్నారు. రైమా సేన్ మాట్లాడుతూ, "మా కాళికి ప్రేక్షకులను ఆకట్టుకుంటుదని నాకు తెలుసు. ఈ గుర్తింపు మాకు ముఖ్యమైన, సానుకూల మార్పును ప్రేరేపించే కథలని చెప్పే శక్తినిస్తుంది. ఇది మహిళా ప్రధాన చిత్రం కాబట్టి, జెఐఎఫ్ఎఫ్ నుండి ఈ గుర్తింపు పొందడం మరింత సంతృప్తికరంగా ఉంది', అన్నారు.
దర్శకుడు విజయ్ యెలకంటి మాట్లాడుతూ"మా కాళికి బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది,జెఐఎఫ్ఎఫ్ ద్వారా ఈ గుర్తింపు గొప్ప ఉత్సాహాన్ని ఇస్తోంది. మార్పును ప్రేరేపించే చిత్రాలను రూపొందించడానికి ప్రోత్సహిస్తుంది. భారతీయ చరిత్రలో చెరిపివేయబడిన అధ్యాయం ఆధారంగా, మా కాళి శక్తివంతమైన కథ, ప్రభావవంతమైన పెర్ఫార్మెన్స్‌లతో బెంగాల్‌లోని అన్‌టోల్డ్ చాప్టర్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. కలకత్తా, నోఖాలీలో జరిగిన క్రూరమైన నరమేధ రక్తపాత సత్యాన్ని హైలైట్ చేస్తూ, భారతదేశ విభజనకు దారితీసిన డైరెక్ట్ యాక్షన్ డే వెనుక ఉన్న సత్యాన్ని ముందుకు తీసుకురావాలనేది మా కాళి లక్ష్యం.
మా కాళి సోషియోపొలిటికల్ సబ్జెక్ట్ ప్రస్తుత కాలంలోని అత్యంత ముఖ్యమైన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. 1946 నుండి నేటి బంగ్లాదేశ్ వరకు హిందువులను పీడించడం, బెంగాల్ మతపరమైన అల్లకల్లోలాలను చిత్రీకరిస్తూ, మా కాళి (సిఎఎ) ప్రాముఖ్యతను, దాని అమలు యొక్క అవసరాన్ని కూడా హైలైట్ చేస్తుంది.
విజయ్ యెలకంటి రచన, దర్శకత్వం వహించిన మా కాళిని టిజి విశ్వ ప్రసాద్, టీజీ కృతి ప్రసాద్ నిర్మించారు, కార్తికేయ 2 పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు సమర్పిస్తున్నారు. ఈ పాన్‌ఇండియన్ చిత్రం హిందీలో చిత్రీకరించబడింది, బెంగాలీ, తెలుగులో 2025లో థియేటర్లలో విడుదల కానుంది.

# సీనియర్ నటి పావలా శ్యామలకు హీరో ఆకాష్ జగన్నాథ్ లక్ష రూపాయల సాయం

**ఆర్థిక ఇబ్బందులు,** వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు. యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్. ఘట్‌కేసర్ లోని ఉషా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ సొసైటీలో ఆశ్రయం పొందుతోంది పావలా శ్యామల. ఆమె పరిస్థితి తెలుసుకున్న ఆకాష్ జగన్నాథ్..అక్కడికి వెళ్లి ఆర్థికసాయం అందించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న తనకు సాయం చేసిన ఆకాష్‌కు పావలా శ్యామల కృతజ్ఞతలు చెబుతూ కన్నీళ్లు పెట్టుకుంది. ఆకాష్ జగన్నాథ్ మంచి మనసుకు ఈ సాయం నిదర్శనంగా నిలుస్తోంది. ప్రస్తుతం ఆకాష్ తల్వార్ అనే మూవీలో నటిస్తున్నాడు.



# 20న 'భైరవం' టీజర్ లాంచ్



**బెల్లంకొండ** సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈరోజు మేకర్స్ 'భైరవం' టీజర్ అప్డేట్ ఇచ్చారు. జనవరి 20న టీజర్ లాంచ్ కానుంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ ఇంటెన్స్ అండ్ ఫెరోషియస్ లుక్స్‌లో కనిపించిన టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో అదితిశంకర్, దివ్యా పిళ్లై, ఆనంది హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మకడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు.

# 'కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ఫస్ట్ లుక్ లాంచ్

**వాల్ పోస్టర్** సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు పొందే చిత్రాలను నిర్మించడంలో విశేషంగా పేరు తెచ్చుకుంది. నాని ప్రెజెంటర్‌గా ఉన్న ఈ బ్యానర్ ప్రతి కొత్త ప్రాజెక్ట్‌తోనూ ఆకట్టుకుంటుంది. కొత్త దర్శకుడు రామ్ జగదీష్ దర్శకత్వం వహించిన వారి లేటెస్ట్ ఎక్స యిటింగ్ మూవీ 'కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి లీడ్ రోల్ నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ పోస్టర్‌తో సంచలనం సృష్టించింది. ఈ చిత్రాన్ని శాంతి తిపిర్నేని నిర్మించగా, దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.
ఈరోజు, ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్రియదర్శి న్యాయవాదిగా, కేసు ఫైల్ పట్టుకుని, ఆలోచనలతో కూడిన వ్యక్తిగా కనిపించాడు. హర్ష్ రోషన్, శ్రీదేవి కూడా పోస్టర్‌లో కనిపిస్తున్నారు, ఇది కథ అంతటా జరిగే ఎమోషన్‌ని చూపిస్తోంది. ఈ మూడు కీలక పాత్రల చుట్టూ తిరిగే ఉత్కంఠభరితమైన డ్రామాని పోస్టర్ ప్రజెంట్ చేసింది.
మోషన్ పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా ఉంది, ప్రియదర్శితో సహా ముగ్గురు ప్రధాన పాత్రలను పరిచయం చేస్తుంది. శ్రీదేవి పేరు జాబిల్లిగా రివిల్ కాగా, హర్ష్ రోషన్ కేసు నంబర్ ద్వారా పరిచయం అయ్యారు. ఇది కథనానికి ప్రత్యేకతను జోడిస్తుంది. నేపథ్య సంగీతం ప్లజెంట్‌గా వుంది.
ఈ సినిమా కథాంశం చట్టపరమైన ఆరోపణలో చిక్కుకున్న అబ్బాయి చుట్టూ వుంటుంది, న్యాయం, సత్యం కోసం పోరాటంగా వుంటుంది. బలమైన కథాంశంతో, ఈ చిత్రం ఆలోచింపజేసేదిగా ఉంటుందని, న్యాయ వ్యవస్థలో న్యాయం, న్యాయం కోసం అన్వేషణ గురించి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని హామీ ఇస్తుంది. ఈ చిత్రంలో శివాజీ, సాయికుమార్, రోహిణి, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విశిక, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.
ఈ చిత్రానికి దినేష్ పురుషోత్తమన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా, విజయ్ బుల్గానిన్ సంగీతం సమకూరుస్తున్నారు. విఠల్ కోసనమ్ ఆర్ట్ డైరెక్టర్‌గా, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. దర్శకుడు రామ్ జగదీష్‌తో కలిసి, కార్తికేయ శ్రీనివాస్, వంశీధర్ సిరిగిరి స్క్రీన్‌ప్లే రాశారు. షూటింగ్ దాదాపు పూర్తవుతుండగా, హోలీ పండుగ సందర్భంగా మార్చి 14న ఈ చిత్రం థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ అనౌన్స్ చేశారు.
నటీనటులు: ప్రియదర్శి, శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, హర్ష్ రోషన్, శ్రీ దేవి, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విషిక, వడ్లమాని శ్రీనివాస్.



## అండర్19 వరల్డ్ కప్‌లో..

# భారత్ బోణీ

### వెస్టిండీస్‌పై 9 వికెట్లు తేడాతో గెలుపు

### మరో మ్యాచ్‌లో మలేసియాపై 135 రన్స్‌తో శ్రీలంక విన్



**ఢిల్లీ:** అండర్19 మహిళల టీ20 వరల్డ్ కప్-2025లో భారత్ బోణీ కొట్టింది. కౌలా లంపూర్ వేదికగా వెస్టిండీస్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్‌ను భారత బౌలర్లు 13.2 ఓవర్లలో 44 పరుగులకే కుప్పకూల్చారు. పరుణిక సిసోడియా మూడు, ఆయుశి శుక్లా, జోషిత్ వీజేతలో రెండు వికెట్లు పడగొట్టారు. దీంతో ముగ్గురు విండీస్ బ్యాటర్లు రనౌటయ్యారు. విండీస్ ఇన్నింగ్స్‌లో అసాబి ఖలందర్ 12 పరుగులు, కేనిక కస్సార్ 15 పరుగులు చొప్పున రెండంకెల స్కోర్లు మాత్రమే చేశారు. ఏకంగా ఐదుగురు విండీస్ బ్యాటర్లు డకౌటయ్యారు. ఇక 45 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ 4.2 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ గొంగడి త్రిష 4 పరుగులు చేసి ఔట్ అయింది. ఇక కమలిని 16 పరుగులు, సనికా ఛల్కే 18 పరుగులతో భారత్‌ను విజయతీరాలకు చేర్చారు. విండీస్ బౌలర్ క్లాక్స్‌టన్‌కు త్రిష వికెట్ దక్కింది. కాగా, ప్రస్తుత వరల్డ్ కప్‌లో భారత్, శ్రీలంక, మలేసియా, వెస్టిండీస్‌తో కలిసి గ్రూప్ ఏలో పోటీపడుతుంది. ఈ గ్రూప్‌ఏలో భాగంగా ఆదివారం జరిగిన మరో మ్యాచ్‌లో మలేషియాపై శ్రీలంక 139 పరుగుల భారీతేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మలేషియా 23 పరుగులకే ఆలౌటైంది.

# విజయ్ హజారే ఛాంపియన్ కర్ణాటక

### ఫైనల్లో 36 పరుగుల తేడాతో విదర్భ ఓటమి



**ఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ-2025 టైటిల్‌ను కర్ణాటక జట్టు చేజిక్కించుకుంది. విదర్భతో వడోదర వేదికగా జరిగిన ఫైనల్‌లో కర్ణాటక 36 పరుగుల తేడాతో నెగ్గి ఐదోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో కర్ణాటక నిర్దేశించిన 349పరుగులు ఛేదనలో విదర్భ 48.2 ఓవర్లలో 312 పరుగులకు ఆలౌటైంది. ధ్రువ్‌షోరే 111 బంతుల్లో 110 పరుగులు,8ఫోర్లు, 2సిక్సలు కొట్టి శతకంతో చెలరేగినా విదర్భకు ఓటమి తప్పలేదు. కర్ణాటక బౌలర్లలో వాసుకి కౌశిక్, ప్రసిధ్ కృష్ణ, అభిలాష్ శెట్టి తలో 3 వికెట్లు పడగొట్టగా హార్దిక్ రాజ్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. భారీ ఛేదనలో విదర్భ స్కోర్ బోర్డు ముందుకు కదులుతున్న ప్పటికీ వికెట్లు క్రమంగా పడ్డాయి. యశ్ రాథోడ్ 22 పరుగులు, కరుణ్ నాయర్ 27 పరుగులు, జితేశ్ శర్మ 34పరుగులు చేసి భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. చివర్లో హర్ష్‌దుబె 63పరుగులుచేసి హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. చివర్లో పోరాడిన హర్ష్ దూబే మ్యాచ్‌పై ఆశలు రెకెత్తించినా, మరో ఎండ్‌లో వికెట్లు పడ్డాయి. ఇక అభిలాశ్ శెట్టి బౌలింగ్‌లో హర్ష్ దూబే క్యాచ్ ఔట్ అవ్వడంతో మ్యాచ్ ముగిసింది. ఇక విదర్భ కెప్టెన్ కరుణ్ నాయర్ ఒంటిచేత్తో జట్టను ఫైనల్ వరకూ తీసుకువచ్చాడు. భారీ ఛేదనలో కరుణ్ 27 పరుగులతో ఆకట్టుకోలేకపోయాడు. అయితే ఈ ఎడిషన్‌లో మాత్రంఅత్యధిక రన్‌స్కోరర్‌గా నిలిచాడు.8 మ్యాచ్‌ల్లో కరుణ్ 779 పరుగులతో టోర్నీని ముగించాడు. అంతకుముందు కర్ణాటక నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 348 పరుగుల తో భారీస్కోర్ సాధించింది.సమరన్ రవిచంద్రన్ 101 పరుగులు; 92 బంతుల్లో 7ఫోర్లు, 3 సిక్సర్లుతో శతక్కొట్టాడు. క్రిష్ణన్ శ్రీజిత్ 78 పరుగులు, అభినవ్ మనోహర్79 పరుగులతో చెలరేగారు. విదర్భ బౌలర్లలో భూట్లే, దర్శన్ చెరో 2 వికెట్లు పడగొట్టగా యశ్ ఠాకూర్, యశ్ కాదం తలో వికెట్ తీశారు.

# లక్నో జెయింట్స్‌లో కెప్టెన్ రేస్

### పోటీ పడుతున్న సీనియర్లు

### పటిష్ట పరిచే దిశగా ఫ్రాంచైజీ



**ఢిల్లీ:** ఈసారి కొత్త కెప్టెన్ ఆధ్వర్యంలో ఇండియన్ సూపర్ లీగ్ (ఐపీఎల్)-2025లో సత్తా చాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సీజన్లో అయినా తొలి టైటిల్ కైవసం చేసుకోవాలని ఆ జట్టు ఫ్రాంచైజీ మాస్టర్ ప్లాను వేస్తుంది. లక్నో సూపర్ జెయింట్స్ గత సీజన్లలో ప్లే ఆఫ్ స్థాయి జట్టుగా నిలిచినప్పటికీ ఐపీఎల్-2024లో తమ ప్రదర్శనతో నిరాశపరిచింది. పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచిన లిఃబి లోనెట్ రన్ రేట్ కారణంగా ప్లేఆఫ్‌ను కోల్పోయింది. ఈ నేపథ్యంలో, ఐపీఎల్-2025 సీజన్‌కు ముందుగా తమ కొత్త కెప్టెన్‌ను ప్రకటించేందుకు కసరత్తు చేస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ తమ జట్టు కెప్టెన్ కెఎల్ రాహుల్‌ను వదులుకొని, రిషబ్ పంత్, నికోలస్ పూరన్‌నులో ఒకరిని కొత్త సారథిగా నియమించనున్నట్లు సమాచారం. రిషబ్ పంత్ తన అనుభవంతో ముందస్తు ఎంపికగా కనిపిస్తుండగా, పూరన్ కూడా సమర్థమైన ప్రత్యామ్నాయంగా ఉంది. ఇదే సమయంలో రిషబ్, పూరన్‌తో పాటు, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్, మోహ్సిన్ ఖాన్, ఆయుష్ బదోనీలు సైతం పోటీ పడుతున్నారు. అయితే కెప్టెన్సీ రేసులో వారిలో రిషబ్ పంత్, నికోలస్ పూరన్ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. దీంతో ఫ్రాంచైజీ యాజమాన్యం కెప్టెన్సీ ఎంపిక విషయంలో వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధరగా రూ.27 కోట్లకు 2024 మెగా వేలంలో లిఃబి ద్వారా కొనుగోలు చేయబడ్డ పంత్, కెప్టెన్సీ రేసులో ముందు ఉన్నాడు. 2021-2024 మధ్య ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా ఉన్న పంత్, తన కెప్టెన్సీ అనుభవంతో ప్రత్యేకంగా నిలుస్తున్నాడు. 2023 సీజన్ మినహా, ఇతర సీజన్లలో అతని నాయకత్వం జట్టుకు బలాన్నిచ్చింది. అలాగే వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ పూరన్ లక్నో జట్టులో ప్రధాన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. 2024 సీజన్‌లో పూరన్ అత్యధిక రన్లు సాధించాడు. ప్రస్తుతం ఐఎల్‌టి20లో ఎంఐ ఎమిరేట్స్‌కు నాయకత్వం వహిస్తున్న పూరన్, ఫ్రాంచైజీ క్రికెట్‌లో కెప్టెన్సీ అనుభవం కలిగి ఉన్నాడు. కాగా 2022 నుంచి లక్నో కెప్టెన్‌గా వ్యవహరించిన రాహుల్, 2024 ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓటమి తర్వాత యజమాని సంజీవ్ గోయెంకాతో వచ్చిన మనస్పర్థల కారణంగా జట్టును విడిచాడు. ఇటీవల జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరాడు. గతంలో ముంబై ఇండియన్స్‌తో పని చేసిన జహీర్ ఖాన్, ప్రస్తుతం లక్నో జట్టుకు మెంటార్‌గా సేవలందిస్తున్నాడు. అతని మార్గదర్శకత్వంలో, జట్టు పునర్నిర్మాణం చేపట్టనుంది. దీనికి సంబంధించి ఈ నెల 20న కోల్‌కతాలోని ఆర్‌పి సంజీవ్ గోయంకా గ్రూప్ (ఆర్‌పిఎస్‌జి) ప్రధాన కార్యాలయంలో జరగబోయే విలేకరుల సమావేశంలో గ్రూప్ చైర్మన్ సంజీవ్ గోయెంకా కొత్త కెప్టెన్ పేరును వెల్లడిస్తారని సమాచారం. ఫ్రాంచైజీ కొత్త జెర్సీ ఆవిష్కరణ కూడా జరిగే అవకాశం ఉంది.

## సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి


### ఇండియన్ ఓపెన్‌లో ముగిసిన భారత్ ప్రస్థానం

**ఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ సూపర్-750 టోర్నమెంట్‌లో భారత ప్రస్థానం ముగిసింది. టైటిల్‌పై ఆశలు రేపిన భారత స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి పోరాటానికి సెమీ ఫైనల్లోనే చుక్కెదురైంది. పురుషుల డబుల్స్ సెమీస్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ 18-21, 14-21తో మలేషియాకు చెందిన గో జి ఫి-నూర్ ఇజుద్దీన్ ద్వయం చేతిలో ఓటమిపాలైంది. దాదాపు 40 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో ఏడో సీడ్‌సాత్విక్, చిరాగ్‌జంట తొలి గేమ్‌లో మాత్రమేఒకింత దీటైన పోటీనిచ్చింది.అయితే కీలకమైన రెండో గేమ్‌లో ప్రత్యర్థికి సవాలు విసిరేందుకు ప్రయత్నించినా లాభంలేకపోయింది. మెరుపులాంటి స్మాష్‌లకు తోడు సుదీర్ఘమైన ర్యాలీలతో మలేషియా జోడీ పాయింట్లు ఖాతాలోవేసుకుని మ్యాచ్‌ను తమవశం చేసుకుంది.









Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.